
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



విజయనగరం

16

బుధవారం 3 జనవరి 2018

మంగళవారం గరిష్ఠ ఉష్ణోగ్రత 28.0 । కనిష్ఠం 17.0



గ్రామాన్ని తాకుతున్న సముద్రం కెరటాలు

- 50 మీటర్లు ముందుకు వచ్చిన సముద్రం
- భయాందోళనలో మత్స్యకారులు
- కోతకు గురైన సీసీ రహదారి
- కెరటాల తాకిడికి దెబ్బతిన్న ప్రహరీ
- పొంచి ఉన్న ప్రమాదం
- తీర గ్రామాల్లో భయం..భయం

వణికిన ముక్కాం


(భోగాపురం)

తీర ప్రాంత గ్రామం ముక్కాంపై సముద్రం విరుచుకుపడింది. భీకర శబ్దం చేస్తూ కెరటాలు దూసుకువచ్చాయి. గ్రామస్థులను ఆందోళనకు గురిచేశాయి. వాటి దాటికి సిమెంట్ రహదారి కింద భాగం కోసుకుపోయింది. రాతి పునాది - మిగతా 14 లో

ధ్వంసమైన ముక్కాం గ్రామ రహదారి

5న జిల్లాకు సీఎం

- జన్మభూమి -మాఊరులో పాల్గొననున్న చంద్రబాబు



(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాకు రానున్నారు. ఈనెల 5న మధ్యాహ్నం 3గంటలకు బొబ్బిలి మున్సిపాలిటీలో జరిగే జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం ఐదు గంటలవరకు జిల్లాలోనే ఉండి విశాఖ వెళతారు. ముఖ్యమంత్రి పర్యటన ఖరారు కావటంతో మంత్రి రంగారావుతో కలెక్టర్ వివేక్ యాదవ్, ఎస్పీ పాలరాజు కలిసి బొబ్బిలిలో బుధవారం స్థల పరిశీలన చేస్తారు. సభ ఎక్కడ నిర్వహించేది బుధవారం ఖరారు కానుంది. కాగా ముఖ్యమంత్రి అన్ని - మిగతా 14 లో

తగవు తీర్చబోతే...

- హత్య కేసు మెడకు...
- మధ్యవర్తిగా వెళ్లి.. ఇరుక్కున్న వ్యక్తి
- కుటుంబ సమస్య తెచ్చిన వివాదం
- గుర్ల మండలంలో కలకలం

(గుర్ల)

కుటుంబ సభ్యుల మధ్య తలెత్తిన వివాదాన్ని పరిష్కరించడానికి వెళ్లిన వ్యక్తి...అనుకోకుండా హత్య కేసులో ఇరుక్కు న్నాడు. వారించబోయే ప్రమాదంలో వ్యక్తిని నెట్టడంతో ఆయన మృతిచెందాడు. గుర్ల మండలం పకీరుకిత్తలి గ్రామంలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన సబుకు రామారావు(40)కు, ఆయన బంధువులకు కొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయి. సోమవారం రాత్రి రామారావు అక్క నీలాద్రి గౌరి ఇంటికి వెళ్లాడు. అక్కడ మద్యం తాగి గొడవ చేశాడు. అడ్డువచ్చిన వారిని నరికేస్తానని బెదిరించాడు. దీంతో భార్య, పిల్లలు, అక్క కుటుంబీకులు భయాందోళన చెందారు. అక్కను ఇంటి నుంచి ఖాళీ చేయాలని డిమాండ్ చేశాడు. గునపాలతో తలుపులు బద్దలుకొట్టాడు. ఆ తర్వాత అక్కడున్న - మిగతా 14 లో



సంఘటన స్థలంలో వివరాలు సేకరిస్తున్న పోలీసులు



స్కాలర్‌షిప్ ధ్రువీకరణ పత్రం అందిస్తున్న మంత్రి

సంక్షేమానికే ప్రాధాన్యం

- ఉగాది నుంచి కొత్త పింఛన్లు
- ఐదో విడత జన్మభూమిని ప్రారంభించిన మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు

విజయనగరం (ఆంధ్రజ్యోతి)

రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలుకే ముఖ్యమంత్రి చంద్రబాబు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని రాష్ట్ర గనుల శాఖా మంత్రి ఆర్‌వీ సుజయ్‌కృష్ణరంగారావు అన్నారు. ఐదో విడత జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని మంత్రి పట్టణంలోని 21 వార్డు ధర్మపురిలో - మిగతా 14 లో

ఇవేం స్కూళ్లు!

- ప్రైవేటు పాఠశాలల్లో భద్రత ప్రశ్నార్థకం
- కొరవడుతున్న పర్యవేక్షణ
- పట్టించుకోని అధికారులు
- పార్వతీపురం ఘటన ఓ ఉదాహరణ



కళ్ల మంటతో బాధపడుతున్న ఓ ప్రైవేట్ స్కూల్ విద్యార్థులు (ఫైల్)

(పార్వతీపురం)

పిల్లల బంగారు భవిష్యత్ కోసం అనేక మంది తల్లిదండ్రులు ఆర్థిక పరిస్థితి అనుకూలించకపోయినా వేలాది రూపాయల ఫీజులు చెల్లించి ప్రైవేటు పాఠశాలల్లో చదివిస్తుంటారు. వారిపైనే ఎన్నో ఆశలు పెట్టుకుంటారు. మంచిస్థితికి చేరుతాడని భావిస్తారు. కానీ చాలా పాఠశాలల్లో తల్లిదండ్రుల ఊహకు భిన్నంగా పరిస్థితి ఉంటోంది. వందలాది మంది పిల్లలను పాఠశాలల్లో చేర్చుకుంటున్న యాజమాన్యాలు రెండుచేతులా కాసులు సంపాదించుకుంటూ భద్రతను గాలికి వదిలేస్తున్నాయి. ఆయా పాఠశాలల వైపు విద్యాశాఖాధికారులు కనీసం కన్నెత్తి చూడటం లేదు. పాఠశాలలు, వసతి గృహాల్లో పిల్లల కోసం ఏర్పాటు - మిగతా 14 లో

సంక్షిప్తం..

ఓడీఎఫ్ అమలు భేష్



మహిళలతో మాట్లాడుతున్న కేంద్ర క్వాలిటీ కంట్రోల్ సభ్యుడు లక్ష్మణ్

సాలూరు, జనవరి 2 : పట్టణంలో ఓడీ ఎఫ్ అమలు భేషుగ్గా ఉందని స్వచ్ఛ భారత్ క్వాలిటీ కంట్రోల్ కేంద్ర కమిటీ సభ్యుడు లక్ష్మణ్ కితాబిచ్చారు. ఢిల్లీ నుంచి వచ్చిన ఆయన మంగళవారం మధ్యాహ్నం పట్టణంలో ఓడీ ఎఫ్ అమలు తీరుపై పలు వీధులు, వార్డులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలోని మరుగు దొడ్లను పరిశీలించారు. అలాగే విద్యార్థులు, మహిళలతో మాట్లాడారు. అంతా భేషుగ్గా ఉందని, ప్రతి ఆరునెలలకోసారి ఓడీఎఫ్ రీ వెరిఫికేషన్‌లో భాగంగా తనిఖీలు నిర్వహించి నట్టు కేంద్ర కమిటీ సభ్యుడు తెలిపారు. బహి రంగ మలవిసర్జన జరగకుండా ప్రజలు సహకరిస్తున్నారని కమిషనర్ నాయుడు ఆయనకు వివరించారు. ఈకార్యక్రమంలో శానిటరీ ఇన్ స్పెక్టర్ ఆర్.అప్పలస్వామి పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో రాష్ట్ర డీసీసీబీ చైర్మన్ల సమావేశం



సమావేశమైన 13 జిల్లాల డీసీసీబీ చైర్మన్లు, ఆప్కాబ్ అధ్యక్షులు

ప్రత్తిపాడు, జనవరి 2: తూర్పుగోదావరి జిల్లా ప్రత్తిపాడులోని ఆప్కాబ్ ఉపాధ్యక్షుడు, డీసీసీబీ చైర్మన్ వరుపుల రాజా స్వగృహంవద్ద మంగళవారం రాష్ట్ర డీసీసీబీ చైర్మన్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్రహోంశాఖ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప విచ్చేశారు. డీసీసీబీ చైర్మన్ల పదవీకాలం తొందరలో ముగుస్తున్న నేపథ్యంలో పదవీ కాలం పొడిగింపు విషయమై చర్చించినట్టు సమాచారం. రాష్ట్ర ఆప్కాబ్ అధ్యక్షుడు పిన్నమనేని వెంకటేశ్వరరావు కూడా పాల్గొన్నారు. డీసీసీబీల సమస్యలు తదితర అంశాలను కూడా హోంమంత్రి దృష్టికి 13 జిల్లాల చైర్మన్లు తీసుకెళ్లినట్లు తెలిసింది. అనంతరం హోంమంత్రితో జిల్లాలోని ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడుని కలిసేందుకు వీరంతా తరలివెళ్లారు. ఈ సమావేశంలో శ్రీకాకుళం జిల్లా డీసీసీబీ చైర్మన్ డి.జగన్మోహన్‌రావు, విజయనగరం జిల్లా డీసీసీబీ చైర్మన్ ఎం.తులసి, విశాఖపట్టం డీసీసీబీ చైర్మన్ డి.సుకుమార్‌వర్మ, కాకినాడ డీసీసీబీచైర్మన్ వరుపుల జోగిరాజు, ఏలూరు డీసీసీబీ చైర్మన్ ఎం.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్లు మాట్లాడుతూ డీసీసీబీల ఆర్థిక బలోపేతానికి రాష్ట్రప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారం మరువలేనిదన్నారు. దీని వల్లే రాష్ట్రంలోని 13 డీసీసీబీలు లాభాలబాటలో పయనిస్తున్నాయని డీసీసీబీ చైర్మన్లు తెలిపారు.

సమన్వయమేదీ..!

- అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య బాహాబాహీ
- ఆధిపత్య పోరుగా మారుతున్న జడ్పీ సమావేశ ఘటన
- సభ్యులపై చర్యలు తీసుకునే అధికారం ఎవరిది?

వర్తమానం

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కలిసి పని చేస్తేనే జిల్లా అభివృద్ధి సాధ్యపడుతుంది. కానీ జిల్లాలో గతరెండు రోజులుగా జరుగుతున్న పరిణామాలు దీనికి విరుద్ధంగా ఉన్నాయి. ఎవరికి వారు పంతాలకు పోతున్నారు. వీరిలో ఏర్పడ్డ అభిప్రాయ బేధాలను నివృత్తి చేసేందుకు ప్రయత్నం జరగడంలేదు. గజపతినగరం ఎమ్మెల్యే కేఏ నాయుడు పార్వతీపురం పంచాయతీ రాజ్ ఈఈ మూర్తిపై దురుసుగా ప్రవర్తించిన తీరును అధికారులందరూ తీవ్రంగా ఖండిస్తున్నారు. విజయనగరం, బొండపల్లి జిల్లా ప్రాదేశిక సభ్యులు జిల్లాలోని ఉన్నతాధికారులకు ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వకుండా తమ ను చులకన భావంతో చూస్తూ మాట్లాడుతున్న తీరును వారు జీర్ణించు కోలేకపోతున్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అని కూడా చూడకుండా ఎమ్మెల్యే 'బయటకు రా తేల్చుకుందాం' అంటూ హెచ్చరించడం ప్రజా స్వా మ్య విలువలకు విరుద్ధంగా ఉన్నాయని అధికా రులు వాపోతున్నారు.

ఎందుకింత ఒత్తిడి

అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నది గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయివరకు ప్రజాప్రతినిధులే. దీనికి తోడు ఉపాధి హామీ మెటీరియల్ పనుల్లో అధికశాతం ప్రజాప్రతినిధులు చేపడుతున్నవే. ముఖ్యంగా చంద్రన్న బాట సీసీ రోడ్లు, ఉపాధి హామీ గ్రావెల్ రోడ్లు నేరుగా ప్రజాప్రతినిధులే చేపడుతున్నారు. కాంట్రాక్టర్ల అవతారం ఎత్తి ప్రభుత్వ అభివృద్ధి పనులను వీరిచేతుల్లోకి తీసుకుంటున్నారు. దీంతో నాణ్యత బాగా లేదని బిల్లులు తక్కువ చేసినా, బిల్లులు చేసేందుకు జాప్యం జరిగినా, రికవరీలు పెట్టినా మండల, జిల్లా పరిషత్ సమావేశాలను వేదికలుగా చేసుకుని అధికారులను నిలదీస్తున్నారు. ఇంటి వద్ద పనోడికంటే హీనంగా పదజాలంతో అధికారులను దుమ్మెత్తిపోస్తున్నారు. అదే కాంట్రాక్టర్లు చేపట్టే పనుల్లో ఏడాదిగా బిల్లులు జరగని పనులు చాలా ఉన్నాయి. ఏడాదిగా ఫైనల్ బిల్లులు కానివి, విత్‌హెల్డ్ బిల్లులు విడుదల కానివి ఉన్నాయి. ఈ బిల్లుల పట్ల ప్రజా ప్రతినిధులు ఎంత శ్రద్ధ తీసుకుంటున్నారో అధికారులకే తెలియాలి. అంటే ప్రజాప్రతినిధులకు రావలసిన బకాయిల విషయంలో జడ్పీ, మండల పరిషత్‌లే వేదికలుగా నిలదీతలు ఎంతవరకు సమంజసమన్నది చర్చనీయాంశమవుతుంది.

అధికారులపై సభ్యుల ధ్వజం

పైసలిస్తేనే పనులు జరుగుతాయన్న ఆరోపణలను అధికారులు తీవ్రంగా విభేదిస్తున్నారు. తమపై భౌతిక దాడికి పాల్పడేందుకు హెచ్చరికలు జారీ చేస్తుండడంతో జిల్లాలో పనిచేయడం కష్టమని జిల్లా అధికా రులు మంత్రి, కలెక్టర్ దృష్టికి తీసుకువె ళ్లారు. అంతేకాకుండా జన్మభూమి కార్యక్రమాలను బహిష్కరిస్తా మని అధికారుల సంఘ నాయకులు కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లారు. దీనిపై కలెక్టర్ వారిని వారించి జరిగిన సంఘటనపై చర్చిద్దామని జన్మభూమి కార్యక్రమా నికి అధికారులంతా హాజరు కావాలని ఆదేశించారు. దీంతో సోమవారం జరిగిన కార్యక్రమానికి అధికారు లందరూ ఎవరి మండలాల్లో వారు పాల్గొన్నారు. అలాగే జిల్లా కేంద్రం, విజయనగరం మున్సిపాలి టీలో జరిగిన కార్యక్రమంలో మంత్రి రంగారావు పాల్గొన్నారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. దీంతో జన్మభూమి కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా కలెక్టర్ చొరవ తీసుకున్నారు.



మంత్రికి ఫిర్యాదు చేస్తున్న జిల్లా అధికార యంత్రాంగం (ఫైల్ ఫొటో)

చర్యలు ఎవరు తీసుకోవాలి

జిల్లా పరిషత్‌లో ఆదివారం జరిగిన సంఘటనతో ఆందోళన చెందుతున్న జిల్లా అధికార యంత్రాంగం మంత్రి రంగారావు, కలెక్టర్ వివేక్ యాదవ్‌లకు ఫిర్యాదులు చేశారు. ఎమ్మెల్యే, ఇద్దరు జిల్లా ప్రాదేశిక సభ్యులపై చర్యలు తీసుకోవాలని వారు అందించిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. ఎమ్మెల్యేపై చర్య తీసుకోవాలంటే ముఖ్యమంత్రి లేదా, స్పీకర్ చర్యలు తీసుకోవాలి. అందుకు అనుగుణంగా జడ్పీ తీర్మానం చేయాలి. జిల్లా ప్రాదేశిక సభ్యులపై చర్యలు తీసుకోవాలంటే సర్వసభ్య సమావేశం కావటం వల్ల సమావేశానికి అధ్యక్షత వహించిన చైర్‌పర్సన్ ద్వారా జరగాలి. జడ్పీలో తీర్మానం ద్వారా సీఈవో ఆధ్వర్యంలో చర్యలకు ఉపక్రమించాలి. కలెక్టర్‌కు ఉద్యోగులు ఫిర్యాదు చేసినందున జిల్లా ప్రాదేశిక సభ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జడ్పీ సీఈవోకు కలెక్టర్ సిఫార్స్ చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ అంశం జిల్లా వ్యాప్తంగా ఇటు అధికారుల్లో, అటు ప్రజాప్రతినిధుల్లో వేడి పుట్టిస్తుంది. ఏం జరుగుతుందో వేచి చూడాలి.



సమావేశంలో మాట్లాడుతున్న ఈఈ మూర్తి (ఫైల్ ఫొటో)

ఇంజినీర్ల సంఘం సమావేశం

అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య జరుగుతున్న వివాదంపై పంచాయతీ రాజ్ ఇంజినీర్ల జిల్లాస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఆదివారం జిల్లా పరి షత్‌సమావేశంలో ఈఈపై ఎమ్మెల్యే కేఏ నాయు డు దౌర్జన్యంతో తేల్చుకుందాం రా అంటూ భయభ్రాంతులకు గురి చేయటం సరైనది కాదని దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని వెల్లడించారు. తీర్మానాన్ని ప్రభుత్వానికి పంపిస్తున్నారు. మంగళ వారం ఉద్యోగ సంఘ భవనంలో జరిగిన సమావేశానికి అధ్యక్షుడు కె.రామారావు, ట్రెజరర్ అప్పారావు, కార్యదర్శి నాయుడు పాల్గొన్నారు.

మహిళల రక్షణకు.. వాచ్ మై సేఫ్టీ



కొత్తయాప్‌ను ఆవిష్కరించిన విశాఖ దంపతులు

(కొత్తవలస)

ప్రస్తుతం సమాజంలో మహిళలు, యువతులపై జరుగుతున్న దాడులను నివారించేందుకు విశాఖకు చెందిన దంపతులు 'వాచ్ మై సేఫ్టీ' పేరుతో యాప్‌ను తయారు చేశారు. ఈ యాప్‌ను గూగుల్ నుంచి డౌన్‌లోడ్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. ప్రస్తుతం ఆడపిల్లలు ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చేవరకూ ఆందోళన చెందే పరిస్థితులు ఏర్పడ్డాయి. ముఖ్యంగా మహిళలు, యువతులు విషయంలో మరీ ఆందోళనకరంగా ఉం ది. దీనిని దృష్టిలో ఉంచుకుని విశాఖకు చెందిన శ్రీవిద్య కిరణ్, హేమంత్ కుమార్‌లు ఉద్యోగరీత్యా కెనడాలో ఉంటు న్నారు. వీరికి స్ఫురించిన ఆలోచనే వాచ్ మై సేఫ్టీ యాప్. వీరిద్దరి రూపకల్పనలో ఈ యాప్ ఆవిష్కృతమైంది.



పనిచేసే విధానం

గూగుల్ ప్లేస్టోర్ నుంచి ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న తరువాత ఆపద సమయంలో ఎవరికి సమాచారం ఇవ్వాలనుకుంటున్నారో వారి ఫోన్ నెంబర్లును యాప్‌లో సేవ్ చేసుకోవలసి ఉంటుంది. నిత్యం ప్రయాణించే మార్గాలను కూడా యాప్‌లో సేవ్ చేసుకునే అవకాశం ఉంది. ఈ పరిధి దాటిన వెంటనే మన యాప్‌లో సమాచారం సేవ్ చేసుకున్న మన సన్నిహితులకు సంక్షిప్త సమాచారం వెళ్తుంది.

వలంటీర్లు కీలకం

ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు వలంటీర్లు పాత్ర కీలకం. దూరంలో ఉన్న కుటుంబ సభ్యుల కంటే దగ్గరలో ఉన్న వలంటీర్లు రక్షణ కల్పిస్తారు. అందుకే ఈ యాప్‌లో వలంటీర్ అలెర్ట్‌ను ఏర్పాటు చేశారు. మూడు కిలో మీటర్లు పరిధిలో ఉండి ఈ యాప్‌ను తమ ఫోన్‌లలో కలిగి వలంటీర్లుగా సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నవారికి వెంటనే బాధితుల వివరాలు, ఉన్నప్రదేశం సంక్షిప్త సందేశంగా వెళుతుంది. వీరు యాప్‌ను చూడగానే బాధితులు ఎక్కడ ఉన్నారు? అనే విషయం మ్యాప్ ద్వారా వలంటీర్ల స్క్రీన్‌పై కనిపిస్తుంది. ఒకే ప్రాంతంలో ఒకరికంటే ఎక్కువ మంది వలంటీర్లు ఉంటే వారందరూ కలిసి చాట్ చేసుకోవడానికి చాట్ విండో కూడా ఉంటుంది. ప్రతి రెండు నిమిషాలకు ఆడియో రికార్డు అయి వెంటనే వలంటీర్లకు, కుటుంబ సభ్యులకు సమాచారాన్ని, సంఘటన తీవ్రతను తెలియజేస్తుంది. అలాగే ఇంటి నుంచి వెళ్లిన కుటుంబసభ్యుల సమాచారాన్ని తెలిపేలా పనిచేస్తుంది. ఇంటి నుంచి వెళ్లిన వారు తిరిగి ఇంటికి చేరుకునే నిర్ణీత సమయాన్ని యాప్‌లో పొందుపర్చాలి. ఆ సమయానికి రాకపోతే వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందిస్తుంది. పోలీసుల ఫోన్‌లో ఈ యాప్ అందుబాటులో ఉంటే ఆపదలో ఉన్నవారిని రక్షించుకునేందుకు ఉపయోగపడే అవకాశాలు ఉన్నాయి.

సంక్షిప్తం

ఇద్దరికి గాయాలు



రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తులు

లక్కవరపుకోట, జనవరి2: మండలంలోని కొట్యాడ - తలారి రోడ్డులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. మం డలంలోని మార్లాపల్లికి చెందిన జాజిమొగ్గల రమణ, సాయి ఓ కార్యక్రమం నిమిత్తం తలారి గ్రామానికి బైక్‌పై వెళ్లారు. తిరుగు ప్రయాణంలో తలారీ చెరువు సమీపంలో ఉన్న మలుపు వద్దకు వచ్చేసరికి బైక్ అదుపు తప్పడంతో వారిద్దరికి గాయాలయ్యాయి.దీంతో స్థానికుల సహాయంతో వారిని ఎస్.కోట పీహెచ్‌సీ తరలించారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం



లారీపై కూలిన విద్యుత్ స్తంభం

గంట్యాడ , జనవరి 2: కొటారుబిల్లి రైసు మిల్లు వద్ద మంగళవారం సాయంత్రం పెను ప్రమాదం తప్పింది.మిల్లుకు ధాన్యంతో వచ్చిన లారీ ఆన్‌లోడ్ కోసం వెళ్తుండగా, వెనుక ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్నది. దీంతో విద్యుత్ స్తంభం విరిగి లారీపై పడింది. ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. వెంటనే విద్యుత్ శాఖ సిబ్బంది వచ్చి వెంటనే పవర్‌ను నిలుపు చేశారు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

ఈనాం భూ సమస్యపై ఆగ్రహం

● చిన్నిపాలెం రెవెన్యూ పరిధిలో రైతుల నిలదీత

కొత్తవలస రూరల్, జనవరి 2: చిన్నిపాలెం రెవెన్యూ పరిధిలోని పది గ్రామాలకు చెందిన ఈనాం భూములకు సంబంధించి సమస్య పరిష్కరించి న్యాయం చేయాలంటూ రైతులు జన్మభూమి సభలో అధికారులు, ప్రజా ప్రతినిధులను నిలదీశారు. ఎంపీడీవో నారాయణరావు అధ్యక్షతన మంగళవారం గ్రామ సభ నిర్వహించారు. బాధిత రైతులు సయ్యద్, సింగంపల్లి సత్యనారాయణ, ఎం.వెంకటరమణ, భూపోరాట కమిటీ నాయకులు మొయ్య దేముడు, సీపీఎం నేతలు డేగల అప్పలరాజు, గాడి అప్పారావుఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇప్పటికే నాలుగు విడతలుగా జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో రైతులు దరఖాస్తు చేసినా ఇంతవరకూ పట్టించుకోలేదన్నారు. వందల ఏళ్లగా రైతుల సాగులో ఉన్న సుమారు 1204 ఎకరాలలకు పక్కాగా రికార్డులున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని ఆందోళన వ్యక్తంచేశారు. దీంతో సభలో కాసేపు గందరగోళం నెలకొంది. డీటీ అప్పలనాయుడు, ఆర్ఐ తిరుపతిరావులు రైతులకు నచ్చజెప్పారు. సర్వే చేపట్టి న్యాయం చేస్తామన్నారు. ఉపాధి బిల్లులు అందలేదని పలువురు దృష్టికి తెచ్చారు.జడ్పీటీసీ సభ్యురాలు కోళ్ల రమణమ్మ, ఎంపీటీసీ కాశి, ఉపాధి ఏపీవోరత్నమాల, ఇరిగేషన్ ఏఈ ఉమాశ్రీ, అధికారులుత దితరులున్నారు.





బాడంగిలో అధికారులతో వాగ్వాదం, చిన్నిపాలెం సభలో అధికారులను ప్రశ్నిస్తున్న రైతులు

బాడంగిలో రసాభాస

బాడంగి, జనవరి 2: మండల కేంద్రంలో జన్మభూమి కార్యక్రమంలో అధికారులకు చేదు అనుభవం ఎదురైంది. మంగళవారం స్థానిక రచ్చబండ వద్ద ఎంపీడీవో చంద్రమ్మ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. మాజీ సర్పంచ్ పెద్దింటి రామారావు ఉపాధి బిల్లులు నెలలు గడుస్తున్నా చెల్లించలేదన్నారు. మండలానికి మంజూరైన ట్రాక్టర్లు, ఇంజిన్ల అనర్హులను ఎంపిక చేస్తున్నట్లు ఏవోను నిలదీశారు. పోలీసులు కలుగ చేసుకోవడంతో సభ సద్దుమనిగింది. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎం.రాజు మాట్లాడుతూ రుణాలకు కొంతమంది బ్యాంకర్ల అడ్డుతగులుతున్నారన్నారు. పింఛన్లను ప్రతి నెలా పంపిణీ చేయడంలేదని లబ్ధిదారులు ఎంపీడీవోను నిలదీశారు. సర్పంచ్ తవిటినాయుడు, స్పెషలాఫీసర్ శ్రీనివాసరావు, డీటీ ధనం, వీఆర్వో సుధాకర్, పంచాయతీ కార్యదర్శి జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. ఆకులకట్టలో తహసీల్దార్ జనార్దన్ అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, ఐసీడీఎస్ సిబ్బంది గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఆర్ఐ చంద్రశేఖర్, సూపర్‌వైజర్ రమణమ్మ పాల్గొన్నారు.

ఫసల్ బీమా రాకుంటే ఆత్మహత్యే

శృంగవరపుకోట రూరల్ జనవరి 2: మండలంలోని గోపాలపల్లి, కిల్తంపాలెంలో నిర్వహించిన సభల్లో గ్రామస్థులు సమస్యలపై అధికారులను ప్రశ్నించారు. గోపాలపల్లిలో మల్ల సూరిబాబు అనే రైతు ఫసల్‌బీమా పరిహారం రాకుండా అధికారులు మోసగించారని, ఇలాగైతే తాము పురుగులుమందు తాగి చావడమేనా గతి అంటూ ఉద్వేగంగా చెప్పడంతో.. ఆయనను తహసీల్దార్ వారించి సమస్య పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఆ గ్రామ మహి ళలు పలు సమస్యలపై ప్రశ్నించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మరిది వారితో వాగ్వాదానికి దిగారు. తహసీల్దార్ వెంటనే పంచాయతీ సమావేశం ఏర్పాటుచేసి గ్రామంలో అవసరమైన పనులు చేయించాలని ఆదేశించారు.

విద్యుత్ అధికారులు వేధిస్తున్నారు..

విద్యుత్ అధికారులు వేధిస్తున్నారని కిల్తంపాలెం చెరుకు రైతులు ఎంపీడీవోకు తెలిపారు. తమకు విద్యుత్ మీటర్లు ఇవ్వాలని కోరినా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యను ప రిష్కరిస్తామని ఎంపీడీవో హామీనిచ్చారు. లోక్‌సత్తా నేత కాం డ్రేగుల ప్రసాద్.. రాయివానిపాలెం గ్రామ కంఠాన్ని కొందరు ఆక్రమించి అక్రమ నిర్మాణం చేపడుతున్నారని ఫి ర్యాదుచేశారు. వెంటనే ఆర్ఐ సన్యాసినాయుడును అక్క డకు పంపించి విచారణ చేయించారు. ఈ సమయంలో ఇరువర్గాల మధ్య గొడవ చోటు చేసుకుంది. ఎంపీపీ రెడ్డి వెంక న్న ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. మండల ప్రత్యేకాధికారి గణపతిరావు, జడ్పీటీసీ ఎస్.రామలక్ష్మి, పాల్గొన్నారు.

రెండు పూరిళ్లు దగ్ధం



అగ్ని ప్రమాదంలో కాలిపోయిన పూరిళ్లు

సాలూరు జనవరి 2: పట్టణంలోని దండిగాం రోడ్డులో మంగళవారం వేకువజామున జరిగిన అగ్ని ప్రమాదంలో లక్కోజు లక్ష్మీకాంతం, సింహాద్రి గోవిందమ్మలకు చెందిన రెండు పూరిళ్లు దగ్ధమయ్యాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం జరిగినట్లు బాధితులు తెలిపారు. అగ్నిమాపకసిబ్బంది వచ్చేటప్పటికే ఇళ్లు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. లక్ష్మీ కాంతం ఇంట్లో రూ.10 వేలు, గోవిందమ్మ ఇంట్లో రూ.6 వేలు, బ్యాంకు డిపాజిట్ బాండ్లు, దుస్తులు కాలిపోయినట్లు బాధితులు రోదించారు. ఈ పేద కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కౌన్సిలర్లు బలగ మంగమ్మ, డబ్బి అన్నపూర్ణ, కృష్ణ కోరారు. రెవెన్యూ అధికారులు పరిశీలించి ఆస్తినష్టం అంచనావేశారు.

ఫీజు బకాయి ఉందని విద్యార్థులను గెంటేశారు

● బొబ్బిలిలోని ఓ ప్రైవేట్ పాఠశాల తీరు ● ఎస్ఐ దృష్టికి సమస్య

బొబ్బిలి, జనవరి 2: స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్న నోబుల్ స్కూల్ యాజమాన్యం ముగ్గురు విద్యార్థులను స్కూల్ ఫీజు కట్టలేదని బయటకు నెట్టివేశారు. మంగళవారం రాత్రి ఆ విద్యార్థులు తమ తల్లిదండ్రులకు సమాచారం అందించారు. విద్యార్థుల తల్లి తీళ్ల అరుణ పాఠశాల వద్దకు చేరుకుని సిబ్బందిని ప్రశ్నించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు 8వ తరగతి చదువుతున్న తీళ్ల భావన, 6వ తరగతి చదువుతున్న భార్గవి, ఐదో తరగతి చదువుతున్న ఎ.చంద్రకళను ఫీజు బకాయి ఉంది. దీంతో వీరిని స్కూల్ సిబ్బంది బయటకు పంపించేశారు. వారి తల్లి అరుణ వచ్చి ప్రశ్నించింది. పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో ఆమె పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు. ఎస్ఐ అమ్మినాయుడుతో మాట్లాడారు. తాను ఇంత వరకు ఫీజు బకాయిలేదన్నారు. అయినా, పాఠశాల యాజమాన్యం డిసెంబర్ ఫీజులు చెల్లించలేదంటూ పిల్లలను బయటకు నెట్టివేసిందని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫీజు బకాయి ఉంటే ముందుగా తమకు తమకు తెలిపాలని, తాము స్పందించకుంటే తమ పిల్లలపై చర్యలు తీసుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. అయితే తమకు ఎలాంటి సమాచారం అందించకుండా యాజమాన్యం తమ పిల్లలను బయటకు నెట్టివేశారని ఆమె ఎస్ఐ ఎదుట వాపోయారు.



ఎస్ఐకు సమస్య వివరిస్తున్న విద్యార్థుల తల్లి అరుణ

తమ పిల్లలు అవమానానికి గు రై ఏదైనా అఘాయిత్యం చేసుకుంటే బాధ్యత ఎవరదని ప్రశ్నించారు. దీనిపై ఎస్ఐ స్పందిస్తూ స్కూల్ యాజమాన్య సభ్యులను పిలిపించి మాట్లాడతానన్నారు. వాస్తవం అయితే యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని హామీతో ఆమె వెనుతిరిగి పోయారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మిల్లరు

రైసు మిల్లు యజమాని ఆత్మహత్యాయత్నం

కలెక్టరేట్, జనవరి 2: గజపతినగరం మండల జిన్నాం చెందిన రైసు మిల్లు యజమాని కె. రాము నాయుడు మంగళవారం కలెక్టరేట్ వద్ద పురుగు మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. మిల్లుకు మరపెట్టడానికి ధాన్యం కేటాయించాలని కోర్టు ఆదేశాలు ఇచ్చినా జిల్లా జిల్లా అధికారులు పట్టించుకోకపోవడతో ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు తెలిసింది. గతంలో ఈ మిల్లులుపై 6(ఏ) కేసు నమోదు కావడంతో అధికారులు బ్లాక్ లిస్టులో పెట్టారు. అయితే ఈయన హైకోర్టుకు వెళ్లి మధ్యంతర ఉత్తర్వులు తెచ్చుకున్నారు. ఇది అమలు చేయాలని ఆయన జిల్లా పౌర సరఫరాల అధికారులు కోరారు. ఈమేరకు ఆయన మంగళవారం మరో సారి జిల్లా ఇన్‌చార్జి డీఎస్‌వో శ్రీలతను కలిశారు.సీజన్ దాటిపోతున్నా తమకు అవకాశం ఇవ్వడం లేదంటూ ఎదుట మొరపెట్టుకున్నారు.. వెంటనే తనతో తీసుకుని పురుగు మందు సీసాను కప్పు తీసి తాగేందుకు ప్రయత్నించారు. సిబ్బంది బాటిల్‌ను లాక్కున్నారు. వెంటనే ఆయనను చికిత్స కోసం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. డీఎస్‌వో శ్రీలత వద్ద ప్రస్తావించగా ఈ మిల్లుకు సంబంధించి హైకోర్టు జీపీ వివరణ తీసుకున్నాం. జేసీ లేక కలెక్టరు వద్ద ఫైలు పెటడతామని మిల్లు యజమానికి చెప్పాం. ఈలోగా పురుగు మందు తాగేందుకు ప్రత్నించినట్లు చెప్పారు.



భూమి పూజ చేస్తున్న చైర్‌పర్సన్ శ్రీదేవి

సీసీ కాలువలకు భూమి పూజ

పార్వతీపురం టౌన్, జనవరి 2: పట్టణంలోని 2వ వార్డు గడివీధిలో సీసీ రహదారి, కాలువ నిర్మాణాలకు చైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో రూ. 22 కోట్లతో రహదారులు, కాలువలతో పాటు శ్మశానాల రక్షణ గోడలు, వీధుల్లో కల్వర్టుల నిర్మించినట్టు చెప్పారు.

సంక్షిప్తం



పూజలు చేస్తున్న దృశ్యం

సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు

పార్వతీపురం టౌన్, జనవరి 2: దుర్గగుడివీధిలో కంగటివారి శివాలయ ప్రాంగణంలోని షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామికి మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయ అర్చకులు బాబ్జీ సోదరుల వేద మంత్రాల మధ్య కార్తికేయునకు జల, క్షీర, విభూది, చందన, పంచామృతాభిషేకాలు చేశారు.



గీతాలు ఆలపిస్తున్న రస రంజని ఆర్కెస్ట్రా సభ్యులు

అలరించిన అంధుల రస రంజని

పార్వతీపురం టౌన్, జనవరి 2: స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి వద్ద మంగళవారం సాయంత్రం విశాఖపట్టణానికి చెందిన రస రంజని అంధుల ఆర్కెస్ట్రా సంగీత ప్రియులను అలరించింది. అంధులైన శిరీష, సోమేశ్వరరావు, రమణ, చింటులు పాడిన పాటలు ప్రజలను ఆలోజింపజేశారు. పాత, కొత్త సినీ గీతాలతో పాటు భక్తి గీతాలు ఆలపించి సంగీత ప్రియులను ఆకట్టుకున్నాయి. ప్రతీ పట్టణంలో, గ్రామాల్లో ఆర్కెస్ట్రా ద్వారా సంపాదిస్తున్న డబ్బుతో కొంత మంది అంధులకు, వికలాంగులకు సహాయాన్ని అందిస్తున్నట్టు నిర్వాహకులు సోమేశ్వరరావు తెలిపారు.

జన్మభూమిపై పెరిగిన ఆసక్తి

గుమ్మలక్ష్మీపురం, జనవరి 2: గతంలో జరిగిన జన్మభూమి కార్యక్రమాలకు భిన్నంగా ఈ ఏడాది జన్మభూమి కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన కనిపిస్తుంది. దీనికి రెండు ముఖ్య కారణాలు ఉన్నాయి.. అర్హత కలిగిన వారందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీనికి తోడుగా అన్నట్లు పక్కా ఇళ్ల మంజూరు, గ్రామాల్లో సిమెంటు రోడ్ల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన ప్రకటనలతో ప్రజలు ఆశతో సభలకు వస్తున్నారు.

సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యం

● ఎమ్మెల్సీ జగదీష్

పార్వతీపురం టౌన్, జనవరి 2: ప్రజలకు సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యమని ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ అన్నారు. మంగళవారం పట్టణంలోని జగన్నాథపురం, ఎర్రకమ్మ ఆలయ ఆవరణలో నిర్వహించిన జన్మభూమి సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి సీఎం జన్మభూమి కార్యక్రమం రూపొందించినట్టు చెప్పారు. కాంగ్రెస్ పాలనలో చిన్నాభిన్నమైన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కంకణ బద్ధులయ్యారన్నారు. ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు మాట్లాడుతూ సామాజిక భద్రతతో పాటు ఆర్థిక భద్రతకు సీఎం శ్రమిస్తున్నట్టు చెప్పారు.



టీడీపీ, వైసీపీ నాయకుల వాగ్వాదం

అడ్డుకోవడం సరికాదు

ప్రజల సమస్య పరిష్కరించడానికి వస్తే ఇలా అడ్డుకోవడం సరికాదని వైసీపీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, మంత్రి రవికుమార్, రణబేరీ బంగారునాయుడుపై తెలుగుదేశం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ ప్రారంభమవుతున్న సమయంలో వైసీపీ నాయకులు సభా ప్రాంగణానికి వచ్చి ఎమ్మెల్సీ జగదీష్ ప్రసంగాన్ని అడ్డుకున్నారు. దీంతో వాగ్వాదం చోటుచేసుకుంది. సమస్యలు తప్పకుండా పరిష్కారం అవుతాయని వైసీపీ నాయకులను ఉద్దేశించి జగదీష్ అన్నారు. సభలను అడ్డుకోవడం సరికాదని చైర్‌పర్సన్ శ్రీదేవి అన్నారు. సభా ప్రాంగణం టీడీపీ, వైసీపీ నాయకుల మధ్య కొంత సేపు వాగ్వాదం చోటు చేసుకుంది. ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు జోక్యం చేసుకొని టీడీపీ నాయకులను శాంతింపజేసి, వైసీపీ నాయకులు సూచించిన సమస్యల పరిష్కారంపై వెంటనే స్పందించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కోలా వెంకటరావు, కౌన్సిలర్‌లు ఎం.ఉష, ఎం.సత్యనారాయణ, సీహెచ్ వెంకటరావు, కె.వాసుదేవరావు, కో ఆప్షన్ మెంబర్ రాగోలు మంగమ్మ, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



జన్మభూమి సభలో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

నోట్ల కొరతతో ఇబ్బందులు

గుమ్మలక్ష్మీపురం, జనవరి 2: గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీలోని పలు బ్యాంకుల్లో నగదు లేక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మండలంలో ఎస్‌బీఐ, ఆంధ్రాబ్యాంకు, ఏపీజీవీబీ బ్యాంకు శాఖలు ఉండగా, ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంకు, నెంబర్ వన్ బ్యాంకు ఏటీఎంలు ఉన్నాయి. బ్యాంకుల్లో గాని, ఏటీఎంలలో గాని నెల రోజులుగా నగదు ఉండటం లేదు. ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొందరు వినియోగదారులు రాయగడ జిల్లా గుణుపూర్ వెళ్లి ఏటీఎంలలో నగదు తీసుకోవడం చేస్తున్నారు. దీని కోసం రోజంతా పనిమానుకొని వెళ్ల వలసి ఉంటుందని వాపోతున్నారు. పండుగ రోజులో నగదు లేక పోవడం బాధగా ఉందంటున్నారు. బ్యాంకు అధికారులు స్పందించి వినియోగదారుల కష్టాలను గుర్తించి నగదు నిల్వలు పెంచాలని ఖాతాదారులు కోరుతున్నారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్సీ జగదీష్

పార్వతీపురం, జనవరి 2: ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ అన్నారు. మంగళవారం అడ్డాపుశీల, గోపాలపురం జన్మభూమి కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ జగదీష్, ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎమ్మెల్సీ జగదీష్ మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమన్నారు. ఎమ్మెల్యే చిరంజీవులు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హరిప్రియ థ్రాటజ్, జడ్పీటీసీ సభ్యురాలు గొట్టాపు గౌరీశ్వరి, సర్పంచ్ బంటు దాసు, ఎంపీడీవో కె.కృష్ణారావు, అధికారులు పాల్గొన్నారు. గోపాలపురం గ్రామంలో తహశీల్దార్ రఫీ ఆధ్వర్యంలో గ్రామసభలో ఏపీడీ కిరణ్‌కుమార్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



అడ్డాపుశీలలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జగదీష్

ప్రజా సమస్యలు చెబితే పొమ్మంటారా?

గ్రామసభలో టీడీపీ నాయకుల తీరుపై వైసీపీ నేతల విమర్శ

పార్వతీపురం టౌన్, జనవరి 2: ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరితే జన్మభూమి సభల నుంచి టీడీపీ నాయకులు బయటకు పంపించడం దారుణమని వైసీపీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ అన్నారు. మంగళవారం ఆ పార్టీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ జన్మభూమిపై తెలుగుదేశం నాయకులు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. ప్రతిపక్ష పార్టీగా ప్రజల సమస్యను జన్మభూమి సభలో తెలిపితే తప్పా? అని ప్రశ్నించారు. 2వ వార్డులో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. సమస్యలు వినడానికి, పరిష్కరించడానికి జన్మభూమి కార్యక్రమం ఒక వేదికని చెప్పి అధికార పార్టీ నాయకులు వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తుందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు అధికార పార్టీ నాయకుల, కార్యకర్తలకు చుట్టాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు టీడీపీ నాయకుల తీరు గమనిస్తున్నారని, తగిన బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రి రవికుమార్, చుక్క లక్ష్మునాయుడు, రణబేరీ బంగారు నాయుడు, కౌన్సిలర్ జి.వెంకటరావు పాల్గొన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న వైసీపీ నాయకులు

ప్రజా సేవకు సిద్ధంగా ఉండాలి

● ఏఎస్పీ దీపిక పాటిల్

పార్వతీపురం/టౌన్, జనవరి 2: ప్రజలకు సేవ చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఏఎస్పీ దీపిక.ఎం పాటిల్ అన్నారు. ఏఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మంగళవారం స్థానిక పోలీస్ అధికారుల సమావేశ మందిరంలో పార్వతీపురం సబ్ డివిజన్‌లోని సీఐలు, ఎస్ఐలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏజెన్సీ ముఖద్వారం కావడంతో ఎటువంటి ఆవాంఛనీయ సంఘటన నలు జరగ కుండా చూసు కోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రజల రక్షణలో మనమంతా శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు పోలీసులంటే భయం పోవాలన్నారు. సబ్‌డివిజన్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో క్రైం రేటు ఎస్ఐలను అడిగి తెలుసుకున్నారు.



సీఐలు, ఎస్ఐలతో మాట్లాడుతున్న ఏఎస్పీ దీపిక

జీవన శైలిని మార్చే శక్తి తల్లికే ఉంది

తోటపల్లి (గరుగుబిల్లి), జనవరి 2: మానవ జీవన శైలిని మార్చే శక్తి తల్లికే ఉందని పార్వతీపురం ఎక్సైజ్ సీఐ ఎస్.వి జయకుమార్ అన్నారు. మంగళవారం తోటపల్లి జట్టు ప్రకృతి ఆదిదేవో భవన సముదాయంలో లిటరసీ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ ట్రైబుల్ ఉమెన్ సిద్ధాంత గ్రంథాన్ని ఆయన ఆవిష్కరించారు. మొదటి పుస్తకాన్ని డొల్లు సన్యాసమ్మకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే విదంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జిల్లా గాంధీ స్మారక నిధి అధ్యక్షుడు రొంగలి పోతన్న మాట్లాడుతూ తల్లిదండ్రులు అందించిన జ్ఞానాన్ని సార్థకత చేసుకోవాలన్నారు. అనంతరం పరిసర ప్రాంతాలకు చెందిన పలువురికి చీరలు, దుప్పట్లు, ఆహార సామగ్రి సన్యాసమ్మ అందించారు. ఈ కార్యక్రమంలో సినీ కళాకారుడు రౌతు వాసుదేవరావు, వాసవీ కళాశాల కరస్పాం డెంట్ పీవీకే మణికుమార్, జట్టు సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ డి.పారినాయుడు పాల్గొన్నారు.



సన్యాసమ్మకు పుస్తకాన్ని అందిస్తున్న దృశ్యం

గ్యాస్ సమాచారం

పార్వతీపురం పెంటపాటి కామరాజు గ్యాస్ ఏజెన్సీ పరిధిలో మంగళవారం వరకు బుక్ చేసుకున్న కొమరాడ మండలం, గుమ్మలక్ష్మీపురం మండలం, పార్వతీపురం మండలం బాలగొడబ, పట్టణ వినియోగదారులకు బుదవారం గ్యాస్ సరపరా అవుతుంది. ఆన్ లైన్ ద్వారా బుకింగ్ చేయదలచినవారు 9666023456 నెంబర్‌కు ఫోన్ చేయాలి. ఫిర్యాదులు, సల హాలకు గ్యాస్ ల్యాండ్‌లైన్ 08963-221425, 221345 నెంబర్లను సంప్ర దించాలి.

సినిమా గైడ్

వెంకటేశ్వర కళామందిర్	ఎంసీఏ
పద్మశ్రీ	2 కంట్రీస్
సౌందర్య	హలో

విద్యార్థులు ఉన్నతలుగా ఎదగాలి

రావివలస (గరుగుబిల్లి), జనవరి 2 : వసతి గృహాల్లోని విద్యార్థులు ఉన్నతలుగా ఎదగాలని తహసీల్దార్ సీహెచ్ రాధాకృష్ణమూర్తి అన్నారు. మంగళవారం స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు చేపట్టాలని వసతిగృహ సంరక్షకుడు తాకాసి శ్రీనివాసరావుకు సూచించారు. అనంతరం ప్రభుత్వం సరఫరా చేసిన బ్యాగ్‌లను విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం.బలరాంనాయుడు, విద్యా కమిటీ చైర్మన్ చొక్కాపు దామోధరనాయుడు, ఏఎస్‌వో ఎస్.గౌరీశంకరరావు, వార్డెన్ తాకాసి శ్రీనివాసరావు, వీఆర్‌వో టి.రావికుమార్‌లు పాల్గొన్నారు.



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అను కుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ ఈ నెంబర్ 9492022469 కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివ రాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

సమస్యల పరిష్కారానికి జన్మభూమి

● ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ

పార్వతీపురం, జనవరి 2 : గ్రామాల్లో ప్రజా సమస్యలు పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమి నిర్వహిస్తున్నట్టు పార్వతీపురం ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ అన్నారు. మంగళవారం అడ్డాపుశీల, శివిని పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రియాంక, ప్రత్యేకాధికారి సత్యనారాయణ, మండల స్థాయి అధికారులు రామారావు, కృష్ణారావు, బాలకృష్ణ, సర్పంచ్‌లు బంటు దాసు, కుమారి పాల్గొన్నారు.



జన్మభూమి సమావేశంలో మాట్లాడుతున్న పీవో డాక్టర్ లక్ష్మీశ

సంక్షిప్తం



పశువులకు చికిత్స చేస్తున్న దృశ్యం

పశువులకు చికిత్సలు

బలిజిపేట, జనవరి 2: జన్మభూమిలో భాగంగా బర్లి, తుమరాడ, వెంగాపురం, మిర్తివలస గ్రామాల్లో పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. పశువైద్యాధికారి జి.గణేష్ ఆధ్వర్యంలో సుమారు 800 పశువులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పాల ఉత్పత్తికి అనేక పథకాలు అమలు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.



రహదారి పనులకు ప్రారంభోత్సవం చేస్తున్న ధనుంజయరావు

మౌలిక వసతుల కల్పనకు చర్యలు

లఖనాపురం (గరుగుబిల్లి), జనవరి 2: గ్రామాల్లో మౌలిక వసతులు కల్ప నకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని మండల ఉపాధ్యక్షుడు ద్వారపురెడ్డి ధనుం జయరావు అన్నారు. మంగళవారం లఖనాపురంలో సీసీ రహదారులను ప్రారంభోత్సవం చేశారు. సర్పంచ్ ముదిలి నరసమ్మ మాట్లాడుతూ గ్రామ పరిధిలో రెండు రహదారుల నిర్మాణాలకు ఉపాధి హామీ నిధులు, ఎస్‌డీపీ 10 శాతం నిధులు ఖర్చుచేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మర్రాపు పురుషోత్తంనాయుడు, ఎం.గౌరునాయుడు, ఎన్.జనార్ధనరావు ఉపాధి ఈసీ వైఆర్‌డీ ప్రసాద్, దొనక ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

స్వచ్ఛ ఊరుపై వ్యాసరచన పోటీలు

వేపాడ : వేపాడ జడ్పీ పాఠశాలలో మంగళవారం స్వచ్ఛఊరుపై మండల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలకు మంచి స్పందన లభించింది. ఈ పోటీల్లో జడ్పీ ఉన్నత, కస్తూర్బా, గురుకుల ఆదర్శ పాఠశాలల నుంచి వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చినవారికి జన్మభూమిలో ఎంఈవో ద్వారా బహుమతులను అందజేస్తామని హెచ్ఎం ఎంజే వర్మ తెలిపారు.

ప్రజల భాగస్వామ్యంతో జన్మభూమి-మాఊరు

సీతానగరం: ప్రజల భాగస్వామ్యంతో జన్మభూమి నిర్వహిస్తున్నట్టు కురుపాం, పార్వతీపురం అసెంబ్లీ నియోజక వర్గాల నోడల్ అధికారి కె. సాంబశివరావు తెలిపారు. మంగళవారం మండల కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ సంక్షేమ పథకాల తీరుపై నేరుగా ప్రజలతో చర్చించనున్నట్టు తెలిపారు. ఆర్థికేతర సమస్యలు తక్షణమే పరిష్కరిస్తామన్నారు. మంగళవారం గ్రామ సభల వివరాలను అధికారులను అడిగితెలుసుకున్నారు. పార్వతీపురం ఆర్డీవో సుదర్శన దొర, మండల ప్రత్యేక అధికారి రామచంద్ర రావు, ఎంపీడీవో పార్వతీశం, తహసీల్దార్ అప్పలరాజు, వ్యవసాయాధికారి ఉమామహేశ్వరనాయుడు పాల్గొన్నారు.



జన్మభూమిలో మాట్లాడుతున్న సాంబశివరావు

ప్రజల సంక్షేమానికి పెద్దపీట

బలిజిపేట, జనవరి 2: పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని జడ్పీటీసీ ఎం. రాధ అన్నారు. మంగళవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా బర్లి గ్రామసభలో ఆమె మాట్లాడారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయనున్నట్టు తెలిపారు. బర్లిలో కులాంతర వివాహం చేసుకున్న యందవ రాజు కుటుంబానికి రూ. 50 వేలు అందజేశారు. తహసీల్దార్ లక్ష్మి మాట్లాడుతూ రెవెన్యూ శాఖ పరిధిలో 379 1-బీ ఖాతాలను, ఈ-పాస్ పుస్తకాలను పంపిణీ చేసినట్టు చెప్పారు. రెవెన్యూ అధికారులు పనితీరు సక్రమంగా లేదని ప్రజలు అధికారులను నిలదీశారు. ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని సంవత్సరాలగా రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడంలేదని కోట్ల మాధవనాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఇంటికి మీ భూమి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకుని సంవత్సరం అవుతున్నా నేటికి భూమి ఆన్‌లైన్ కాలేదని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాలూరు సరస్వతి, ఎంపీటీసీ పాలూరి నారాయణరావు, ఈవోపీఆర్‌డీ డేవిడ్, వెలుగు సీసీ రామినాయుడు, బీసీ, ఎస్సీ సంక్షేమ అధికారులు మండల భానుప్రకాష్, జె.రామానందం పాల్గొన్నారు.



తుమరాడలో మాట్లాడుతున్న పార్వతి

● **తుమరాడ:** తుమరాడలో జన్మభూమిలో ఎంపీపీ పెంకి పార్వతి మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లోను ముందుకు రావాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కె. ఎస్తేర్‌రాణి, వెలుగు ఏపీఎం సత్యనారాయణ, ఉపాధిహామీ ఏపీవో ఈశ్వరమ్మ, హౌసింగ్ ఏఈ సూర్యనారాయణ పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



వెంగాపురంలో అధికారులను నిలదీస్తున్న ప్రజలు

అర్హులందరికీ పథకాలు అందాలి

జన్మభూమిలో మంజూరు చేస్తున్న పింఛన్లు, రేషన్ కార్డులు అర్హులైన వారందరికి మంజూరు చేయాలని పార్వతీపురం వైసీపీ నాయకుడు అలజంగి జోగారావు డిమాండ్ చేశారు. వెంగాపురం జన్మభూమి గ్రామసభలో ఈ మేరకు అధికారులను నిలదీశారు. కేవలం తెలుగుదేశం పార్టీకి చెందిన వారికి మాత్రమే ప్రభుత్వ రుణాలు మంజూరు చేస్తున్నారన్నారు. దళారీలు జోక్యం చేసుకుని పేదల నుంచి వేలాది రూపాయలు దండుకుని అర్హులకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు.

జాబ్ కార్డులు ఇవ్వరా ?

జన్మభూమిలో వేతనదారుల ఆవేదన

పాపమ్మవలస (సీతానగరం): ఉపాధి హామీ జాబ్ కార్డులు మంజూరు చేయకపోవడంతో కూలి పనులు లేక వలసబాట పట్టాల్సి వస్తోందని పాపమ్మవలస ప్రజలు జన్మభూమి అధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పాపమ్మవలస, నిడగల్లు, సుమిత్రాపురం, పెదంకలాం గ్రామాల్లో జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాపమ్మవలస సభలో ఉపాధి హామీ కార్డులు మంజూరు చేయాలని గతేడాది దరఖాస్తులు చేసుకుంటే నేటికీ దిక్కూమొక్కూ లేదని గ్రామ ప్రజలు అధికారులను నిలదీశారు. ఈ సభల ద్వారా ప్రచారమే తప్ప సమస్యలకు పరిష్కారం లేదని ఆరోపించారు. బయోమెట్రిక్ ద్వారా పింఛన్లు, రేషన్ సరకులు అందడంలేదని సభల్లో లబ్ధిదారులు ధ్వజమెత్తారు. పెదంకలాం పీహెచ్‌సీ వైద్యాధికారి మల్లికార్జునరావు రోగులకు వైద్యసేవలందించారు. గర్భిణిలకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ అప్పలరాజు, ఎంపీడీవో పార్వతీశం, ఏవో ఉమామహేశ్వ రనాయుడు, ఏపీఎం కమలామిశ్ర పాల్గొన్నారు.



అధికారులను నిలదీస్తున్న గ్రామస్థులు

నాయకత్వ లక్షణాలు అలవరచుకోండి

గాదెలవలస (సీతానగరం): విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు అలవరచుకోవాలని మాజీ ఎంపీపీ బి. రామలక్ష్మి తెలిపారు. బొబ్బిలి ఇందిరా గాంధీ డిగ్రీ కాలేజీ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు వారం రోజులుగా గాదెలవలస, జానుమల్లువలసలో నిర్వ హించిన ప్రత్యేక సేవాశిబిరం ముగింపు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ బి. అప్పలనాయుడు, కర స్పాండెంటు కె. సత్యనారాయణ, సర్పంచ్ సింహాచలం, పీవోలు రామకృష్ణ, సత్యనారా యణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రామలక్ష్మి

చైతన్య పాఠశాల మరింత వృద్ధి చెందాలి

కొత్తవలస, జనవరి 2: చైతన్య ఆశ్రమ పాఠశాల మరింత అభివృద్ధి చెందాలని సీఐ బి.లలిత అన్నారు. మంగళవారం ఆమె ఈ ఆశ్రమ పాఠశాలను ఎస్ఐ నీలకంఠంతో కలిసి సందర్శించారు. విద్యార్థులకు కేక్‌లను అందచేశారు. విద్యార్థుల విద్యాప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు.

శిథిలావస్థలో మచ్చుమర వంతెన

మరమ్మతులకు నోచుకోని వైనం

పర్లాకిమిడి, జనవరి2: గుసాని సమితి పరిధిలోని మచ్చుమర గ్రామ సమీపంలోగల మహేంద్రతనయ నదిపై వంతెన శిథిలావస్థకు చేరుకుంది. పర్లాకిమిడి, మోహన వెళ్లే వాహనచోదకులు, ప్రయాణికులతో ఈ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటోంది. వంతెన మధ్య, మీద భాగాల్లో గోతులు ఏర్పడడంతో పాదచారులు, వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. అతికీలకమైన ఈ మార్గంలో వంతెన శిథిలావస్థకు చేరినా అధికారులు కనీస మరమ్మతులు చేయడానికి చర్యలు తీసుకోవడంలేదని పలువురు వాపోతున్నారు. ప్రధానంగా అడుగుభాగంలో వంతెన పూర్తిగా దెబ్బతింది. టెక్కలి నుంచి బరంపురం వెళ్లే ప్రధాన రహదారి కావడంతో ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల నుంచి పలు పనులపై నిత్యం ఈ మార్గం గుండా రాకపోకలు సాగస్తున్నారు. తక్షణమే వంతెనకు మరమ్మతులు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జయమునిరావు, స్థానికులు కోరారు.




శిథిలావస్థకు చేరుకున్న మచ్చుమర వంతెన, రంధ్రం పడిన దృశ్యం

చురుగ్గా శంకరబాసు చెరువు పనులు



చెరువు పనులు చేస్తున్న దృశ్యం

పర్లాకిమిడి, జనవరి 2: పర్లాకిమిడి కృష్ణా థియేటర్ సమీపంలో గల శంకర్‌బాసు చెరువు పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ చెరువు పునర్నిర్మాణానికి తొలి విడతగా పురపాలక సంఘం రూ.50 వేలు మంజూరుచేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో చెరువు గట్టు రక్షణ గోడ పనులు ప్రారంభించారు. పార్కుగా మార్చి బోటింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు.

సంక్షిప్తం



చోరీ జరిగిన గ్రోమోర్ దుకాణం

రెండు దుకాణాల్లో చోరీ

శృంగవరపుకోట జనవరి 2: స్థానిక ప్రధాన రహదారిలో ఉన్న రెండు దుకాణాల్లో సోమవారం రాత్రి చోరీ జరిగింది. విశాఖ-అరకు రోడ్డుకు ఆనుకుని ఉన్న డార్విన్ మెడకల్ షాపు, గ్రోమోర్ దుకాణాల షెట్టర్లను పైకి లేపి దుండగులు లోని వెళ్లారు. అయితే ఏ వస్తువూ పోలేదని యజమానులు చెబుతున్నారు. దుకాణంలో నగదును ఇంటికి తీసుకుపోవడంతో వారికి ఏమీ చిక్కలేదన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

వరుస చోరీలతో బెంబేలు

పట్టణంలో వరుస చోరీలతో ఆందోళన వ్యక్తమవుతోంది. షెట్టర్లు ఉన్న దుకాణాలను లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఇటీవల పుణ్యగిరి రోడ్డులోని ఓ కార్యాలయంలోకి దుండగులు వెళ్లారు. ఏమీ లభ్యం కాకపోవడంతో షెట్టర్‌ను అలాగే వదిలి వెళ్లిపోయారు. నాలుగు రోజుల క్రితం శ్రీనివాస కాలనీలో మూడు ఇళ్లల్లో చోరి జరిగింది. ఒక ఇంట్లో రూ.80 వేల నగదు, మూడు తులాలకు పైగా బంగారు ఆభరణాలు ఎత్తుకుపోయారు.

ఫిబ్రవరిలో జిల్లా మహాసభలు

సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు జెన్నా సుభాష్



పర్లాకిమిడి, జనవరి2: ఫిబ్రవరి 12, 13వ తేదీల్లో జిల్లా స్థాయి మహాసమావేశాలు జరుగుతాయని సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు జెన్నా సుభాష్ ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. సీపీఐ జోనల్ స్థాయి నుంచి జాతీయ స్థాయి సమావేశాలు ఈ ఏడాది జరుగుతాయని పేర్కొన్నారు. ఈనెల 22న గుసాని సమితి గారబందలో, 24 పర్లాకిమిడి పార్టీ కా ర్యాలయంలో జోనల్ సమావేశాలు నిర్వహి ంచనున్నట్లు తెలిపారు. రాష్ట్ర మహాసభలు కెందుర్ఝర్ జిల్లాలో మార్చి నెలలో జరుగుతాయని, అదేనెలలో జాతీయ స్థాయిలో కేరళలో మహాసభలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ సమావేశాల్లో కేంద్రంలోని బీజేపీ నేతృత్వం లోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు, మతపరమైన సమస్యలు, రైతాంగ, నిరుద్యోగ సమస్యలపై చర్చించనున్నట్లు తెలి పారు. ఈ నెల26న కలెక్టరేట్‌లో రాజ్యాంగాన్ని రక్షించాలనే నినాదంతో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.

చలి తీవ్రతకు వృద్ధులు బెంబేలు



ఉన్ని దుస్తులు కొనుగోలుచేస్తున్న దృశ్యం

పర్లాకిమిడి, జనవరి2: పర్లాకిమిడిలో చలితీవ్రతకు వృద్ధులు,మహిళలు, పిల్లలు బెంబేలెత్తిపో తున్నారు. ఉదయం తొమ్మిది గంటల వరకు మంచు దట్టంగా కురుస్తుం డడంతో వాహనచోదకులు అవస్థలకు గురవుతున్నారు. కాగా చలితీ వ్రత రోజురోజుకు పెరుగుతుండడంతో పర్లాకిమిడిలోని హైస్కూల్, బజారు జంక్షన్లలో రాజస్థాన్ వ్యాపారులు ఏర్పాటుచేసిన దుకాణాల్లో ఉన్ని దుస్తులుజోరుగా కొనుగోలు చేస్తున్నారు.

6 నుంచి ఇంటర్ పరీక్షలు

పర్లాకిమిడి, జనవరి2: మార్చి 6వతేదీ నుంచి ఇంటర్ (ప్లస్‌టూ) పరీక్షలు నిర్వహించనున్నట్టు ఉన్నత మాధ్యమిక మండలి అధికారి ప్రమోద్‌కుమార్‌పండా ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. తొలుత సైన్స్, కామర్స్ విభాగాలకు, అనంతరం ఆర్ట్స్ విభాగం పరీక్షలు జరుగుతాయని చెప్పారు. ఈ పరీక్షలు ఉదయం 10 నుంచి మధ్యాహ్నాం ఒంటి గంట వరకు నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. పరీక్షలు మార్చి 29న ముగుస్తాయన్నారు. గత ఏడాది 1,007 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించగా ఈ ఏడాది 1,110 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్టు ఆయన తెలియజేశారు.

సబ్సిడీ విడుదల చేయరూ..

ఆందోళనకు సిద్ధమవుతున్న బీసీ, ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులు

జన్మభూమిని వేదికగా చేసుకోవాలని నిర్ణయం

జిల్లా వ్యాప్తంగా ఐదువేల మంది బాధితులు

మెంటాడ, జనవరి2: జిల్లాలో బీసీ, ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు ప్రభుత్వ సబ్సిడీ విడుదల కాకపోవడంతో ఆందోళన చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇందుకోసం జన్మభూమి గ్రామసభలను వేదికగా చేసుకోవాలని నిర్ణయించారు. అయితే సబ్సిడీ విడుదలకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నా రుణాలు మంజూరుకు బ్యాంకర్లు సహకరించడంలేదు. దీంతో ఏటేటా లక్ష్యాలు నీరు కారి అభ్యర్థులు నిరుత్సాహానికి లోనవుతున్నారు. 2014-15 ఆర్థిక సంవత్సరం నుంచి ఈతంతు నడుస్తోంది. అర్హులైన వారంతా దరఖాస్తు చేసుకోవాలని ఆర్భాటంగా ప్రకటించడంతో పెద్ద సంఖ్యలో అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. లబ్ధిదారుల ఎంపికకు ఘనంగా ఇంటర్వ్యూలు జరిగాయి. ఎంపికైన వారి జాబితాను మండల కమిటీలు ఆమోద ముద్ర వేసి బ్యాంకులకు పంపించి తమ బాధ్యత తీరి పోయింది అన్నట్టుగా చేతులు దులుపుకున్నారు. బ్యాంకులకు అభ్యర్థులు వెళ్తే అసలు తిప్పలు అక్కడ మొదలయ్యాయి. ఈ ఏడాది రుణాలపై ఆశలు వదులుకోవాలనే సంకేతాలు అభ్యర్థులకు వినిపించాయి. బిత్తరపోయిన అభ్యర్థులు తెల్లమొహం వేశారు.

మళ్లీ సేమ్ సీన్

2015 -16 ఆర్థిక సంవత్సరంలో కూడా సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. కొత్తగా దరఖాస్తు చేసుకునే పాత అభ్యర్థులు మళ్లీ అదే పరిస్థితి కొనసాగడంతో ఈసారి మరింత డీలా పడ్డారు. బ్యాంకర్ల తీరు గురించి చెప్పినా మండల స్థాయిలో వినే నాథుడే కరువ్వవడంతో శాపనార్థాల వరకు వెళ్లారు.

మళ్లీ అదే లొల్లి..

2016-17లో కూడా మార్పు లేదు. ఈ సారి ముందుగానే బ్యాంకర్లు అభ్యర్థుల ఆశపై నీళ్లు చల్లారు. వివిధ సాకులు చెప్పి మొండి చెయ్యి చూపించారు. మండల స్థాయి కమిటీలు ప్రేక్షక పాత్ర పోషించాయి.

వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ఉపవాస దీక్షలు



ఉపవాస దీక్షల్లో పాల్గొన్న నాయకులు

వేపాడ: తెలుగు రాష్ట్రాల్లో సంక్షేమ, అభివృద్ధి, రాజకీయ రంగాల్లో వెనుకబడిన ఎస్సీ ఉప కులాలు మాదిగ, రెల్లి, పైడ, గోసంగి, వంటి కులాలు అభివృద్ధిలోకి రావాలంటే వర్గీకరణ జరగాల్సిందేనని శృంగవరపుకోట నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి కణితి సోమనాథం, నాగళ్ల చౌదరిలు డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వం వర్గీకరణకు సంబం ధించి పార్లమెంట్‌లో బిల్లుపెట్టాలని కోరుతూ మండలంలోని బల్లంకి గ్రామంలో ఉపవాస దీక్షలు చేపట్టారు. ఈ ఉపవాస దీక్షల్లో పాల్గొన్న జిల్లా నాయకులు పెంకి సుధాకర్ మాదిగ, బొద్దాన అప్పారావు మాదిగలు మాట్లాడుతూ దళితుల్లో సమానత్వం రావాలంటే వర్గీకరణ జరిగితీరాల్సిందేనన్నారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అఖిల పక్షాలను ఢిల్లీకి తీసుకువెళ్లి వర్గీకరణపై కేంద్రంపై ఒత్తిడి తేవాలని వారు కోరారు. నియోజకవర్గ, మండల ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

జడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతీరాణి



మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతీరాణి

బొండపల్లి, జనవరి2: ప్రజాశ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయమని జడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతీరాణి అన్నారు. మండలంలోని ముద్దూరు, కెరటాం, బిళ్లలవలస, నెలివాడ గ్రామాల్లో మంగళవారం ఐదో విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. బిళ్లలవలసలో జరిగిన సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత కాంగ్రెస్ పది సం వత్సరాల పాలనకు ప్రస్తుత టీడీపీ మూడు న్నరేళ్ల పాలనకు తేడా గమనించాలని ప్రజలను కోరారు. గజపతినగరం ఎమ్మెల్యే కేఏ నాయుడు మాట్లాడుతూ సమస్యలను తెలుసుకునేందుకే ప్రభుత్వం జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. బిళ్లలవలసకు 20 సామాజిక భద్రత పింఛన్లు మంజూరు చేసినట్లు ఆయన ప్రకటించారు. గ్రామంలో అపారిశుధ్యం వారం రోజుల్లో పరిష్కరించాలని గ్రామ కార్యదర్శిని ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం చంద్రన్న స్కాలర్ షిప్‌లు అందజేశారు. అదే విధంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామూహిక సీమంతాల్లో ఆయన పాల్గొన్నారు. ఉపాధి హెల్ప్ డెస్క్‌ను శోభా స్వాతిరాణి ప్రారంభిం చారు. కార్యక్రమంలో ఎంపీపీ పిరిడి ఎల్లమ్మ, మండల ప్రతేకాధికారి కేబీటీ సుందరి, ఏఎంసీ చైర్మన్ బి.నర్సింహవర్మ, జడ్పీటీసీ సభ్యుడు బి.బాలాజీ, తహసీల్దార్ బాపిరాజు, ఈవోపీఆర్డీ రవికుమార్, హెచ్‌డీటీ శ్రీనివాసరావు, ఏవో రవీంద్ర, ఏపీఎం పెంటం నాయుడు, ఏపీవో రవిబాబు, సూపర్‌వైజర్లు, ఏఈవో సింహచలం, సర్పంచ్‌లు కళ్యాణరావు, సుమతి, నెట్టి విజయలక్ష్మి, వి.హైమావతి, ఎంపీటీసీ రాజినాయుడు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



తప్పుడు కుల ధ్రువీకరణలపై న్యాయం పోరాటం ఆగదు

రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొంప

సాలూరు: తప్పుడు కుల ధ్రువీకరణలపై న్యాయ పోరాటం ఆగదని రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొంప ప్రకాశరావు అన్నారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే ఆర్‌పీ భంజ్‌దేవ్ ఎస్టీ కాదని కోర్టులో కేసు వేశామన్నారు. భంజ్‌దేవ్ సర్టిఫికేట్ రద్దు చేయాలని గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఫిర్యాదు చేశానన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న జగన్

జన్మభూమితో ఒరిగేదేమీ లేదు

సిటు జిల్లా కార్యదర్శి జగన్

వేపాడ, జనవరి 2 : జన్మభూమితో ప్రజలకు ఒరిగేదేమీ లేదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి చల్లా జగన్ అన్నారు. ఆర్భాటంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమంతో అధికారులకు సమయం, ప్రజాధనం వృథా అని ఎద్దేవా చేశారు. జన్మభూమితో ఏదో వస్తుందని ఎదురు చూసే ప్రజలకు భంగపాటు మిగులుతుందన్నారు. గతంలో ఇచ్చిన వినతులను పరిష్కరించకపోవడం దారుణమన్నారు. ప్రజలకు ఏమీ చేయలేని ఈ కార్యక్రమం ఎందుకని ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులను పార్టీకి వినియోగించుకోవడం విచారకరమన్నారు. ప్రజలు వాస్తవాలను గుర్తించి జన్మభూమిని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వివేక్‌యాదవ్

పీటీసీలో క్యాలెండర్ ఆవిష్కరణ

విజయనగరం క్రైం, జనవరి2: జిల్లా కేంద్రంలోని పీటీసీ కళాశాలలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను కలెక్టర్ వివేక్‌యాదవ్, పీటీసీ ప్రిన్సిపాల్ రాజశిఖామణిలు మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.మెహెర్‌బాబు, డీఎస్పీ నరసింహరావు, సిబ్బంది, శిక్షణార్థులు పాల్గొన్నారు.

ఇదేం పద్ధతి..?

- మీ పిల్లలైతే ఇలాగే చేస్తారా
- పార్వతీపురంలోని ప్రైవేట్ పాఠశాల యాజమాన్య వైఖరిపై తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నిరసన
- మీడియా ప్రతినిధులపై డిప్యూటీ డీఈవో అనుచిత వ్యాఖ్యలు
- ధర్నాకు దిగిన విలేఖరులు

పార్వతీపురం/టౌన్, జనవరి 2 : విద్యార్థులు అనారోగ్యం పాలైనా.. నిర్లక్ష్యం వహించిన ఓ ప్రైవేట్ రెసిడెన్షియల్ పాఠశాల యాజమాన్యంపై ఒకవైపు తల్లిదండ్రులు, మరోవైపు విద్యార్థి సంఘాలు మూకుమ్మడిగా నిరసన తెలిపాయి. మంగళవారం ఉదయం 7 గంటల నుంచే తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు పాఠశాల ఎదుట ధర్నా చేసి పాఠశాల యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సుమారు 300 మంది విద్యార్థులు అనారోగ్యం పాలైతేతల్లిదండ్రులకు కనీస సమాచారం అందించకపోవడం బాధాకరమని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యానికి విద్యాశాఖాధికారులు వంత పాడుతున్నారని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు.

రోడ్డుపై బైఠాయింపు

పాఠశాల యాజమాన్యం విద్యార్థుల పాలిట యమ దూతలవుతున్నారని ఆరోపిస్తూ రాష్ట్రీయ రహదారిపై విద్యార్థి సంఘాల నాయకులు, తల్లిదండ్రులు బైఠాయించారు. యాజమాన్యంపై కఠిన చర్యలు చేపట్టాలంటూ నినాదాలు చేశారు. ఇంతలో రూరల్ ఎస్ఐ జ్ఞానప్రసాద్, సిబ్బంది వారిని బతిమాలి రహదారిపై నుంచి బయటకు తీసుకువచ్చారు. ఇంతలో పాఠశాల కరస్పాండెంట్ జి.సురేష్ అక్కడకు రాగానే విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ పిల్లలైతే ఇలాగే చూస్తావా అంటూ మాటల యుద్ధం ప్రారంభించారు. నూతన సంవత్సర వేడుకల్లో అతి లైటింగ్‌తోనే విద్యార్థులు అనారోగ్యం పాలైనారని ప్రసాద్ ఒప్పుకోవడం గమనార్హం. అయితే ఆయన మాట్లాడిన తీరు బాగోకపోవడంతో విద్యార్థి సంఘాల నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

రెండు రోజులు సెలవు ప్రకటించిన జిల్లా విద్యాశాఖాధికారిణి

విద్యార్థులకు విశ్రాంతి అవసరమని వైద్యుల సూచన మేరకు డీఈవో నాగమణి.. పాఠశాలకు రెండు రోజుల పాటు సెలవులు ప్రకటించారు.

మీడియా ప్రతినిధులపై డిప్యూటీ డీఈవో ఓవర్ యాక్షన్

యాజమాన్యానికి వత్తాసు పలుకుతూ డిప్యూటీ డీఈవో సత్యనారాయణ ఓవర్ యాక్షన్ చేశారు. యాజమాన్యంపై మీడియా ప్రతినిధులు అనవసరమైన కథనాలు ప్రచురిస్తున్నారని, సంస్థ పరువును రోడ్డుకు ఈడ్చుతున్నారన్నారు. అంతేగాక విలేఖరులపై పరుష పదజాలం వాడిన డిప్యూటీ డీఈవో దొడ్డి దారిన బొబ్బిలి కార్యాలయానికి వెళ్లిపోయారు. దీంతో విలేఖరులు డిప్యూటీ డీఈవో బహిరంగ క్షమాపణ చెప్పాలంటూ రాష్ట్రీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఇంతలో సీఐ రాంబాబు విలేఖరుల వద్దకు చేరుకుని డిప్యూటీ డీఈవో వచ్చేలోగా రహదారిపై నుంచి బయటకు రావాలని కోరారు.

అనంతరం సీఐ విలేఖరులతో మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల్లో విద్యార్థులకు ఇబ్బంది కలిగించేవిధంగా ప్రవర్తించిన యాజమాన్యంతో పాటు ఎలక్ట్రీషియన్‌పై కూడా కేసు నమోదు చేస్తున్నట్టు తెలిపారు.



పాఠశాల వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు



కరస్పాండెంట్ ప్రసాద్‌ను చుట్టుముట్టిన విద్యార్థి సంఘాల నాయకులు

అంతా మా ఇష్టం

- స్టేజీపైన నేతలు.. కింద అధికారులు
- అధికార కార్యక్రమంలో చోటా నాయకుల హల్‌చల్
- అసహనం వ్యక్తం చేసిన జిల్లా అధికార యంత్రాంగం



స్టేజీపైన కలెక్టర్ తప్ప కనిపించని మిగతా అధికారులు

విజయనగరం (ఆంధ్రజ్యోతి): ఐదో విడత జన్మభూమిలో చోటా..మోటా నాయకులు హల్‌చల్ చేశారు. జన్మభూమి వేదికపై ప్రొటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అదికారులు మాత్రమే ఉండాలన్న ఆదేశాలు ఉన్నాయి. అయితే అధికార పార్టీకి చెందిన కొంత మంది గల్లీ నాయకులకు ఆ ఆదేశాలు పట్టడం లేదు. ఎవరైతే మాకేంటి..! అధికార పార్టీ నాయకులం మేం..! అంటూ సభావేదిక పైన ఉన్న కుర్చీలను ఆక్రమించేశారు. ఇది చూసిన మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు, కలెక్టర్ వివేక్‌యాదవ్ కానీ అడ్డుచెప్పకపోవటంతో మరింతమంది నాయుకులు స్టేజీపైన వేసిన కుర్చీల్లో అధికారులను వెనక్కి నెట్టేసి ఆసీనులయ్యారు. విధి లేని పరిస్థితుల్లో జేసీ-2 నాగేశ్వరరావు, ఆర్డీవో మురళి తదితర అధికారులు చివర వరుసలో కూర్చోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ సంఘటనలు మంగళవారం ధర్మపురిలో జరిగిన జన్మభూమిలో చోటుచేసుకున్నాయి. మరికొంతమంది జిల్లా అధికారులు కిందనే ఉండిపోయారు.

అరకొర ఏర్పాట్లు ..

ఐదోవిడత జన్మభూమి ప్రారంభోత్సవానికి మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు, జడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతీరాణి, ఎమ్మెల్యే మీసాల గీత, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ తదితరులు వస్తుండడంతో జిల్లా అధికార యంత్రాంగం, అనుచరులు, అభిమానులు, భారీస్థాయిలో సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ప్రాంగణం చాలా చిన్నదిగా ఉండడంతో అక్కడకి వచ్చిన ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. వీరితో పాటు పాఠశాలల నుంచి విద్యార్థులను తీసుకువచ్చి అక్కడే నిల్చోపెట్టారు. మంత్రి సుమారు గంటన్నర ఆలస్యంగా రావడంతో ఎండలోనే రెండు గంటల వరకు నిల్చుని ఉండే పరిస్థితిని విద్యార్థులు ఎదుర్కొన్నారు. కూర్చోవటానికి కుర్చీలు కూడా అరకొరగానే ఉండడంతో సామూహిక సీమంతానికి వచ్చిన గర్భిణులు, పింఛన్లు అందుకోవడానికి వచ్చిన వృద్ధులు కొంతమంది నేలపైనే కూర్చున్నారు. మరికొంతమంది నిల్చోవాల్సిన పరిస్థితి ఎర్పడింది. కార్యక్రమానికి ఇలా అరకొరగా ఏర్పాట్లు చేయడంపై స్థానికులు, వృద్ధులు అసహనం వ్యక్తం చేశారు.



స్టేజ్ దిగువన ఆసీనులైన అధికారులు



తోటపల్లి కాలువకు రావివలస సమీపంలో కొట్టిన గండి

తోటపల్లి కాలువకు గండి

పట్టించుకోని అధికారులు

చీపురుపల్లి రూరల్, జనవరి 2: ఎవరికి నచ్చనట్టు వారు వ్యవహరిస్తున్నా.. అడ్డుకోవాల్సిన అధికారులు ధృతరాష్ట్ర పాత్ర పోషిస్తున్నారు. చీపురుపల్లి మండలంలోని రావివలస గ్రామానికి సమీపంలోని తోటపల్లి కుడి ప్రధాన కాలువకు గుర్తు తెలియని వ్యక్తులు ఇష్టారాజ్యంగా గండి కొట్టి నీటిని మళ్లిస్తున్నారు. శ్రీకాకుళం వెళ్లే ప్రధాన రహదారికి సమీపంలోనే ఈ తతంగం జరుగుతున్నా అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. కాలువలకు ప్రస్తుతం నీరు విడుదల కానప్పటికీ... కొట్టిన గండిని పూడ్చకుండా వదిలేయడంతో భవిష్యత్‌లో దిగువ ప్రాంతాలకు నీరందని పరిస్థితి ఏర్పడుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. తోటపల్లి కాలువకు ఎక్కడ పడితే అక్కడ ఎవరికి వారు ఇష్టారాజ్యంగా గండ్లు కొట్టడం పలు విమర్శలకు తావిస్తోంది. అధికారుల బాధ్యతా రాహిత్యాన్ని, పర్యవేక్షణా లోపాలను ఈ సంఘటనలు తేటతెల్లం చేస్తున్నాయన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

జీరో టిల్లేజ్‌లో... మొక్కజొన్న సులువే!



- సగం వరకూ తగ్గనున్న పెట్టుబడి
- తక్కువ నీటి వినియోగం
- సమయం ఆదా.. అధిక దిగుబడి
- ఆసక్తి చూపిస్తున్న రైతులు

(బలిజిపేట)

దుక్కి దున్నకుండానే పంటలను సాగు చేయడాన్ని జీరోటిల్లేజ్ అంటారు. రబీలో ఈ పద్ధతి ద్వారా మొక్కజొన్న పంట సాగు ఎంతో మేలు. నీటి వసతి తక్కువ ఉన్న భూముల్లో ఈ విధానం ఎంతో ప్రయోజనమని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. దీంతో రైతులు రబీలో మొక్కజొన్న పంట సాగుచేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. బలిజిపేట మండలంలో సుమారు 100 హెక్టార్లలో ఈ విధానం ద్వారా జొన్నపంట సాగుచేస్తున్నారు.

సాగు పద్ధతి

చవుడు తప్పా ఏ నేలలోనైనా మొక్కజొన్న విత్తుకోవచ్చు. విత్తన తర్వాత సరైన తేమ లేకపోతే ఒకటి, రెండు రోజుల్లో తేలికపాటి తడి ఇవ్వాలి. వరికోసిన తర్వాత ఒక నీటి తడి కట్టి సరైన తేమ ఉన్నప్పుడు తాళ్లసాయంతో వరుస వరుసకు మధ్య 60సెంటీమీటర్లు మొక్కకు మొక్కకు 20 సెంటీమీటర్లు ఉండేలా విత్తుకోవాలి. దీనికి ముందు సిఫార్సు చేసిన మొత్తంలో భాస్వరం నాలుగోవంతు నత్రజని సగం పొటాష్ ఎరువులను తేమ ఉన్నప్పుడు విత్తనసాళ్లలో వేసుకోవాలి. విత్తేటప్పుడు చిన్నపుల్ల సాయంతో పైపైన మట్టితీసి గింజపెట్టి తిరిగి కప్పేయాలి. విత్తన తరువాత సరైన తేమ ఉన్నప్పుడు రెండు రోజుల్లోపు అట్రాజిన్ అనే కలుపు మందును, పారాక్వాట్‌ను ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిసి పిచికారి చేయాలి. దీని ద్వారా కలుపు నివారణ సాధ్యమవుతుంది. విత్తన తరువాత కలుపు మొలచి వెడల్పాటి కలుపు మొక్కలు ఉన్నట్లైయితే 24డీ సోడియం స్వాన్ 400 గ్రాములను 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేస్తే ఫలితం ఉంటుంది. ఇతర కలుపు మొక్కలు ఉన్నట్లైయితే రెండు కిలోల అట్రాజిన్‌ను 200 లీటర్ల నీటిలో కలిపి మొక్కజొన్న సాళ్ల మధ్య కలుపుపై పడేలా పిచికారీ చేయాలి. విత్తనం పెట్టాక పంటకోసే వరకు ఎలాంటి అంతర కృషి అవసరం లేదు.

ఎరువులు

సాధారణంగా రబీలో ఎకరానికి 100 కిలోల నత్రజని 24 కిలోల భాస్వరం, 20 కిలోల పొటాష్, 20 కిలోల జింక్‌సల్ఫేట్‌ను వేసుకోవాలి. విత్తనం విత్తేటప్పుడు 24 కిలోల నిత్రజని ఎరువులను వేసుకోవాలి. 20 నుంచి 30 రోజుల తర్వాత పావువంతు, 60 నుంచి 70 రోజుల్లో మిగిలిన పావు వంతు ఎరువులు వాడాలి. ఎరువులు వేసినప్పుడు సరైన తేమ ఉన్నప్పుడు సాళ్ల వెంట వేసుకోవాలి. మొక్కకు ఐదు సెంటీమీటర్ల దూరంలో ఎరువు పడేలా జాగ్రత్తలు పాటించాలి. జింక్ లోపం నివారణకు 2 గ్రాముల జింక్ సల్ఫేట్‌ను లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి.

నీటి యాజమాన్యం

మొక్కజొన్న పూతకు ముందు దశలో గింజ వేసుకునే సమయంలో నీరు తప్పనిసరిగా పెట్టాలి. 30 నుంచి 40 రోజుల లోపు ఉన్న లేత పైరుకు అధిక నీరు నష్టం కలిగిస్తుంది. విత్తన తర్వాత పొలంలో నీరు లేకుండా చూసుకోవాలి. దుక్కి దున్నకుండా మొక్కజొన్న సాగులో తక్కువ నీటితడులు అవసరం. అవసరాన్ని గమనించి నీటితడులు ఇవ్వాలి.

పంటకోత

పంట కోత కొచ్చినప్పుడు బుట్టలపై పొరలు ఎండినట్లు కనిపిస్తాయి. బాగా ఎండిన కండెలు మొక్కలపై కిందికి వేలాడుతూ ఉంటాయి. కండెల్లోని గింజలను గోరుతో నొక్కినప్పుడు గట్టిగా ఉండి నొక్కులు ఏర్పడువు. బుట్టలోని గింజలను తీసి అడుగు భాగం పరీక్షించి నట్లయితే నల్లని చారలు ఉండడం గమనించవచ్చు.



జీరో టిల్లేజ్‌లో సాగవుతున్న మొక్కజొన్న పంట

ప్రయోజనాలు

సాగు ఖర్చు, సమయాన్ని తగ్గించుకోవచ్చు. నేల స్వభావాన్ని బట్టి రెండు, మూడు తడులు ఆదా చేసుకోవచ్చు. అంతర కృషి చేయాల్సిన పనిలేదు. మొక్క మొలకెత్తినప్పుడు వేరువ్యవస్థ బలంగా ఉండడంతో పడిపోదు. మొక్కల విత్తు ఒకేరకంగా ఉండి కంకి కూడా ఒకేసైజులో ఉండి దిగుబడి పెరిగే అవకాశం ఉంది. కూలీల ఖర్చు లేకుండా నీటిని పెట్టుకోవచ్చు. 10 నుంచి 15 రోజుల ముందు కోతలకు వస్తుంది. వరిదుబ్బులు భూమిపై పరుచుకుని కలుపును తగ్గించడమే కాకుండా తేమ తొందరగా ఆరిపోకుండా ఉండి మొక్కకు నిరంతరం పోషక పదార్థాలను అందించడంతో దిగుబడులు పెరుగుతాయి.

రైతులకు ఎంతో మేలు

జీరోటిల్లేజ్ విధానం రైతులకు ఎంతో మేలుచేస్తుంది. నీరు, శ్రమ, డబ్బు ఖర్చు తక్కువే. మూమూళ్ల పద్ధతిలోఎకరాకు రూ.10 వేలు ఖర్చయితే ఈ పద్ధతిలో సాగుచేస్తే సగం డబ్బు ఆదా చేసుకోవచ్చు. దిగుబడి కూడా బాగానే పెరుగుతుంది. ఎకరాకు రెండున్నర నుంచి నాలుగు టన్నుల వరకు దిగుబడి వస్తుంది. మండలంలో వంతరాం, గంగాడ, గళావల్లి, నారంనాయుడువలస, అంపావల్లి, నారాయణపురం, గౌరీపురం, పెద్దింపేట, అజ్జాడ తదితర గ్రామాల్లో ఈ సాగును ప్రోత్సహిస్తున్నాం.



- ఎ.నాగేశ్వరరావు, వ్యవసాయాధికారి, బలిజిపేట



'దయామయి'లా..

- అనాథ వృద్ధులకు ఆశ్రయమిస్తున్న అప్పారావు
- తల్లి పేరుతో ట్రస్ట్ ఏర్పాటు
- 19 మంది వృద్ధులకు ఆశ్రయం



ఆహ్లాదకరంగా తీర్చిదిద్దిన ట్రస్టు గదులు

(గజపతినగరం రూరల్)

'సొంత లాభం కొంత మానుకుని తోటివారికి సాయ పడవోయ్' అన్న గురజాడను ఆదర్శంగా తీసుకుని ఆయన బాటలో సేవకు ఉపక్రమించాడు కాళ్ల అప్పారావు. అనాథ వృద్ధులకు నేనున్నానంటూ భరోసా ఇస్తున్నాడు. తన సంపాదనతోనే వారిని పోషిస్తున్నాడు. అమ్మ పేరుతో ట్రస్టు ఏర్పాటు చేసి సేవలో చేవ చూపుతున్నాడు. మండలంలోని బూదేవిపేట గ్రామంలో దయామయి వెంకయ్యమ్మ పేరుతో చారిటబుల్ ట్రస్ట్‌ను కాళ్ల అప్పారావు నిర్వహిస్తున్నారు. ఈయన రైల్వేలో చీఫ్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తూ 2004లో ఉద్యోగ విరమణ పొందారు. అనంతరం లాయర్‌గా ప్రాక్టీస్ చేస్తూ విశాఖలోని డైమండ్ పార్క్ వద్ద స్థిరపడ్డారు. అయితే స్వగ్రామమైన బూదేవిపేటకు తనవంతు సేవలు అందించాలని భావించిన ఆయన 2012 డిసెంబరులో తనతల్లి దయామయి వెంకయ్యమ్మ పేరుతో చారిటబుల్ ట్రస్టు ప్రారంభించాడు. భవన నిర్మాణాన్ని కూడా అప్పుడే చేపట్టాడు. తనకు వస్తున్న పింఛన్‌తోపాటు లాయర్‌గా ప్రాక్టీస్, విశాఖలోని అద్దెఇంటి ద్వారా వస్తున్న డబ్బులతో అంచెలంచెలుగా పనులు పూర్తి చేయించి గత ఏడాది నవంబరు 28న ట్రస్ట్ భవనాన్ని ప్రారంభించాడు. అప్పారావు చేస్తున్న కృషిని ఎంతో మంది మెచ్చుకుని సాయం అందించేందుకు ముందుకు వచ్చినా... సున్నితంగా తిరస్కరిస్తూ తన సంపాదనతోనే అనాథ వృద్ధులకు ఆపన్నహస్తం అందిస్తున్నాడు.

19మంది వృద్ధులకు ఆశ్రయం

ట్రస్టు ప్రారంభించిన నుంచి 19మంది అనాథ వృద్ధు లకు ఆశ్రయం కల్పించారు. వారికి అవసరమైన మౌలిక వసతులతో పాటు వైద్య సదుపాయం కూడా అందిస్తున్నా రు. నాలుగు షెడ్లలో 25మందికి సరిపడా మంచాలతో పాటు బెడ్‌లు, రగ్గులు ఏర్పాటు చేశారు. ఉదయం టిఫిన్, మధ్యా హ్నం భోజనం, రాత్రి అల్పాహా రం అందిస్తున్నారు. 1.60 ఎకరాల్లో సేంద్రియ ఎరువులతో వరి పంటతోపాటు అవసరమైన కాయగూరల పండిస్తున్నారు.

బాగా ఉంది



ఇక్కడ అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నాయి. నా భర్త చనిపోయి పదేళ్లు అవుతోంది. పిల్లలు లేరు. ఆశ్రమం ఏర్పాటు చేశారని తెలుసుకొని ఇక్కడికి వచ్చాను. నా చివరి జీవితం ఎలాసాగుతుందోనని భయపడ్డాను. ఇప్పుడు ఆ భయం పోయింది.

- దాట్ల లక్ష్మీ సత్యవతి, బొండపల్లి

ఆడపిల్లల వద్ద ఉండలేక...



నాకు ఇద్దరూ ఆడ పిల్లలే. భార్య చనిపోయింది. ఆడపిల్లల వద్ద ఉండలేక ఆశ్రమంలో ఉంటున్నా. భోజన వసతులు బాగానే ఉన్నాయి. వైద్యం కూడా సకాలంలో అందిస్తున్నారు.

- తామాది పాపారావు, విజయనగరం



భోజనాలు చేస్తున్న వృద్ధులు

ఆనందంగా ఉంది...



నా తల్లి 32 ఏళ్ల కిందట మృతిచెందారు. తన పేరుతోనే ట్రస్ట్ ఏర్పాటు చేసి వృద్ధులకు ఆశ్రయం కల్పించడం ఎంతో ఆనందంగా ఉంది. నాకు భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. పిల్లలు ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారు. నాకు వస్తున్న పింఛన్‌తోపాటు విశాఖలో డైమండ్ పార్కువద్ద ఉన్న రెండు ఇళ్లకు, రెండు షాపులకు వస్తున్న అద్దె, లాయర్‌గా మరికొంత సంపాదిస్తున్నాను. ఇలా వస్తున్న డబ్బులతోనే వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తున్నాను. 25 మంది వరకు అవకాశం ఉన్నా ఇప్పటివరకు 19 మంది ఆశ్రయం పొందుతున్నారు. - కాళ్ల అప్పారావు, ట్రస్ట్ నిర్వహకులు

'ఉత్తమ' గుర్తింపు

- జిల్లా నుంచి ఎనిమిది మంది ఉపాధ్యాయినుల ఎంపిక
- సావిత్రిబాయి పూలే పురస్కార గ్రహీతలకు నేడు విశాఖలో సత్కారం

కలెక్టరేట్ : సావిత్రిబాయి పూలే... భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. ఆమె స్వాతంత్ర్య పోరాటంలో ఉంటూనే విద్యార్థులకు అత్యుత్తమ బోధన అందిస్తూ మేటిగా నిలిచారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏటా జనవరి 3న సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని బోధనలో అత్యుత్తమ ప్రమాణాలు అందించిన మహిళా ఉపాధ్యాయులకు రాష్ట్రస్థాయి పురస్కారాలు అందిస్తుంది. ఈ పురస్కారానికి జిల్లా నుంచి ఎనిమిది మంది మహిళా ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. వీరికి బుధవారం విశాఖ జిల్లా ఆంధ్రవిశ్వవిద్యాలయంలో రాష్ట్ర మానవ వనరులు శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అవార్డులు అందించనున్నారు. కార్యక్రమానికి జిల్లా నుంచి 250 మంది మహిళా ఉపాధ్యాయులు మూడు బస్సుల్లో వెళ్లనున్నారు. అవార్డుల కోసం జిల్లా వ్యాప్తంగా 26 దరఖాస్తులు వచ్చాయి. 24 కేటగిరీల ఆధారంగా ఎంపిక నిర్వహించారు. దరఖాస్తుచేసుకున్న వారిలో 19 ఏళ్లు సర్వీసు లేకపోవడంతో నాలుగు దరఖాస్తులను, గత ఏడాది అవార్డులు పొందిన వారివి మరో రెండు దరఖాస్తులను తిరస్కరించారు. మిగిలిన దరఖాస్తులను జిల్లా విద్యా శాఖ అధికారులు రాష్ట్ర విద్యాశాఖకు పంపించారు. ఇందులో ఎనిమిది మందిని ఎంపిక చేశారు. పి.శారద (సీఆర్‌టీ, ఇంగ్లీష్)కేజీబీవీ గంట్యాడ, వర్రి ఎర్రయ్యమ్మ (సీఆర్‌టీ, తెలుగు) కేజీబీవీ జామి, ఈ.ధనలక్ష్మి (ప్రత్యేకాధికారి) కేజీబీవీ చీపురుపల్లి, పి.విక్టోరియా రాణి (ప్రధానోపాధ్యాయురాలు) జడ్పీ పాఠశాల కొండవెలగాడ, నెల్లిమర్ల, సీహెచ్ సుజాత (పాఠశాల సహాయకురాలు జీవ శాస్త్రం) రామవరం, గంట్యాడ, డి.రమాదేవి (ఎస్‌జీటీ) ప్రాథమిక పాఠశాల వైవీ పాలెం, కొత్తవలస, కె.విజయలక్ష్మి (మూజిక్ టీచర్) ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్, చీపురుపల్లి, లచ్చిరెడ్డి నారాయణమ్మ (ఐఐఈఆర్, గంట్యాడ)లను ఎంపిక చేశారు.

ఎర్రవానిపాలెం నుంచి... రమాదేవి

కొత్తవలస మండలం ఎర్రవానిపాలెం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దంతులూరి రమాదేవి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డుకు ఎంపికైనట్టు ఎంఈవో శ్రీదేవి మంగళవారం తెలిపారు. బుధవారం ఏయూలో జరిగే కార్యక్రమంలో మంత్రి గంటా శ్రీనివాసరావు చేతులమీదుగా ఈ పురస్కారం అందుకోనున్నట్టు తెలిపారు. కాగా పాఠశాల అభివృద్ధికి రమాదేవి తనవంతు కృషి చేస్తున్నారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం... వారికి అర్థమయ్యేలా విద్యా బోధనకు అవసరమైన చర్యలు తీసుకుంటూ స్థానికుల మన్ననలు పొందుతున్నారు.

- కొత్తవలస రూరల్



ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన రమాదేవి

కొండవెలగాడ నుంచి... విక్టోరియారాణి



ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన విక్టోరియా రాణి

నెల్లిమర్ల మండలం కొండవెలగాడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని విక్టోరియారాణి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయినిగా ఎంపికయ్యారు. సావిత్రి బాయి పూలే పేరిట ఇచ్చే ఈ రాష్ట్ర అవార్డును ఈ నెల 3న విశాఖపట్నం జిల్లా ఏయూ క్యాంపస్‌లో జరిగే కార్యక్రమంలో అందుకోనున్నారు. పాఠశాల గోడలపై విద్యా సమాచారంతోపాటు విద్యార్థులను ఆకర్షించేలా చిత్రాలు వేయించి ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దారు. ఆవరణలో విద్యారంగ ప్రముఖులతో పాటు జాతీయ నాయకులు విగ్రహాలు ఏర్పాటు చేసి... వారి జీవిత విశేషాలకు సంబంధించి సంక్షిప్త సమాచారం రాతి పలకలపై చెక్కించి గ్రామస్థుల మన్ననలు పొందుతున్నారు.- నెల్లిమర్ల

సంక్షిప్తం

జన్మభూమి నోడల్ అధికారుల నియామకం

కలెక్టరేట్: జిల్లాలో నిర్వహిస్తున్న జన్మభూమి మాఊరు కార్యక్రమానికి నియోజకవర్గాల వారీగా ప్రభుత్వం నోడల్ అధికారులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కురుపాం, పార్వతీపురం నియోజవర్గాలకు నోడల్ అధికారిగా నైపుణ్యాభివృద్ధి సంస్థ సీఈవో ఎండీ కె.సాంబశివరావును, సాలూరు, బొబ్బిలి నియోజవర్గాలుకు నేషనల్ గ్రీన్‌కాప్స్ సంచాలకుడు బీఏవీ కృష్ణమూర్తిని, చీపురుపల్లి, గజపతినగరం నియోజవర్గాలకు మేకలు, గొర్రెల అభివృద్ధి సంస్థ ఎండీ శ్రీనివాసరావును, నెల్లిమర్ల, విజయనగరం నియోజవర్గాలుకు భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు కార్పొరేషన్ లిమిడెట్ ఎండీ వెంకటేశ్వర్లును, ఎస్.కోటకు పాఠశాల విద్యాశాఖ అదనపు సంచాలకుడు వీఎస్ భార్గవ్‌ను నియమించింది. జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు ఆయా నియోజకవర్గాలలో సాఫీగా నిర్వహించేలా నోడల్ అధికారులు బాధ్యత వహించాల్సివుంటుంది. ప్రతి రోజూ గ్రామ, వార్డు సభల నివేదిక అందించాల్సివుంది.

సీఐలకు బదిలీ

విజయనగరంక్రైం, జనవరి2: జిల్లాలో పలువురు సీఐలకు బదిలీ చేస్తూ విశాఖ రేంజ్ డీఐజీ సి.హెచ్.శ్రీకాంత్ ఉత్తర్వులు జారీ చేశారని ఎస్పీ జి.పాలరాజు మంగళవారం తెలిపారు. ఎస్‌బీలో పని చేస్తున్న డి.వి.జే.రాజును విజయనగరం టూటౌన్ సీఐగా, ఎస్‌బీలో పని చేస్తున్న జి.రఘుశ్రీనివాస్‌ను డీసీఆర్‌బీ సీఐగా, డీసీఆర్‌బీలో పని చేస్తున్న జి.రామకృష్ణను ఎస్‌బీ సీఐగా బదిలీ అయింది. అలాగే విజయనగరం టూటౌన్ సీఐగా పని చేస్తూ ఏసీబీ దాడుల్లో దొరికిపోయి సస్పెండైన నరసింహమూర్తిని ఎస్‌బీలో లైన్ ట్రాన్స్‌ఫర్ కింద బదిలీ చేసినట్టు ఎస్పీ చెప్పారు.

రేపు జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలు

దాసన్నపేట, జనవరి2: జన్మభూమి కార్యక్రమంపై జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలను గురువారం ఉదయం 10 నుంచి 11గంటల వరకు నిర్వహించనున్నామని ఎలయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 105 వైస్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉడాకాలనీలో గల గురజాడ పాఠశాలలో పోటీలు ఉంటాయని, 7 నుంచి 10వ తరగతి లోపు విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనవచ్చన్నారు. వ్యాసరచనపోటీ తెలుగులో మాత్రమే రాయాల్సివుందన్నారు.

అధికారులను దూషించడం తగదు

దాసన్నపేట, జనవరి2: జిల్లాలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులను కొందరు ప్రజాప్రతినిధులు దూషించడం తగదని, దీన్ని ఖండిస్తున్నామని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జిల్లా పరిషత్ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ ఇంజినీరింగ్‌పై ఓఎమ్మెల్యే దుర్భాషలాడడం సమంజసం కాదన్నారు. ప్రజాప్రతినిధులు సంయమనం పాటించాలని కోరారు. ఉద్యోగులను ఇబ్బంది పెట్టకుండా పనులు చేయించుకోవాలని ముఖ్యమంత్రి పలు మార్లు చెప్పారని ఆయన గుర్తు చేశారు. ఇకపై ఇటువంటివి పునరావృత్తమైతే ఆందోళనకు దిగుతామన్నారు.



బయోమా భయమూ లేదు!

- ఆశ్రమ పాఠశాలల్లో అమలుకాని హాజరు నమోదు
- మూలకు చేరిన బయోమెట్రిక్ యంత్రాలు
- అధికారుల ఆదేశాలు బేఖాతర్

పార్వతీపురం, జనవరి 2: ప్రభుత్వం ప్రతీ ఆశ్రమ పాఠశాలలతో పాటు పోస్టుమెట్రిక్ వసతి గృహాల్లో బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేయాలని ఆదేశించినప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం ఆ పరిస్థితి కనిపించడం లేదు. ఒకటి రెండు ఆశ్రమ పాఠశాలలు మినహా మిగతాచోట్ల ఇది అమలు కావడం లేదు. ప్రభుత్వం సదుద్దేశంతో ఏర్పాటు చేసిన యంత్రాలు మూలకు చేరాయి. లక్షలాది నిధులు వృథాయే తప్ప లక్ష్యం నెరవేరడం లేదు.



ఐటీడీఏ పరిధిలోని ప్రతీ ఆశ్రమ పాఠశాలకు డేటా వైండ్ సహకారంతో బయోమెట్రిక్ హాజరు నమోదు చేసేందుకు పెద్ద ఎత్తున పరికరాలను ప్రభుత్వం సరఫరా చేసింది. ఈ యంత్రాలు పనిచేయకపోవడంతో అవి మరమ్మ తులకు గురయ్యాయి. దీనిని పరిశీలించిన అధికార యంత్రాంగం డేటావైండ్ స్థానంలో ఉన్న పాతయంత్రాల్లో జ్ఞానభూమి పోర్టర్ ద్వారా సేవలందించాలని నిర్ణయించారు. పాత యంత్రాల్లో డేటా వైండ్‌కు బదులు ఆండ్రాయిడ్‌లను అమర్చారు. ఐటీడీఏ పరిధిలో గల ఆశ్రమ పాఠశాలల్లో 149 బయోమెట్రిక్ మిషన్లు అమర్చారు. వాటిలో ఏ ఒక్క మిషన్ కూడా పనిచేయకపోవడంతో ఇటీవల కొత్తగా జ్ఞానభూమి పోర్టర్ ద్వారా కొత్త బయోమెట్రిక్ యంత్రాలు అందజేశారు. వీటిలో 80 వరకు సరఫరా చేశా రు. ఇవి కూడా సక్రమంగా పనిచేయడం లే దు. గుమ్మలక్ష్మీపురం, కురుపాం, సాలూరు, పాచిపెంట, ఇలా అనేక మండలాల్లో గల ఆశ్రమ పాఠశాలల్లో బయోమె ట్రిక్ ద్వారా హాజరు నమోదుకు సరఫరా చేసిన యంత్రాలు కొండెక్కుతున్నాయి.

నమోదు అంతంత మాత్రమే...

ఐటీడీఏ పరిధిలో గల గిరిజన విద్యాశాఖ పరిధిలో గల అత్యధిక ఆశ్రమ పాఠశాలల్లో మెనూ అమలు కావడం లేదన్న విమర్శలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. మెనూలో ఏ విధంగా అక్రమాలు చోటు చేసుకుంటున్నాయన్నది ఉన్నతా ధికారులకు కూడా తెలియని విషయం కాదు. ఈవిషయమై అనేక పర్యాయాలు పత్రి కల్లో కథనా లు వచ్చినప్పటికీ స్పందించేవారు కరువ య్యారు. దీంతో బయోమెట్రిక్ అమలు చేస్తూ కనీసం హాజరునైనా క్రమప ద్ధతిలో ఉంచే విధంగా చర్యలు తీసుకుందామని ఉన్నతాధికారు లు భావించి ఈ యంత్రాలు అందజేశారు. ఆశ్రమ పాఠశాలల నిర్వాహకులు ఇచ్చే హాజరే తుది హాజరుగా నమోదు చేయవలసిన పరిస్థితి ఉంది. గతంలో అనేక ఆశ్రమ పాఠశాలల్లో మెనూ అమలులో లోపాలు ఉన్నాయని ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వచ్చినప్పటికీ చర్యలు తీసుకున్న దాఖలాలు ఎక్కడా లేవు. దీంతో అనేక ఆశ్రమ పాఠశా లల నిర్వాహకులు చెప్పిందే వేదంగా మారింది. గిరిజన ప్రాంతా ల్లో ప్రతీ విద్యార్థికి పౌష్టికాహారం లోపం లేకుండా ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలల నిర్వాహకులకు పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేస్తున్నప్పటికీ ఫలితాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతా ధికారులు స్పందించి ఆశ్రమ పాఠశాలల్లో బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదుతో పాటు మెనూ అమలు కచ్చితంగా జరిగేలా చర్యలు తీసుకోవాల్సివుంది.



బయోమెట్రిక్ హాజరుకు నోచుకోని వసతి గృహ విద్యార్థులు

ఫిర్యాదులు వస్తున్నాయి



కొన్ని ప్రాంతాల్లో బయోమెట్రిక్ యంత్రాలు పనిచేయకపోవడంపై ఫిర్యాదులు వస్తున్నాయి. మెనూ అమలులో మాత్రం ఎటువంటి లోపాలు ఉండటం లేదు. ప్రతి ఆశ్రమ పాఠశాల నుంచి బయోమెట్రిక్ యంత్రాల ద్వారా హాజరు నమోదయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. యంత్రాలు మరమ్మతులకు గురవ్వడం వల్ల హాజరు నమోదులో కొన్ని ఇబ్బందులు ఎదుర వుతున్నాయి.

- వి.నారాయణుడు, డీడీ, ఐటీడీఏ, పార్వతీపురం

సవాళ్లను దీటుగా ఎదుర్కోండి

- కలెక్టర్ వివేక్‌యాదవ్
- బదిలీ ఏఎస్పీ అమిత్‌బర్డర్‌కు సన్మానం

విజయనగరం క్రైం, జనవరి2: విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను ఉద్యోగులు, అధికారులు దీటుగా ఎదుర్కొని ముందుకుసాగాలని కలెక్టర్ వివేక్‌యాదవ్ అన్నారు. పార్వతీపురం సబ్ డివిజన్ ఏఎస్పీగా పని చేసి విశాఖపట్నం జిల్లా పాడేరు ఏఎస్పీగా బదిలీ అయిన అమిత్ బర్డర్‌ను సోమవారం రాత్రి జిల్లా ఎస్పీ నివాసంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పార్వతీపురం ఏఎస్పీగా తక్కువ కాలం పని చేసినప్పటికీ తనకంటూ ఒక ప్రత్యేక ముద్రను అమిత్‌బర్డర్ సాధించారన్నారు. పాడేరు ఏఎస్పీగా మరింత సమర్థంగా పని చేయాల్సి ఉం టుందని చెప్పారు. ఎస్పీ పాలరాజు మాట్లాడుతూ పార్వతీపురం ఏఎస్పీగా అమిత్ బర్డర్ సమాజ సేవకుడని తెలిపారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో గిరిజన ప్రాంతాల్లో వైద్య శిబిరాలు, క్రీడా పోటీలు నిర్వహించి పోలీసులు, ప్రజల మధ్య సత్సంబంధాలు నెలకొల్పారని తెలిపారు. పార్వతీపురం పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారని చెప్పారు. ఐటీడీఏ పీవో లక్ష్మీశా మాట్లాడుతూ పోలీసులు గిరిజన ప్రాంతాల్లో మంచి మంచి కార్యక్రమాలు చేపడుతూ మన్ననలు పొందుతున్నారని తెలిపారు. గిరిజన పాఠశాలకు వెళ్లినపుడు విద్యార్థులకు ఏమవుతావని ప్రశ్నిస్తే పోలీసు అవుతానని చెబుతున్నారన్నారు. అనంతరం ఏఎస్పీ బర్డర్‌ను కలెక్టర్, ఎస్పీ, పీవో తదితరులు ఘనంగా సన్మానించారు. ఏఎస్పీ అమిత్‌బర్డర్ మాట్లాడుతూ అధికారుల సహకారంతోనే తాను ఇక్కడ మంచి కార్యక్రమాలు నిర్వహించగలిగానని చెప్పారు. కార్యక్రమంలో ఓఎస్‌డీ విక్రాంత్ పాటిల్, ఏఎస్పీలు ఎ.వి.రమణ, దీపికా పాటిల్, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



బదిలీ అయిన ఏఎస్పీ అమిత్‌బర్దార్‌కు పుష్పగుచ్ఛమిస్తున్న కలెక్టర్, ఎస్పీ, తదితరులు



మాట్లాడుతున్న ఎస్‌వో అప్పారావు

త్వరలో వసతి గృహాల నిర్మాణం

విజయనగరం రూరల్, జనవరి 2: మండలంలోని కొండకరకాం గ్రామం పరిధిలో ఉన్న ఆంధ్రాయూనివర్సిటీ క్యాంపస్‌లో త్వరలో విద్యార్థినీ విద్యార్థుల కోసం వసతి గృహాల నిర్మాణం చేయనున్నామని క్యాంపస్ ప్రత్యేక అధికారి చౌదరి అప్పారావు తెలిపారు. మంగళవారం యూనివర్శిటీ ఆవరణలో ఆయన విలేఖర్లతో మాట్లాడారు. ఏయూ క్యాంపస్‌లో వసతిగృహాల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని చెప్పారు. నిధుల విషయమై కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఎంపీల్యాడ్స్ కింద నిధులు మంజూరు చేస్తామని ఆయన చెప్పారన్నారు. క్యాంపస్ ఆవరణలో ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే మీసాల గీత నిధులు మంజూరు చేస్తామన్నారని తెలిపారు.

ఎన్‌ఎంసీ బిల్లు అప్రజాస్వామికం

- ఐఎంఎ అధ్యక్షుడు మృత్యుంజయరావు

రింగురోడ్డు,జనవరి2: కేంద్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్‌ఎంసీ)ని వ్యతికేరిస్తున్నామని ఐఎంఎ జిల్లా అధ్యక్షుడు డాక్టరు మృత్యుంజయరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఐఎంఎ ఫంక్షన్‌హాల్‌లో ఎన్‌ఎంసీ బిల్లుకు వ్యతిరేకంగా వైద్యులు నిరసన తెలియజేశారు. ఈసందర్భంగా మృత్యుంజయరావు మాట్లాడుతూ ఎన్‌ఎంసీ బిల్లు అప్రజాస్వామికం, ప్రజావ్యతిరేకమని చెప్పారు. వైద్యుల నుంచి ఎన్నుకోవాల్సిన ఎంసీఐను రద్దుచేసి, ఐఏఎస్ వారితో ఎన్‌ఎంసీ నియమించడం అన్యాయమని తెలిపారు. డాక్టరు వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ ఆయూష్ , హోమియో వాళ్లకు బ్రిడ్జి కోర్సుతో అల్లోపతి సేవలు అందించడం అవకాశాలు కల్పించడం దారుణమన్నారు. ఐఎంఏ మాజీ అధ్యక్షుడు డాక్టరు మంచు కుమారస్వామి మాట్లాడుతూ ఈ విధానం వల్ల ప్రైవేటు వైద్య కళాశాలలకు ఇష్టమైనట్లు వ్యవహరించడానికి అవకాశం ఇచ్చినట్లు అవుతుందన్నారు. వైద్యవిధానం సరైన పద్ధతుల్లో నియంత్రించడానికి యూనివర్సిటీలకు అవకాశం ఇవ్వకపోవడం దారుణమన్నారు. నియంత్రణ లేకపోవడంతో ప్రైవేటు వైద్య కళాశాలలకు ఇష్టానుసారంగా విద్యార్థుల వద్ద ఫీజులు వసూళ్లు చేసే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు వెంకటేశ్వరరావు, జేసీనాయుడు, త్రినాథ్, మధుకర్, రాజశేఖర్, శివరామ్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న వైద్యులు

What do you do to start the slide show

Computer Awareness

1. **Object Oriented Programming (OOP) is a _______philosophy:**
a) Network b) Design
c) Data Type d) None of These
2. **OOP uses a different set of programming languages than old procedural programming languages such as:**
a) C b) Pascal c) Both of Above
d) None of These
3. **One of the principal advantage of object oriented programming techniques over procedural programming techniques is that they enable programmers to create ______that do not need to be changed when a new type of object is added:**
a) Networks b) Modules
c) Data Slates d) None
4. **Which among the following definitions are correct:**
a) Object - Any entity that has state and behavior is known as an object.
b) Class - Collection of objects is called class. It is logical entity.
c) Inheritance -When one object acquires all the properties and behaviors of parent object its know as inheritance. It provides code re-usability and is used to achieve run time polymorphism.
d) All of the above
5. **Which one among the following is incorrect about 'class':**
a) A class is simply a representation of the type of object.
b) It is blueprint or plan or template that describes the details of an object.
c) A class is the blue print from which the individual objects are created. It is composed of three things - a name, attributes and operations d) None of These
6. **______provides a powerful and natural mechanism for organizing and structuring your software. It also explains how classes inherit state and behavior from their super classes and explains how to derive one class from another using the simple syntax provided by the java programming language:**
a) Object b) Inheritance
c) Class d) None of These
7. **An _____ is a contract between a class and the outside world. When a class implements an interface, it promises to provide the behavior published by that ______:**
a) Object b) Interface
c) Package d) None of These
8. **A ____ is a namespace for organizing classes and interfaces in a logical manner. Placing your code into ______ makes large software projects easier to manage. This section explains whythis is useful and introduces you to the Application Programming Interface (API) provided by the Java Platform:**
a) Inheritance b) Object
c) Package d) None of These
9. **SRP stands for:**
a) Server Responsibility Principle
b) Single Responsibility Principle
c) Standard Responsibility Principle
d) None of These
10. **OCP stands for:**
a) Open Closed Principle
b) Open Class Principle
c) Organized Closed Principle
d) None of These
11. **LSP stands for:**
a) Local Substitution Principle
b) Liskov Substitution Principle
c) Labeled Substitution Principle
d) None of These
12. **DIP stands for:**
a) Domain Inversion Principle
b) Diodic Inversion Principle
c) Dependency Inversion Principle
d) None of These
13. **ISP stands for:**
a) Interface Segregation Principle
b) Internet Segregation Principle
c) Informal Segregation Principle
d) None of These
14. **OOP was practiced in the:**
a) 1970s b) 1980s
c) 1960s d) None of These
15. **Classic OOP - Object Oriented programming can be traced back to a language called Simula, and in particular Simula 67, which was popular during the _____:**
a) 1930s b) 1960s
c) 1950s d) None of These
16. **Full form of DOS:**
a) Disk Operating System
b) Disk Operating Software



c) Digital Output System
d) None of These
17. **DOS file names are restricted to:**
a) 5 Characters
b) 6 Characters
c) 8 Characters
d) None of These
18. **OLE stands for:**
a) Operational Linking and Enabling
b) Object Linking and Enabling
c) Object Linking and Embedding
d) None of These
19. **Which shows the name of file:**
a) Title Bar b) Menu Bar
c) Standard Tool Bar
d) None of These
20. **Open, Print and Save display on:**
a) Menu Bar b) Standard Tool Bar
c) Title Bar d) None of These
21. **Font type, Font size, Bold, Underline, Bullets, Alignment display on:**
a) Menu Bar b) Formatting Tool Bar
c) Standard Tool Bar
d) None of These
22. **Presentations made on:**
a) MS Word b) MS Excel
c) MS Power Point
d) None of These
23. **Slides prepares in:**
a) MS Word b) MS Power Point
c) MS Excel d) None of These
24. **Full form of DBMS:**
a) Data Base Management System
b) Document Base Management System
c) Digital Base Management System
d) None of These
25. **RDBMS means:**
a) Relational Data Base Management System
b) Reliable Data Base Management System
c) Relational Document Base Management System d) None of These
26. **Full form of WWW:**
a) World Wire Web
b) World Wide Web
c) World Width Web
d) None of These
27. **Full form of IP:**
a) Internet Programming
b) Internet Protection
c) Internet Protocol
d) None of These
28. **PPP stands for:**
a) Point Power Protocol
b) Point to Point Protocol
c) Power Point Presentation
d) None of These
29. **URL is:**
a) Uniform Resource Locator
b) Universal Region Locator
c) Uninterrupted Resource Locator
d) None of These
30. **KVM stands for:**
a) Keyboard Verstality in Mouse
b) Keyboard, Video, Mouse
c) Keyboard, Video, Music
d) None of These
31. **SAN refers to:**
a) Storage Area Network
b) Sample Annual Numbers
c) Search Access Network
d) None of These
32. **Full form of COMPUTER is:**
a) Compulsory Operated Machine Privately Used for Technology Education and Research
b) Commonly Operated Machine Particularly Used for Technology Education and Research
c) Conveniently Operated Method Particularly Used for Technology Education and Research
d) None of These
33. **COBOL is:**
a) Common Business Oriented Language
b) Computer Basics in Other Language
c) Computer Business Oriented Language
d) None of These
34. **Ctrl + A is for:**
a) To Save b) To Select Whole Area
c) To Bold d) None of These
35. **Ctrl + S is for:**
a) To Italic b) To Redo
c) To Save d) None of These
36. **SIM means:**
a) Speed In Mobile
b) Special Identity Module
c) Subscriber Identity Module
d) None of These
37. **CPU is:**
a) Control Processing Unit
b) Computer Programming Unit
c) Central Processing Unit
d) None of These
38. **Cable TV network is example of:**
a) MAN b) LAN
c) VAN d) None of These
39. **RAM stands for:**
a) Read Access Memory
b) Random Access Memory
c) Rewritable Access Memory
d) None of These
40. **ROM stands for:**
a) Read Operating Memory
b) Random Oriented Memory
c) Read Only Memory
d) None of These
41. **Which device connects LAN to Internet :**
a) HTML b) Bridge
c) Router d) None of These
42. **Sending an E-mail is similar to:**
a) Drawing a Picture
b) Talking On the Phone
c) Writing a Letter
d) None of These
43. **What do you do to start the slide show:**
a) Click on Go
b) Click on Slide Show Icon
c) Turn on Transition d) None of These
44. **To print the power point presentation, press:**
a) Ctrl + K b) Ctrl + T
c) Ctrl + P d) None of These
45. **Shortcut key for Subscript is:**
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These
46. **Shortcut Key for Superscript is:**
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These
47. **Shortcut Key for insert hyperlink in document is:**
a) Ctrl + H b) Ctrl + K
c) Ctrl + L d) None of These
48. **We can detect spelling and grammar error by:**
a) Press Shift + F7 b) Press F7
c) Press Alt + F7 d) None of These
49. **Shortcut Key for font dialog box is:**
a) Ctrl + F b) Ctrl + G
c) Ctrl + D d) None of These
50. **Shortcut Key for Find and Replace dialog box is:**
a) Ctrl + H b) Ctrl + F
c) Both of Above d) None of These

- K.S.Padmavathi

Answers

1)b	11)b	21)b	31)a	41)c
2)c	12)c	22)c	32)b	42)c
3)b	13)a	23)b	33)a	43)b
4)d	14)b	24)a	34)b	44)c
5)e	15)b	25)a	35)c	45)a
6)b	16)a	26)b	36)c	46)c
7)b	17)c	27)c	37)c	47)b
8)c	18)c	28)b	38)a	48)b
9)b	19)a	29)a	39)b	49)c
10)a	20)b	30)b	40)c	50)a

అడ్మిషన్స్

నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్

ఫరీదాబాద్‌లోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ) పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్, స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీస్, పవర్ సిస్టమ్ ఆపరేషన్, ఎనర్జీ మార్కెట్ మేనేజ్‌మెంట్, రెన్యూవబుల్ ఎనర్జీ & గ్రిడ్ ఇంటర్‌ఫేస్ టెక్నాలజీస్.
అర్హత: బిఇ/బిటెక్
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 15
వెబ్‌సైట్: http://npti.in/default.aspx

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్


టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్(టిస్) బీఏ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత
వయోపరిమితి: 23 సంవత్సరాలు మించకూడదు
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
చివరి తేదీ: 2018 మార్చి 19
ప్రవేశపరీక్ష తేదీ: 2018 మే 5
వెబ్‌సైట్: http://admissions.tiss.edu

Describe Darwin's theory of evolution

Heredity


1. What is a gene?

A. Gene is the unit of inheritance. Gene is the part of a chromosome which controls the appearance of a set of hereditary characteristics



2. What is meant by analogous organs? Taking a suitable example, explain how they support the theory of Organic Evolution.

A. Analogous organs are those organs which I have different basic structural design and developmental origin but have similar appearance and perform similar functions.



Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common.
So, birds and bats are not closely related.

3. What is a sex chromosome?

A. Sex chromosome is a chromosome that operates in the sex-determining mechanism of a species. Many animals have two different types of sex chromosomes. For example, in human there is a large X chromosome and a much smaller Y chromosome.

4. Define 'evolution'. Describe Darwin's theory of evolution.

A. Evolution is the sequence of gradual changes which take place in the primitive organisms over millions of years and new species are produced. Since, the evolution is of the living organisms, so it is called 'Organic Evolution'.
Darwin's theory of Evolution: Charles Robert Darwin gave the theory of evolution in his famous book, 'The Origin of Species'. The theory of evolution proposed by Darwin is known as 'The Theory of Natural Selection'. It is also called 'Darwinism'.
According to Darwin's theory of evolution: There is natural variation within any population and some individuals have more favourable variations than others.
1.Population remains fairly constant even though all species produce a large number of off springs.
2. This is due to 'competition' or struggle for existence between same and different species.
3. The struggle for survival within population eliminates the unfit individuals and those with 'favourable variations' survive and pass on these variations to their progeny to continue. This is called natural selection.
4. The favourable variations are accumulated over a long time period leading to the origin of a new species.

5. 'The sex of the children is determined by what they inherit from their father and not their mother'. Justify.

A. It is because a child who inherits an X chromosome from her father will be a girl and one who inherits a Y chromosome from his father will be a boy. But all children inherit a X chromosome from their mother regardless of whether they are boys or girls.

6. Define variation in relation to a species. Why is variation beneficial to the species?



A. Variation refers to the differences in the characters or traits among the individuals of a species.
Variations are beneficial to the species because:
1. They enable the organisms to adapt themselves in changing environment.
2. Variations form the basis of heredity.
3. They form the raw materials for evolution and development of new species.

7. Describe briefly four ways in which individuals with a particular trait may increase in a population.

A. The four ways in which individuals with a particular trait may increase in a population are as follows:
1. Sexual reproduction results into variations.
2. The individuals with special traits survive the attack of their predators and multiply while the other will perish.
3. Genetic drift provides diversity without any adaptation.
4. Variations in the species may lead to increased survival of the individuals.

8. What are fossils? What do they tell us about the process of evolution?

A. The remains of dead plants and animals which were buried under the rocks millions of years ago are called fossils.
Fossils tell us about the process of evolution. The fossils of different organisms have some features similar to one species while some features are similar to the other species. In this way, they show the link between two species. They tell us that one species evolves from the other.

9. Distinguish between acquired and inherited traits by giving one example of each. Why are traits acquired during the lifetime of an individual not inherited?

A. Acquired trait is a particular characteristic that is developed during the lifetime of an individual. Such characteristics are not genetically controlled and cannot be passed on to the next generation. Example: Loss of weight due to starvation.
Inherited trait is the transmission of particular characteristics from parents to their off springs, generation to generation. Such traits are genetically determined characteristic that distinguishes a person. Example: Colour of skin.
The acquired traits cannot change the DNA of the germ cells. Therefore, the acquired traits cannot be inherited over generations during the lifetime of an individual.

10. The human beings who look so different from each other in terms of colour, size and looks are said to belong to the same species. Why? Justify your answer.

A. Human beings are said to belong to the same species because of the following reasons:
1. DNA studies.
2. Number of chromosome is same,
3. All have a common ancestor.
4. They interbreed among themselves to produce fertile young ones of their own kind.


11. Give one example each of characters that are inherited and the ones that are acquired in humans. Mention the difference between the inherited and the acquired characters.



A. Eye colour or hair colour of a person is an example of inherited character whereas, body weight is an example of acquired character.
The basic difference between inherited and acquired character is that inherited character is passed on from parent to offspring and acquired characters are acquired by an individual during his lifetime depending upon his lifestyle.

**12. Explain the mechanism of sex determination in humans. (Or)
With the help of a flow chart explain in brief how the sex of a newborn is genetically determined in human beings. Which of the two parents, the mother or the father, is responsible for determination of sex of a child?**

A. Mechanism of Sex Determination in Human Beings:
- In human beings, the sex of the individual is genetically determined.
- Sex determination is the process by which sex of a new born individual can be
- determined.
- Human beings have 1 unpaired sex chromosome. Sex chromosome of male is XY
- and of female is XX.
- Sex of a child depends on what happens at fertilization.
- Thus, father is responsible for the determination of the sex of a child.



13. With the help of suitable examples explain natural selection.

A. Let us assume that there exist a group of red beetles in some green bushes.
Due to variation during sexual reproduction one green beetle evolved among them.
This green beetle can pass the colour to its progeny which are green beetles.
Crows cannot see green beetles in green bushes and therefore, cannot eat them.
The progeny of green beetles are not eaten while the progeny of red beetles continued to be eaten. As a result there are more and more green beetles in the beetle population.
The progeny of green beetles increase due to natural selection which gives survival advantage.

10th Biology

14. How is the equal genetic contribution of male and female parents ensured in the progeny?

A. During sexual reproduction, a female gamete or egg cell fuses with a male gamete or sperm cell which are haploid to form zygote. Zygote is diploid which contains 23 chromosomes from mother and 23 from father. In this way, an equal genetic contribution of male and female parents is ensured in the progeny.

15. What evidence do we have for the origin of life from inanimate matter?

A. Stanley L. Miller and Harold C. Urey provided evidence regarding origin of life from inanimate matter. They assembled an atmosphere similar to that existed on early earth. The atmosphere had molecules like ammonia, methane and hydrogen sulphide, but no oxygen and kept over water at temperature just below 100^0C. Sparks were passed through the mixture of gases. At the end of a week, 15% carbon from methane had been converted to simple compounds of carbon like amino acids which make-up protein molecules. So, life arose afresh on earth.

16. Explain the terms: (i) Speciation (ii) Natural selection

A. (i) Speciation is the evolution of reproductive isolation among once interbreeding populations, i.e. the development of one or more species from an existing species.
(ii) Natural selection is the process, according to Darwin, which brings about the evolution of new species of animals and plants.

17. Explain with examples how the following are evidences in favour of evolution in organisms. (i) Homologous organs (ii) Analogous organs (iii) Fossils

A. (i) Forelimb of human and bird are homologous organs. They have same structural design and developmental origin but they have different functions and appearance. Homologous organs help us to understand that the organism has evolved from a common ancestor. The more common characteristics the two species have, the more closely they are related.
(ii) Analogous organs are those organs design and developmental origin but have similar appearance and perform similar functions.
Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.
(iii) Fossils and their study is useful in knowing about the species which are no longer alive. They provide evidence and missing links between two classes. They are helpful in forming a sequence of organisms in the pathway of evolution.
Thus, fossils have an importance in deciding evolutionary relationship.
Archaeopteryx is a fossil bird. It had feathers, fused bones and beak which are exclusively bird structures. It also had some features which are found in reptiles, e.g. teeth in jaw, claws on free fingers and a long tail. This fossil provides a clue that birds have evolved from reptiles.

- G.Sravana Chandra,
Senior Faculty

పరిసరాలు పరిశుభ్రతపై దృష్టి పెట్టండి

గరుగుబిల్లి, జనవరి 2: ప్రభుత్వ పాఠశాలల పరిధిలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా విద్యార్థులు దృష్టి సారించాలని ఉపాధ్యాయులు కోరారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పీవీ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ పాఠశాలలతో పాటు గ్రామాలు పరిశుభ్రంగా ఉంచేలా అవగాహన కల్పించారు.


స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఏకరూప దుస్తులు పంపిణీ

రాజ్యలక్ష్మీపురం (కొమరాడ), జనవరి 2: రాజ్యలక్ష్మీపురం పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఎంపీపీ ఎన్.ప్రియాంక ఏక రూప దుస్తులను అందించారు. పాఠశాల హెచ్‌ఎం ఉషా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులంతా ఒకే రకమైన దుస్తులు ధరిస్తే తారతమ్యాలు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.మధుసూదనరావు పాల్గొన్నారు.


ఏకరూప దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ ప్రియాంక

ఘర్షణల నడుమ జన్మభూమికి స్వాగతం

రావివలస (గరుగుబిల్లి), జనవరి 2: రావివలసలో ఘర్షణల నుడమ జన్మభూమి ప్రారంభమైంది. మండల నోడల్ అధికారి బి.పాండురంగ, తహసీల్దార్ సీహెచ్ రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో సభ ప్రారంభమయ్యింది. మరుగుదొడ్ల మంజూరులో అలసత్వంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలో ఎంపీటీసీ సభ్యులు కె.బాపూజీకి, గ్రామస్థుల నడుమ వాగ్వాదం చోటుచేసుకుంది. దీనిపై ఏపీవో టి.రామకృష్ణంనాయుడు స్పందిస్తూ గ్రామానికి సంబంధించిన వివరాలు వేరే ప్రాంతంలో నమోదయ్యాయని, వీటిని సవరించి మంజూరు చేయనున్నట్టు తెలిపారు. గ్రామ పరిధిలో 1,300 మందికి రుణమాఫీకి అర్హులుగా ప్రభుత్వం ప్రకటించిందని, అయితే కేవలం 160 మందికే మాఫీ జమ అయ్యిందని రైతులు ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. దీనిపై వ్యవసాయాధికారి జి.సునీల్‌కుమార్ మాట్లాడుతూ విడతలవారిగా పాలుగా మొత్తాలు జమ అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జి.ఉషాసరస్వతి, సర్పంచ్ ఎం.బలరాంనాయుడు, వైస్ ఎంపీపీ డి.ధనుంజయరావు, జడ్పీటీసీ సభ్యురాలు ఎ.జగదీశ్వరి, మండల అధికారులు డి.చిరంజీవి, ఎన్.నాగభూషణరావు, మాజీ ఎంపీపీ ఎం.పురుషోత్తంనాయుడు పాల్గొన్నారు.


జన్మభూమి కార్యక్రమంలో ఘర్షణకు దిగిన గ్రామస్థులు

జరడలో అధికారులకు చుక్కెదురు

జన్మభూమి గ్రామసభల్లో నిలదీత

జరడ (కురుపాం రూరల్), జనవరి 2: గత జన్మభూమిలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇంతవరకూ పరిష్కారానికి నోచుకోలేదని, కొత్తగా ఇంకా చెప్పేది ఏముందని అధికారులపై ప్రజలు విరుచుకపడ్డారు. తహసీల్దార్ సూర్యకళ ఆధ్వర్యంలో జరడ గ్రామసభలో గిరిజనులు పెద్దఎత్తున అధికారులపై ధ్వజమెత్తారు. కోటి రూపాయలు వెచ్చించి గత ప్రభుత్వం నిర్మించిన భవన సముదాయంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను మూసివేసి 130 గిరిజన పిల్లలకు అన్యాయం చేశారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామసభలో ఎమ్మెల్సీ విజయరామరాజు ఎత్తేసిన పాఠశాలను మళ్లీ ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని, కానీ నెరవేరలేదని ప్రజలు ఆరోపించారు. పంచాయతీ పరిధిలో 24 ఇళ్ల నిర్మాణ దశలో ఉన్నప్పటికీ ఒక్క రూపాయి కూడా బిల్లులు కాలేదని గృహస్థులు ఆరోపించారు. మంచినీటి పథకం మూలకు చేరినా పట్టించుకోలేదని, ఊట నీరు తాగి రోగాలబారిన పడుతున్నట్టు గిరిజనులు తెలిపారు. ఇలాగా గ్రామ ప్రజలు సమస్యలతో అధికారులను ఉక్కిరిబిక్కిరి చేశారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు మాట్లాడలేక వెనుదిరిగారు. కార్యక్రమంలో తహసీల్దార్ సూర్యకళ, సర్పంచ్ సంపన్ని, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు అంధవరపు కోటేశ్వరరావు, అధికారులు, అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.


జరడ సభలో మాట్లాడుతున్న తహసీల్దార్,అధికారులను నిలదీస్తున్న గ్రామస్థులు

టొంపలపాడులోనూ అదే సీను

మండల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో టొంపలపాడులో నిర్వహించిన గ్రామసభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అపరిష్కృత సమస్యలపై అధికారులను నిలదీశారు. ఇక్కడ కూడా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఎదురుగాలి తగిలింది.

పథకాలు సద్వినియోగం చేసుకోండి

కొమరాడ, జనవరి 2: పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ సభ్యురాలు ఎస్.పావని సూచించారు. మంగళవారం పరుశురాంపురంలో జన్మభూమిలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం వెలుగుశాఖ ద్వారా లబ్ధిదారులకు బీమా మంజూరు పత్రాలు, బ్యాంకు లింకేజీ నగదుకు సంబంధించి మంజూరు పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు జె.నారాయణస్వామి, ఈదుబిల్లి వెంకటకిశోర్, చంద్రమౌళి, విజయభారతితో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కాశీవిశ్వేశ్వరరావు అధ్యక్షత వహించారు. విక్రమపురంలో కార్యక్రమంలో సర్పంచ్ గైర్హాజరు కావడంపై ఉప సర్పంచ్ రామకృష్ణ, డీసీఎంఎస్ ఉపాధ్యక్షుడు కె.మల్లిబాబు ప్రత్యేకాధికారి సత్యనారాయణకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు బెవర రామారావు, బాల కృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్.మధుసూదనరావు, దేవకోటి వెంకటనాయు డు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ

గిరిజనాభ్యున్నతే ధ్యేయం

● ఎమ్మెల్సీ విజయరామరాజు

పి.ఆమిటి (గుమ్మలక్ష్మీపురం), జనవరి 2 : ప్రజల అభున్నతే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయ రామరాజు అన్నారు. మంగళవారం పి.ఆమిటి పంచాయతీలో జన్మభూమిలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వినతులు స్వీకరించి పింఛన్లు, రేషన్‌కార్డులు ఇవ్వనున్నట్టు తెలిపారు. కొంతమంది లబ్ధిదారులకు సరుకులు, రైతు రుణమాఫీ, పత్రాలు, రేషన్ కార్డులు అందించారు. లక్కగూడ, కొండవాడ పంచాయతీల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. వాల్మీకి, బోయ కులాలను ఎస్టీల్లో చేర్చవద్దని వినతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ భాస్కరరావు, ఎంపీపీ సాయమ్మ, తహసీల్దార్ రమణ పాల్గొన్నారు.


ఎ.ఆమిటిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ విజయరామరాజు

టీఎన్ వలసలో అగ్ని ప్రమాదం

▸▸ రూ. 1.50 లక్షల ఆస్థి నష్టం

టీఎన్ వలస (జియ్యమ్మవలస), జనవరి 2: తురకనాయుడువలస పంచాయతీ కేంద్రంలో మంగళవారం వేకువ జామున అగ్ని ప్రమాదంలో 4 పూరిళ్లు, 10 పశువుల శాలలు దగ్ధమయాయి. తహసీల్దార్ కేవీఎస్ భాస్కరరావు సంఘటన స్థలానికి వెళ్లి దర్యాప్తు చేయాలని ఆర్ఐ శివజగన్మోహ నరావును ఆదేశించారు. రూ. 1.50 లక్షలు ఆస్థి నష్టం సంభ వించిందని నిర్ధారించారు. జడ్పీటీసీ సభ్యురాలు డొంకాడమంగమ్మ, ఏఎంసీ మాజీ చైర్మన్ డొంకాడ రామకృష్ణ సంఘటన స్థలానికి వెళ్లి బాధితులను ఓదార్చారు.


సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్ఐ, జెడ్పీటీసీ

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

లఖనాపురం (గరుగుబిల్లి), జనవరి 2: గ్రామాల్లోని సమస్యలు పరిష్కారానికే జన్మభూమి నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో జి.పార్వతి అన్నారు. మంగళవారం లఖనాపురంలో జన్మభూమి నిర్వహించారు. సమావేశానికి సర్పంచ్ ఎం.అప్పలనరసమ్మ అధ్యక్షత వహించారు. అనంతరం గర్భిణిలకు సామూహిక సీమంతాలు, వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యురాలు ఎ.జగదీశ్వరి, వైస్ ఎంపీపీ డి. ధనుంజయరావు, ఎంపీటీసీ సభ్యురాలు పి.విజయ కొంతమందికి రేషన్ కార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మర్రాపు పురుషోత్తంనాయుడు, ఎంబీ విజయవాంకుశం, కార్యక్రమంలో అధికారులు కె.రాహుల్, పి.శ్రీనివాసరావు, ఏపీఎం భారతి పాల్గొన్నారు.


రేషన్ కార్డులు అందిస్తున్న దృశ్యం

సావిత్రిబాయి పూలే జయంతి

వేపాడ, జనవరి 2:: ఆతవలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్టు నవ్యాంధ్ర బహుజన నాయకుడు ఆతవ ఉదయభాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి బహుజనులు హాజరుకావాలన్నారు.

సంక్షిప్తం


పవర్ ట్రిల్లర్ పంపిణీ చేస్తున్న దృశ్యం

సమస్యలు చెప్పండి

కన్నపుదొరవలస (జియ్యమ్మ వలస), జనవరి 2: సమస్యల పరిష్కారానికే జన్మభూమి నిర్వహిస్తున్నట్టు మాజీ ఎమ్మెల్యే వీటీ జనార్దన్ థాట్రాజ్ అన్నారు. మంగళవారం కన్నపుదొరవలస కార్యక్రమంలో పాల్గొన్నారు. సోలార్ పంపు సెట్లు రాలేదని రైతులు తెలిపారు. 15 రోజుల్లో వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రత్యేకాధికారి సాల్మాన్‌రాజు, తహసీల్దార్ కేవీఎస్ భాస్కరరావు పాల్గొన్నారు.

ఇదిలాఉండగా చింతబెలగాం పంచాయతీలో జన్మభూమి కార్యక్రమంలో అర్హులైన రైతురలకు ఎంపీపీ దత్తి కామేశ్వరి, జడ్పీటీసీ సభ్యురాలు డొంకాడ మంగమ్మలు పవర్ ట్రిల్లర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్‌డీ శ్యామ్ సుందర్, ఏవో శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.


గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎంపీపీ

పరజపాడు జన్మభూమిలో రభస

పరజపాడు (జియ్యమ్మవలస), జనవరి 2: గ్రావెల్ రహదారులు మంజూరులో వివక్ష చూపుతున్నారని పరజపాడు ప్రజలు అధికారులను నిలదీశారు. జన్మభూమిలో భాగంగా మంగళవారం పరజపాడు పంచాయతీ సర్పంచ్ ఉడమల లక్ష్మమ్మ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహిస్తున్న సమయంలో రహదారులు ఎందుకు మంజూరు చేయడం లేదని తీవ్రస్థాయిలో నిలదీశారు. దీనికి ఎంపీపీ దత్తి కామేశ్వరి సమాధానమిస్తూ పంచాయతీ తీర్మానం చేసి సర్పంచ్ ఇవ్వాలని కోరారు. తరువాత వారి మధ్య వివాదం తాత్కాలికంగా ఆగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల సంస్థ మాజీ చైర్మన్ దత్తి లక్ష్మణరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ డొంకాడ మంగమ్మ, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల ఆవశ్యకత తెలపండి

గరుగుబిల్లి, జనవరి 2: విద్యార్థులు తల్లిదండ్రులకు మరుగుదొడ్ల ఆవశ్యకతను తెలియజేయాలని ఎంపీడీవో ఎన్.నాగభూషణరావు అన్నారు. మంగళవారం ఎమ్మార్సీ భవన ప్రాంగణంలో పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే గ్రామస్థాయిలో పోటీలు నిర్వహించామన్నారు. డ్రాయింగ్, ముగ్గులుపోటీలు, వ్యాస రచన పోటీల్లో గొట్టివలస, ఉల్లిభద్ర, గరుగుబిల్లి, పెద్దూరు, హిక్కింవలస పాఠశాలల విద్యార్థులు అధికంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.రవికుమార్, ఎం.శ్రీనివారావు, ఎ.శంకరరావు, సీఆర్‌పీలు బోను రామకృష్ణ పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 5, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇల్లు, స్థలం మార్పు విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. కుటుంబ వ్యవహారాలు ఊరటనిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కీలక సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ, బోధన, పర్యాటక రంగాల వారికి శుభప్రదం. వాహన సౌకర్యం కలుగుతుంది. విద్యార్థులు పట్టుదలతో కృషి చేసి లక్ష్యాలు సాధిస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. వాయిదా పద్ధతులపై విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో విజయం సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి. వేడుకలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. లక్ష్య సాధనలో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఖర్చులు అధికం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): చేపట్టిన పనులను సమీక్షించుకుంటారు. గత అనుభవంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. డైటింగ్, యోగధ్యానాలపై దృష్టి పెడతారు. సహోద్యోగులకు సంబంధించిన రహస్య సమాచారం అందుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): చిన్నారులు, ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పొదుపు పథకాల నుంచి మంచి ప్రతిఫలం అందుకుంటారు. స్నేహానుబంధాలు వికసిస్తాయి. ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బదిలీలు, మార్పులకు అనుకూల సమయం. పెద్దల సహకారంతో వృత్తి వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. గౌరవ పదవులు అందుకుంటారు. ప్రభుత్వ సంస్థలు, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. కళలు, సాహిత్యం, ప్రణాళికలు, టూరిజం రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. డ్రైవింగ్‌లో జాగ్రత్తలు అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. మ్యూచువల్ ఫండ్స్ లావాదేవీలు లాభిస్తాయి. భీమా, గ్రాట్యుటీ, పెన్షన్ వ్యవహారాలకు అనుకూలం. రుణప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు. విందుల్లో ఖర్చులు అధికం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): జనసంబంధాలు విస్తరిస్తాయి. పందాలు, పోటీలపై దృష్టి పెడతారు. భాగస్వామి విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. న్యాయ, రక్షణ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఖర్చులు అధికం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పనివారి నియామకానికి అనుకూలం. వృత్తి, వ్యాపార విషయాలను సమీక్షించుకుంటారు. ఆహార నియమాలు పాటిస్తారు. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలపై దృష్టి పెడతారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్య, క్రీడలు, బ్యాంకుల రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్పం నెరవేరుతుంది. ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

వణికిన.. ముక్కాం

ధ్వంసమైంది. ఎప్పుడూ ఇంతటి తీవ్రస్థాయిలో కెరటాలు చూడలేదని మత్స్యకారులు చెబుతున్నారు. సోమవారం రాత్రంతా వారు నిద్రలేకుండా బిక్కుబిక్కుమంటూ గడిపారు. హుద్‌హుద్ తుఫాన్‌ను జ్ఞప్తికి తెచ్చేలా వాతావరణం మారడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని నెట్టుకొచ్చారు. సంద్రం సుమారు 50 మీటర్లు ముందుకు వచ్చింది. అప్పుడప్పుడు కెరటాలు ఉధృతంగా వస్తూ ఇళ్ల వరకూ చేరుతుండడం అక్కడ పరిపాటే. ఈసారి మాత్రం మూడు రోజులుగా కెరటాలు ఉధృతంగా వస్తూ తీరాన్ని తాకుతున్నాయి. సోమవారం రాత్రి నుంచి మంగళవారం వేకువజాము వరకు కెరటాలు ఉవ్వెత్తున ఎగిశాయి. వీటి తాకిడికి సీసీ రహదారి కింద మట్టి కొట్టుకుపోయింది. ఆ రహదారిపై నడిచేందుకు స్థానికులు భయపడుతున్నారు. 2002లో నిర్మించిన రాతి రక్షణ గోడ సైతం కెరటాల ఉధృతికి శిథిలమైంది. రహదారి పక్కనే ఉన్న గృహాల వారు భయం గుప్పిట్లో ఉన్నారు. సీసీ రహదారి సమీపంలో ఉన్న మూడు విద్యుత్ స్తంభాలు కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నాయి. సముద్రం ఎప్పుడూ లేని విధంగా సుమారు 50 మీటర్లు ముందుకొచ్చింది. వేరొక చోటుకు వెళ్లాలంటే నీడ లేదని, ఇక్కడ భయంభయంగా గడుపుతున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కెరటాలను తట్టుకొనేలా గ్రామం, సముద్రానికి మధ్య గట్టి కాంక్రీటుతో రక్షణ గోడ



నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. గ్రామం సముద్రానికి దగ్గరలో ఉండడంతో నిరంతరం కుచించుకుపోతూ ఉంది. ముక్కాం పరిస్థితిని చూస్తున్న మిగతా తీర గ్రామాల ప్రజల్లో కూడా భయం నెలకొంది.

రక్షణ గోడ నిర్మించాలి

కెరటాల కారణంగా గ్రామానికి పూర్తి నష్టం జరగకముందే తీరం వెంబడి ధృడపైన కాంక్రీట్ రక్షణ గోడ నిర్మించాలి. ఇక్కడ 2002లో రాతితో నిర్మించిన గోడ కెరటాల ఉధృతికి కొట్టుకుపోతోంది. అధికారులు తక్షణమే స్పందించకపోతే తీవ్రమైన నష్టం జరిగే అవకాశం ఉంది.

బడెనాయుడు, ఎంఎంసీ డైరెక్టర్, ముక్కాం.

సముద్రంలో కలిసిపోకుండా చూడాలి

సముద్రం కెరటాల ఉధృతి కారణంగా నిరంతరం గ్రామం కోతకు గురవుతూనే ఉంది. ఈ స్థాయిలో ఎప్పుడూ జరగలేదు. ప్రస్తుతం సముద్రం ఉధృతంగా ముందుకు వచ్చి గ్రామం కోతకు గురవుతుండడంతో భయంగా ఉంది.

వాసపల్లిఎర్రమ్మ మత్స్యకార మహిళ.

ఎప్పుడూ చూడలేదు

అమావాస్య, పౌర్ణిమ రోజుల్లో కెరటాలు తీవ్రంగా రావడం చూస్తుంటాం. గతంలో ఎప్పుడూ ఇంత ఉధృతంగా రహదారి కోతకు గురికాలేదు. మున్ముందు ఏం జరుగుతుందోనని భయంగా ఉంది.

వాసపల్లి ఎల్లయ్య, ముక్కాం.

సంక్షేమానికే ప్రాధాన్యం

మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి రూ.200 ఉన్న పింఛన్ రూ.1000కు పెంచిన విషయాన్ని గుర్తుచేశారు. మరెన్నో పథకాలను ప్రభుత్వం ప్రవేశపెడుతోందన్నారు. జన్మభూమిలో ప్రజల నుంచి వచ్చే వినతుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. జిల్లాలో ప్రతీ నియోజక వర్గానికీ రెండువేల కొత్త పింఛన్లు మంజూరు కానున్నాయని, వాటిని ఉగాది నుంచి మంజూరు చేసే అవకాశం ఉందన్నారు. కలెక్టర్ వివేక్‌యాదవ్ మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రతీ నెలా క్రమం తప్పకుండా జన్మభూమి పోర్టల్ ద్వారా స్కాలర్‌షిప్ మొత్తాలు అందేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులకు వారానికోసారి మాంసాహార భోజనం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈనెల 11న ప్రభుత్వ పథకాలను పంపిణీ చేసేందుకు రుణమేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాకు కొత్తగా 5000 రేషన్ కార్డులు మంజూరయ్యాయని, ఇప్పటికే 3000 కార్డులు ముద్రణ కూడా పూర్తయిందన్నారు. జడ్పీ ఛైర్‌పర్సన్ స్వాతీరాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళా పక్షపాతి అని, రాష్ట్రంలో ప్రతి మహిళా తలెత్తుకుని జీవించాలన్నాదే సీఎం ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మీసాల గీత, మున్సిపల్ ఛైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, శాసనమండలి సభ్యులు గాదె శ్రీనివాసులు నాయుడు, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, జేసీ నాగేశ్వరరావు, అర్‌డీవో జె.మురళీ, డీఎంహెచ్‌ఓ పద్మజ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ వివేక్‌యాదవ్

ఇవేం స్కూళ్లు!

చేసే మౌలిక సదుపాయాలపై కనీసం పర్యవేక్షణ లేకుండాపోయింది. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ విద్యార్థులను కంటికి రెప్పలా చూస్తుండగా వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలు మొక్కుబడి చొరవ చూపుతున్నాయి. మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో లేకపోయినా విద్యాశాఖాధికారులు పట్టించుకోవడం లేదు. విద్య అభ్యసించే ప్రతి విద్యార్థి పట్ల విద్యాశాఖాధికారులు దృష్టి కేంద్రీకరించాల్సి ఉంది. జిల్లాలో మాత్రం ఆ పరిస్థితి లేకుండాపోయింది. ఎంతమంది పిల్లలు వసతి గృహాల్లో ఉంటున్నారు? వీరికి యాజమాన్యాలు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు ఏమిటి? అన్నది పర్యవేక్షించవలసిన బాధ్యత విద్యాశాఖాధికారులపై ఉన్నా ఆ దిశగా చర్యలు లేకుండా పోయాయి. విద్యాశాఖాధికారుల పర్యవేక్షణ లోపం వల్ల విద్యార్థులకు కష్టాలు తప్పడం లేదు. జిల్లాలో అనేక పాఠశాలల్లో మౌలిక వసతులను ప్రైవేటు యాజమాన్యలు కల్పించకపోయినా విద్యాశాఖా.దికారులు మౌనం వహిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల నుంచి విద్యాశాఖాధికారులకు ముడుపులు అందుతున్నాయన్నది ప్రధాన ఆరోపణ. కాగా నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పార్వతీపురంలోని ఓ పాఠశాలలో చదువుతున్న వందలాది మంది పిల్లలకు కళ్లలో మంటలు పట్టాయి. ఈ సమస్యపై యాజమాన్యం వెంటనే చొరవ తీసుకోలేదు. పిల్లలంతా కలసి విలేకరుల ఎదుట గోడు వినిపించారు. ఆ తర్వాత అధికారులు రావడంతో యాజమాన్యంలో చలనం వచ్చింది. ఇదే నిర్లక్ష్యం చాలా ప్రైవేటు పాఠశాలల్లో కనిపిస్తోంది. సంఘటన జరిగిన పాఠశాలనే కాకుండా ప్రైవేటు పాఠశాలలన్నింటినీ తనిఖీలు నిర్వహిస్తే లోపాలు బట్టబయలవుతాయి.

తగవు తీర్చబోతే...

జామ మొక్కలు నరికేశాడు. ఇంతలో అదే కుటుంబానికి చెందిన రామారావు చిన్నాన్న కొడుకు సబుకు శ్రీను అక్కడికి చేరుకుని రామారావును వారించే ప్రయత్నం చేశాడు. వినకపోగా శ్రీనుపై దాడిచేసి కొట్టాడు. దీంతో కోపం తెచ్చుకున్న శ్రీను ఒక్కసారిగా రామారావును నెట్టాడు. తాగిన మైకంలో ఉన్న రామారావు సిమెంట్ రోడ్డుపై పడడంతో తలకు గాయమైంది. వెంటనే చీపురుపల్లి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో రామారావు కన్నుమూశాడు. డీఎస్పీ ఏవీ రమణ, సీఐ లక్ష్మణరావు, నెల్లిమర్ల ఎస్‌ఐ ఉపేంద్ర, గుర్ల పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. కేసు నమోదు చేసి నిందితుడుగా భావిస్తున్న శ్రీనును అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం చీపురుపల్లి ఆసుపత్రికి తరలించారు. కాగా భార్యా భర్తలు, అక్క తగవును చల్లార్చడానికి వెళ్లిన శ్రీను కేసులో ఇరుక్కున్నాడు.

అనాథలైన చిన్నారులు

రామారావుకు చినబంటుపల్లి గ్రామానికి చెందిన సింహచలంతో 15 ఏళ్ల కిందట వివాహమైంది. వీరికి పార్వతీ (14), వెంకటరమణ(11) రాంబాబు(9) ముగ్గురు పిల్లలున్నారు. తండ్రి మృతిచెందడంతో పిల్లలు అనాథలయ్యారు.

రామారావుపై గతంలోనూ కేసులు

మృతుడు రామారావు పదేళ్ల జైలు శిక్ష అనుభవించాడు. పున్నపురెడ్డిపేట వద్ద జరిగిన హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. విజయవాడలో కూలి పనులు చేస్తూ, అక్కడ కూడా పలు చోరీ కేసుల్లో ఉన్నట్లు తెలిసింది. అక్కడ నుంచి ఈ మధ్యే ఇక్కడకు వచ్చాడు. ఇంట్లో భార్య, పిల్లలు, అక్కతో నిత్యం మద్యం తాగి తగాదాలు పడేవాడని స్థానికులు చెబుతున్నారు. డీఎస్పీ ఏవీ రమణ, సీఐ లక్ష్మణరావు, నెల్లిమర్ల ఎస్‌ఐ ఉపేంద్ర సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. పూర్వపరాలను సేకరించారు. నిందితుడిగా భావిస్తున్న శ్రీనును అదుపులోకి తీసుకున్నారు. రామారావు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం చీపురుపల్లి ఆసుపత్రికి తరలించారు.



విచారంలో రామారావు భార్య, పిల్లలు


5న జిల్లాకు సీఎం

జిల్లాల్లోనూ జన్మభూమి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈసారి పార్వతీపురం డివిజన్‌లో జరిగే ఈ కార్యక్రమం ద్వారా అనేక దీర్ఘకాలిక ప్రజా సమస్యలకు పరిష్కారం కలుగుతుందని భావిస్తున్నారు. అలాగే మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు వీలుగా ముఖ్యమంత్రి హామీలు పొందేందుకు అవకాశం ఉంటుందని ప్రజలు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి పర్యటనపై ముందస్తు సమావేశం నిర్వహించేందుకు అధికారులు నిర్ణయించారు. బొబ్బిలిలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జరిగే ఈ సమావేశానికి జిల్లా అధికారులంతా హాజరు కానున్నారు.

చికెన్ ధరలు

	బాయిలర్	వెన్‌కాబ్
రిటైల్‌ధర	98	87
స్కిన్	166	143
స్కిన్‌లెస్	176	168

మీరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళితే అక్కడ ఓ రోబో మీ కంప్లయింట్‌ను స్వీకరించవచ్చు. షాపింగ్ మాల్‌కు వెళితే అక్కడ కూడా మీకు రోబో పోలీస్ ఎదురుకావచ్చు. ఎలా అంటారా? హైదరాబాద్‌కు చెందిన హెచ్-బోట్స్ అనే స్టార్టప్ సంస్థ రోబో పోలీస్‌ను రూపొందించింది. త్వరలోనే ఈ రోబో పోలీస్ విధుల్లో చేరే అవకాశం ఉంది.



రోబో స్పెషల్ పోలీస్

ఇప్పటి వరకు రోబోలను సినిమాల్లోనే చూశాం. ఇంట్లో పనులు చేసి పెట్టే రోబోలు విదేశాల్లో ఉన్నట్లుగా విన్నాం. కానీ ఒక రోబో పోలీస్ విధులు నిర్వర్తించడం, పబ్లిక్‌కు సహాయపడటం ఇదే మొదటిసారి. అందులోనూ ఈ రోబో తయారయింది హైదరాబాద్‌లోనే. 'హెచ్-బోట్స్' అనే స్టార్టప్ సంస్థ ఈ రోబో పోలీస్‌ను తయారు చేసింది. ఈ రోబో పోలీస్ లా అండ్ ఆర్డర్ మాత్రమే కాదు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తుంది. ఇండియన్ పీనల్ కోడ్(ఐపీసీ) సెక్షన్లన్నీ ఈ రోబోకు తెలుసు. నైలాన్ ప్లాస్టిక్‌తో తయారుచేసిన ఈ రోబోలో ఇంకా ప్రత్యేకతలు చాలా ఉన్నాయి. మల్టీ టచ్ స్క్రీన్, అల్ట్రాసోనిక్, ప్రాక్సిమిటీ, టెంపరేచర్ సెన్సర్లున్నాయి. 24 గంటలు పనిచేసే సామర్థ్యం ఈ రోబో సొంతం. అనుమానితులను గుర్తించడం, మెటల్స్‌ను గుర్తించడం చేస్తుంది. ప్రస్తుతానికి ఇంగ్లీష్ భాషను మాత్రమే గుర్తిస్తుంది. త్వరలోనే తెలుగు, హిందీ భాషలు కూడా గుర్తించేలా చేస్తామని కంపెనీ ప్రతినిధులు అంటున్నారు.

ఎక్కడైనా విధులకు సై!

ఈ రోబో తనకు తానుగా కదులుతుంది. ప్రజలను గుర్తిస్తుంది. ఫిర్యాదులను స్వీకరిస్తుంది. బాంబులను గుర్తిస్తుంది. ప్రజలు వేసే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంది. ఇన్‌బిల్ట్‌గా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను కలిగి ఉంటుందీ రోబో. మాల్స్, రైల్వే స్టేషన్లు, స్ట్రీట్స్, ఎయిర్‌పోర్టుల్లో... ఈ రోబో పోలీస్ అవసరం ఎక్కువగా ఉంటుంది. ఇది అత్యవసర సమయాల్లో పోలీస్ సైరన్ కూడా చేస్తుంది. ఆటోమెటిక్ ఛార్జింగ్ డాక్ స్టేషన్‌ను కలిగి ఉంటుంది. ఇండోర్, అవుట్‌డోర్‌లలో ఎక్కడైనా రోబో సమర్థంగా విధులు నిర్వరిస్తుంది. 'షి'టీమ్స్‌కు సహాయపడుతుంది. రోబోకు కెమెరాలుంటాయి. కావాలనుకున్నప్పుడు లైవ్ వీడియో స్ట్రీమ్‌గా మార్చుకుని చుట్టుపక్కల పరిస్థితులను గమనించవచ్చు. ఆరు భాషల్లో మాట్లాడే సామర్థ్యం ఉంది. ఇంగ్లీష్ ఇన్‌బిల్ట్‌గా ఉంటుంది. ప్రాంతీయ భాషలు టెస్టింగ్ దశలో ఉన్నాయి. ముందుగా హైదరాబాద్‌లో ఈ రోబో పోలీస్‌ను ప్రవేశపెడతారు. తరువాత దేశంలోని అన్ని నగరాల్లో ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నారు.

రోబో ఎత్తు : 5 అడుగుల 4 అంగుళాలు
బరువు : 43 కేజీలు





పద్యం


చిత్త శుద్ధి కలిగి చేసిన పుణ్యంబు
కొంచెమైన నదియు కొదువ కాదు
విత్తనంబు మఱ్ఱివృక్షంబునకు నెంత
విశ్వదాభిరామ వినురవేమ

భావం : మనసు పెట్టి చేస్తే ఏ చిన్న పనైనా సత్ఫలితాలనిస్తుంది. మనసు దానిమీద లేకపోతే అది ఫలించదు. మఱ్ఱిచెట్టు విత్తనము ఎంతో చిన్నది అయినా ఎంతో పెద్ద చెట్టయి విస్తరిస్తుంది. కాబట్టి ఏ పనైనా మనసారా చేయమని భావము.


నోరు తిరుగుతోందా?

If two witches would watch two watches, which witch would watch which watch?

చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. నార్అథ్మ ▶ ....
2. ర్నాకేదాథ్ ▶ ....
3. నాద్రీథ్బ ▶ ....
4. అథ్మనార్ ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. gyoa ▶ ....
2. utsolion ▶ ....
3. blpromes ▶ ....
4. eexircse ▶ ....

జవాబులు

పొడుపు కథలు : దీపం,
జంతర్‌మంతర్:
1. అమర్‌నాథ్ 2. కేదార్‌నాథ్
3. బద్రీనాథ్ 4. అమర్‌నాథ్
జంబ్లింగ్‌వర్డ్స్
1. yoga 2. solution
3. problems 4. exercise

పొడుపు కథ

ఇల్లంతా వెలుగు,
బల్లకింద చీకటి

మంచి మాట

మానసిక ప్రశాంతత ఉంటే అన్ని సంపదలూ ఉన్నట్టే!

మీకు తెలుసా?

1) శరీరంలో అతి చిన్న ఎముక చెవిలో ఉంటుంది.
2) మనిషి పాదంలో 26 ఎముకలుంటాయి.

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.ఎలుగుబంటి
2.BEAR
3. भालू



ఈ చిత్రంలో గల 5 తేడాలను కనుక్కోండి



చతికిలపడిన ఆంధ్రా



బౌలింగ్ చేస్తున్న గుజరాత్ బౌలర్

» మొదటి ఇన్నింగ్స్‌లో 201కి ఆలౌట్ » తడబడుతున్న గుజరాత్ » రసవత్తరంగా మ్యాచ్

విజయనగరం స్పోర్ట్సు, జనవరి 2: కూచ్ బిహార్ ట్రోఫీలో భాగంగా డెంకాడ మండలం చింతలవల గ్రామంలో డాక్టర్ పీవీజీ రాజు ఏసీఏ క్రికెట్ మైదానంలో మంగళవారం ఉదయం 9.30 గంటలకు ఆంధ్రా గుజరాత్ జట్ల మధ్య అండర్-19 మ్యాచ్ ప్రారంభమైంది. మొదటి రోజు మ్యాచ్ రసవత్తరంగా సాగింది. ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆంధ్రా జట్టు 55.3 ఓవర్లకు 201 పరుగులు చేసి. ఆలౌట్ అయింది. వంశీకృష్ణ 141 బాల్స్ ఎదుర్కొని 95 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన గుజరాత్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 32 ఓవర్లకు 71 పరుగులు చేసి, 4 వికెట్లు కోల్పోయింది. బుధవారం కూడా మ్యాచ్ యథావిధిగా ప్రారం భమవుతుందని డాక్టర్ పీవీజీ రాజు ఏసీఏ స్పోర్ట్సు కాంప్లెక్స్ అధికార ప్రతినిధి జె.త్రినాథరెడ్డి తెలిపారు. మ్యాచ్‌ను ఆంధ్రా క్రికెట్ అసోషియేషన్ వైస్ ప్రెసిడెంట్ పీవీ దేవవర్మ, మాజీ బౌలర్ వెంకటేష్ ప్రసాద్ వీక్షించగా, ఆంధ్రా క్రికెట్ అసోసి యేషన్ నార్త్‌జోన్ కార్యదర్శి సీవీ సన్యాసి రాజు, జిల్లా కార్యదర్శి ఎం.వాసు దేవరాజు పర్యవేక్షించారు.



వంశీకృష్ణ (95 పరుగులు)



బ్యాటింగ్ చేస్తున్న ఆంధ్రా బ్యాట్స్‌మెన్



మ్యాచ్‌ను వీక్షిస్తున్న వెంకటేష్ ప్రసాద్,



వికెట్ తీసిన ఆనందంలో గుజరాత్ ఆటగాళ్లు

ఓవరాల్ చాంపియన్‌గా 'మిమ్స్'

నెల్లిమర్ల, జనవరి 2: కృష్ణా జిల్లా గుడివాడలో డాక్టర్ గురురాజు హోమియోపతి ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహించిన అంతర వైద్య కళాశాలల క్రీడా పోటీల్లో నెల్లిమర్ల మిమ్స్ కళాశాల క్రీడాకారులు సత్తాచాటారు. ఓవరాల్ చాంపియన్‌గా నిలిచారు. మహిళల వాలీబాల్ విభాగంలో, త్రోబాల్‌లో ప్రథమ స్థానాలు సాధించారు. బాడ్మింటన్‌లో, పురుషల క్రికెట్‌లో విభాగంలో ద్వితీయ స్థానాల్లో నిలిచారు. విద్యార్థిని ప్రియాంక లాంగ్ జంప్, 100 మీటర్లు, 200 మీటర్లు ప్రథమ స్థానాలు సాధించింది. డిస్కస్ త్రోలో యశస్వి ద్వితీయ స్థానం, 400 రిలే పరుగులో తృతీయ స్థానంలో నిలిచింది. పురుషుల డిస్కస్‌త్రో విభాగంలో లోకేష్, షాట్‌పుట్‌లో ద్వితీయ స్థానాలు, 100, 200 మీటర్లు పరుగు, లాంగ్‌జంప్ రవి తేజ ద్వితీయ స్థానం సాధించారు. అలాగే పురుషులు, మహిళలు విభాగంలో టేబుల్ టెన్నిస్‌లో ద్వితీయ స్థానాలు సాధించారు. షాట్‌పుట్‌లో సాహిత్య ప్రథమ స్థానంలో నిలిచింది. వీరిని మంగళవారం మిమ్స్ కళాశాల చైర్మన్ అల్లూరు మూర్తిరాజు, సుదర్శన్ బాబు, మేనేజింగ్ ట్రస్టు సభ్యులు అల్లూరి సత్యనారాయణరాజు, డీన్ డాక్టర్ టీఏవీ నారాయణరాజు, కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకుమార్, హోమియో డైరెక్టర్ డాక్టర్ నరసింహారావు తదితరులు అభినందించారు.



విజేతలతో కళాశాల అధ్యాపక సిబ్బంది

ఘనంగా పెదపోలమాంబ అంపకోత్సవం

మక్కువ, జనవరి 2: శంబర పోలమాంబ అమ్మవారి జాతర ఈనెల 22, 23, 24 తేదీల్లో నిర్వహించనున్న నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు పెదపోలమాంబ అమ్మవారి చదునుగుడిలో అంపకోత్సవం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ వసంతల భాస్కరరావు, మాజీ చైర్మన్‌లు పూడి దాలినాయుడు, గంజి కాశీనాయుడు తదితరులు మేళతాళాలతో అమ్మవారిని చదును గుడి నుంచి గిరడ వారింటికి తీసుకువెళ్లారు. అక్కడి నుంచి గ్రామ కరణం ఇంటికి తీసుకువెళ్లారు. అనంతరం అమ్మవారు మేళతాళాల మధ్య గ్రామంలో తిరువీధి నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు పసుపు, కుంకుమలతో పూజలు చేశారు.



అమ్మవారి ఘటాలు ఊరేగిస్తున్న భక్తులు

మహిళల రక్షణకు ప్రత్యేక ప్రణాళిక

» ఏఎస్పీ దీపిక ఎం పాటిల్

పార్వతీపురం / టౌన్, జనవరి 2: మహిళల రక్షణకు ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నట్టు పార్వతీపురం ఏఎస్పీ దీపిక ఎం పాటిల్ తెలిపారు. మంగళవారం ఏఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఆమె విలేఖరులతో మాట్లాడారు. ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ముఖ్యమైనదని, ప్రణాళికాబద్ధంగా రోడ్డు ప్రమాదాలతో పాటు పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల కాలంలో మద్యం సేవించి వాహనాలు నడిపి మృత్యువాత పడుతున్నవారి సంఖ్య పెరుగుతుందని, హెల్మెట్లు వాడకంతో పాటు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే నష్టాలపై వినూత్న ప్రచారం నిర్వహిస్తామన్నారు. పార్వతీపురం సబ్ డివిజన్‌లో రోడ్డు ప్రమాదాలకు సంబంధించి పూర్తి సమాచారాన్ని సేకరించామని, సీఐలు, ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది సహకారంతో బాధ్యతలు చిత్తశుద్ధితో నిర్వహిస్తానని ఏఎస్పీ తెలిపారు. పట్టణంలో సుమిత్ర డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ సహ యజమాని మురళీ హత్య మిస్టరీగా ఉండిపోయిందని, దీన్ని ఛేదిస్తామని చెప్పారు. అలాగే యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న ఏఎస్పీ దీపిక

గారెల అలంకరణలో ఆంజనేయుడు

రింగురోడ్డు, జనవరి 2: ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా విజయనగరం పట్టణ పరిధి కొత్త అగ్రహారంలో ఉన్న పంచముఖ హనుమాన్ దేవాలయంలో మంగళవారం స్వామి వారిని అప్పములు, గారెలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానపురోహితుడు ఏడిద మల్లేశ్వరశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి విశేష పూజలు చేశారు. అలాగే గణపతిపూజ, పంచహారతులు, పంచామృతాభిషేకం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, కొండబాబు, విజయరామయ్య, గుప్త తదితరులు పాల్గొన్నారు. గారెల అలంకరణకు బొబ్బిలి మున్సిపల్ కమిషనర్ హనుమంతు శంకరరావు, ఈశ్వరి దంపతులు ఆర్థిక సాయం అందించారు.



విజయనగరం

క్రీడాంధ్రగా మార్చేందుకు సహకరించండి

శృంగవరపుకోట రూరల్, జనవరి 2: ఏపీని క్రీడాంధ్రగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ధర్మవ రం సర్పంచ్ గొర్లె దేముడు అన్నారు. ధర్మవరం పాఠశాలలో క్రీడాధికారులు శ్రీనివాసరావు, పొట్నూరు శ్రీరాములు ఆధ్వ ర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. వీటిని సర్పంచ్ ప్రారంభించారు. బుధవారం కబడ్డీ పోటీలు నిర్వహిస్తా మని క్రీడాధికారి తెలిపారు.



సంక్షిప్తం



క్యాలెండర్ ఆవిష్కరణ

దాసన్నపేట, జనవరి1: సమాజహిత కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్పంచుకోవాలని వైసీపీ ఉత్తరాంధ్ర కన్వీనర్, ఎమ్మెల్సీ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. మంగళవారం పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు బోగి రమణ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను కోలగట్ల తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాల్లో వైసీపీ నాయకులు పాల్గొనాలని కోరారు. సంపాదనే ధ్యేయం కాకూడదని, సేవాభావం అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు ఆశపువేణు, నడిపేన శ్రీను, బొట్ట భాస్కరరావు, బొద్దాన అప్పారావు, బంగారునాయుడు, జి.వి.రంగారావు, మజ్జి త్రినాధ్, సత్తిరాజు, నాగరాజు, రెడ్డి గురుమూర్తి, మారోజు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నిరాహార దీక్ష వాయిదా

దాసన్నపేట, జనవరి1: ఆటో కార్మికులపై ఆర్టీసీ స్క్వాడ్ వేధింపులను నిరసిస్తూ చేయాల్సిన నిరాహార దీక్షను ఈనెల 20వ తేదీకి వాయిదా వేశామని విజయదుర్గా ఆటోవర్కర్సు యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అప్పలరాజురెడ్డి, రెడ్డి నారాయణరావులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శులపై అక్రమంగా పెట్టిన పోలీసు కేసులు ఎత్తివేయాలని, ఆన్‌లైన్ చలానా పేరుతో ఆటో డ్రైవర్లపై వేలాది రూపాయలు అపరాధ రుసుం వేయడాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు.



అసాంఘిక కార్యక్రమాలపై కఠిన చర్యలు

విజయనగరం క్రైం, జనవరి2: టూటౌన్ పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని సీఐ బీవీజే రాజు అన్నారు. మంగళవారం టూటౌన్ సీఐగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టూటౌన్ పరిధిలో గస్తీని ముమ్మరం చేస్తామన్నారు. అపరిచితుల వివరాలను పోలీసుస్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. పట్టణంలో విస్తృతంగా డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలు చేస్తామని తెలిపారు. పండగ సమయాల్లో ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి'

- జడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతీరాణి
- కొండకరకాంలో జన్మభూమి-మాఊరు
- పింఛన్లు, రేషన్ కార్డుల మంజూరు పత్రాల పంపిణీ



కొండకరకాంలోని జన్మభూమి సభలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ స్వాతీరాణి

విజయనగరం రూరల్/టౌన్, జనవరి 2: గ్రామాల్లో సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని జడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతీరాణి అన్నారు. మంగళవారం మండలంలోని కొండకరకాం గ్రామంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. పార్టీలకతీతంగా పథకాలను అర్హులకు అందజేస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యే మీసాల గీత మాట్లాడుతూ సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని వాటిని ప్రాధాన్యక్రమంలో పరిష్కరిస్తారన్నారు. రాష్ట్రంలో లోటుబడ్జెట్‌లో ఉన్నా సంక్షేమ పథకాలు సక్రమంగా అమలయ్యేలా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషిచేస్తున్నారని చెప్పారు. ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబుకు సహకరించాలన్నారు. అర్హులందరికీ పథకాలు అందజేస్తామన్నారు. అనంతరం విద్యార్థులు వేసిన జన్మభూమి మాఊరు చిత్రాన్ని పరిశీలించారు. వైద్యం, ఉపాధి, పశుసంవర్ధక శాఖాధికారులు స్టాల్స్ ఏర్పాటు చేశారు. అనంతరం ప్రజల నుంచి పలు సమస్యలపై అధికారులు వినతిపత్రాలు స్వీకరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రమణ, ఎంపీపీ ధనలక్ష్మి, ఎంపీడీవో ఎం.శ్రీరామ్మూర్తి, మండల వ్యవసాయ శాఖాధికారి శ్రీనివాస్, ఎంఈవో రామచంద్రరాజు, టీడీపీ మండల యువత అధ్యక్షుడు కెంగువ శ్రీను, గ్రామస్థులు పాల్గొన్నారు.

వార్డుల్లో జన్మభూమి సభలు



విజయనగరం మున్సిపాలిటీలో మంగళవారం ఉదయం, మధ్యాహ్నం జన్మభూమి వార్డు సభలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ రవీంద్ర ఆధ్వర్యంలో ఉదయం 1,15,21,31 వార్డులు, మధ్యాహ్నం 2,11, 22,32 వార్డుల్లో సభలు జరిగాయి. ఆయా వార్డు కౌన్సిలర్ల అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. రేషన్‌కార్డులు, సామాజిక పింఛన్లకు సంబంధించి మంజూరు ఉత్తర్వులను అందజేశారు. బీసీ, ఎస్సీ కార్పొరేషన్‌ల ద్వారా రుణాలు పొందిన లబ్ధిదారులకు ఆయా యూనిట్లు పంపిణీ చేశారు. 21వ వార్డులో రాష్ట్ర మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు జన్మభూమి సభను ప్రారంభించగా, జడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి, ఎమ్మెల్యే మీసాల గీత, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు, మున్సిపల్ చైర్మన్ రామకృష్ణతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఐసీడీఎస్‌తో పాటు, రెవెన్యూ, హౌసింగు, మెప్మా, వైద్య ఆరోగ్యశాఖ తదితర శాఖల అధికారులు పాల్గొని, తమ, తమ శాఖల పరిధిలో అభివృద్ధి, వివిధ పథకాలను ప్రజలకు వివరించారు.

పరంకుశనాయుడు సేవలు మరువలేనివి

దాసన్నపేట, జనవరి1: తూర్పు కాపుల సంక్షేమానికి ఎం.పరంకుశనాయుడు చేసిన కృషి, సేవలు మరువలేనివని తూర్పుకాపు సామాజిక వేదిక జిల్లా అధ్యక్షుడు గొర్లె వెంకటరమణ అన్నారు. మంగళవారం పరంకుశనాయుడు ఐదో వర్ధంతి ఆర్‌ఎంబీ సమీపంలోని వేదిక కార్యక్రమంలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ పరంకుశంనాయుడు, సర్పంచ్‌గా, రైతు నాయకునిగా, తుర్పు కాపు నేతగా ప్రజలకు సేవలు అందించారన్నారు. తూర్పుకాపుల సమస్యలపై స్పందించేవారని చెప్పారు. 1967, 1978లో ఎమ్మెల్యేగా కూడా ఎన్నికయ్యారన్నారు. ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో వేదిక ప్రతినిధులు మజ్జి అప్పారావు, రొంగలి రామారావు, అంబళ్ల అప్పలనాయుడు పాల్గొన్నారు.



పరంకుశంనాయుడు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న వేదిక ప్రతినిధులు

చెరువు కబ్జాపై అధికారులకు ఫిర్యాదు

శృంగవరపుకోట, జనవరి 1: ఎస్.కోట గాయత్రి దేవాలయం వెనక భాగంలోని చెరువును రియల్ ఎస్టేట్ వ్యాపారుల చెర నుంచి కాపాడలని సీపీఎం నాయకుడు మద్దిల రమణ మంగళవారం తహసీల్దార్ ఎం.అరుణ కుమారికి వినతిపత్రం అందించారు. ఈ చెరువులో కలసి ఉన్న 40 సెంట్ల ప్రభుత్వ భూమిలో ఎస్టీలకు పట్టాలు అందించాలని కోరారు. గతంలో ఈ చెరువును కప్పేందుకు ప్రయత్నించగా రెవెన్యూ శాఖ యంత్రాలను అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించారన్నారు.

పింఛన్ల మంజూరుపై నీలిమేఘాలు

కొత్తవలస, జనవరి 2: కొత్తవలస మండలంలో మంజూరైన వితంతు, వృద్ధాప్య పింఛన్‌ల విషయంలో స్వల్ప తప్పిదాలు చోటు చేసుకున్నాయి. దీంతో కొంతమందికి అందే అవకాశాలు కనిపించడం లేదు. వితంతువులను వృద్ధుల జాబితాలో, వృద్ధులను వితంతువుల జాబితాలో నమోదు చేశారు. దీంతో వీరికి పింఛన్ల మంజూరు విషయంలో అను మానాలు తలెత్తుతున్నాయి. ఒక్కసారి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తే సవరణకు సాఫ్ట్‌వేర్ అంగీకరించడం లేదు. దీంతో జన్మభూమి కమిటీ తిరస్కరించాల్సి వస్తోంది. ఇలా తప్పిదాలకు సవరణలు చేస్తే జన్మభూమిలో పింఛన్లు ఇవ్వడం లేద ని అధికారులు చెబుతున్నారు.



దివ్యాంగుడికి వీల్‌చైర్ పంపిణీ చేస్తున్న సుబ్బారావు, తదితరులు

పేదలను ఆదుకునేందుకు ముందుకురావాలి

దాసన్నపేట, జనవరి2: పేదలు, దివ్యాంగులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకురావాలని సామాజిక కార్యకర్త కుసుమంచి సుబ్బారావు అన్నారు. మంగళవారం మయూరి జంక్షన్‌లోని సంతోషిమాత గుడి సమీపంలోని కుసుమంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అనాథ పిల్లలకు దుస్తులు, దివ్యాంగులకు వీల్ చైర్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సాయమందించడంలోనే ఆనందం కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సేవాతత్పరత, దయాగుణం కలిగివుండాలని చెప్పారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ కార్యక్రమాలను వివరించారు. అనంతరం పబ్లిక్ ప్రాసిక్యూటర్ జానకిరామ్, కుసుమంచి సుబ్బారావులను తోష్నివాలా వాకర్సు క్లబ్ సభ్యులు పప్పు విశ్వనాధం, మొనంగి త్రినాధ్, జి.ప్రకాశ్‌లు సన్మానించారు. కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎస్. మధుకర్, రమేష్ జోషి, పి.సంతోష్, బూసర్ల రమణారావు, సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మూడు నెలల ఉచిత శిక్షణ

కొత్తవలస, జనవరి 2: ఇంజినీరింగ్ విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులకు మూడు నెలల పాటు శిక్షణను తమ కళాశాలలో అందిస్తున్నట్టు నరపాం కోస్టల్ కళాశాల ప్రిన్సిపాల్ వీఆర్‌కే నరసింహరాజు తెలిపారు. ఈ కళాశాలలో బీటెక్ నాలుగో సంవత్సరం ఈసీఈ, ఈఈఈ విద్యార్థులకు 15రోజుల పాటు ఇండస్ట్రియల్ ఆటోమేషీన్‌పై శిక్షణను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ కోసం విద్యార్థులు వేలాది రూపాయలు వెచ్చించాల్సి ఉంటుందన్నారు. తమ కళాశాలలో ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా మారాల్సివుంటుందన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్‌పై పట్టు సాధించాలని కోరారు. ఇటువంటి శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎ.వేణుగోపాల్, పి.లోకరంజన్ పాల్గొన్నారు.

అదనపు గదుల ప్రారంభం

చీపురుపల్లి, జనవరి 2: పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే కిమిడి మృణాళిని ప్రారంభించారు. ఆర్ఎంఎస్ఏ-3 నుంచి రూ.41.35 లక్షలతో ఆరు అదనపు గదులు నిర్మించారు. ముందుగా పాఠశాలలో ఉన్న సరస్వతి విగ్రహానికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు రౌతు కామునాయుడు, హెచ్ఎం వడ్డాది అప్పారావు, పాల్గొన్నారు.



గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సంక్షిప్తం



మాట్లాడుతున్న వరహాలనాయుడు

బాధ్యతాయుత పాలన

చీపురుపల్లి, జనవరి 2: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ప్రజలు సంతృప్తి చెందేలా బాధ్యతాయుతంగా పాలన అందిస్తున్నట్టు జడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు తెలిపారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా చీపురుపల్లి పంచాయతీ కార్యాలయంలో సంక్షేమం సంతృప్తిపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, తహసీల్దార్ ముక్తేశ్వరరావు, ఈవోపీఆర్డీ సురేష్, ఈవో శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

సేవాభావం అవసరం

మెరకముడిదాం, జనవరి 2: ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలిగి, సేవాభావాన్ని అలవర్చుకోవాలని బుదరాయివలస ఎస్ఐ పి.నారాయణరావు కోరారు. నరసయ్యపేట, గొట్టిపల్లి గ్రామాల్లో ఎస్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ సేవా శిబిరంలో మంగళవారం ఆయన హాజరై, మాట్లాడారు. చట్టాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలని, ఉన్నతమైన లక్ష్యంతో విద్యనభ్యసించాలని, వ్యసనాల బారిన పడి, జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవోలు విశ్వేశ్వరరావు, కృష్ణమూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ఎస్ఐ

అవినీతిరహిత పాలనే ధ్యేయం

● ఎమ్మెల్యే కిమిడి మృణాళిని ● అర్హులందరికీ సంక్షేమ పథకాలు ● ప్రారంభమైన జన్మభూమి కార్యక్రమం





దేవరపొదిలాంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మృణాళిని, బైరిపురంలో వినతులు స్వీకరిస్తున్న ఎంపీపీ సన్యాసినాయుడు

దేవరపొదిలాం (చీపురుపల్లి రూరల్), జనవరి 2: రాష్ట్రంలో అవినీతికి తావు లేకుండా పారదర్శక పాలన సాగుతోందని ఎమ్మెల్యే కిమిడి మృణాళిని అన్నారు. మంగళవారం దేవరపొదిలాం, నిమ్మలవలస గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, మాట్లాడారు. విభజన అనంతరం లోటు బడ్జెట్ కారణంగా రాష్ట్రం అప్పుల ఊబిలో ఉందని, ఆర్థిక సమస్యలు చుట్టుముట్టాయని, అయినా ఎన్నికలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెరవేర్చారని కొనియాడారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే ఆయన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన ఆరోగ్యం, విద్య, నిత్యావసరాలు, వ్యవసాయం, మౌలిక వసతులు తదితర అంశాలకు ప్రాధాన్యతనిస్తోందన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్యే గద్దే బాబూరావు మాట్లాడుతూ, రాష్ట్ర విభజన తరువాత పాలన సున్నా స్థాయి నుంచి ప్రారంభమైందని, చేతిలో రూపాయి లేకుండా, కూర్చొనేందుకు కనీసం కుర్చీ కూడా లేని పరిస్థితుల్లో అమరావతి నుంచి పాలన ప్రారంభమైందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి కారణంగా, అమరావతి వైపు ఇతర దేశాలు చూస్తున్నాయని అన్నారు. అనంతరం దేవరపొదిలాంలో గర్భిణులకు సీమంతాలు చేశారు. పింఛన్లు పంపిణీ చేశారు. నిమ్మలవలసలో సంపద తయారీ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మొగసాల రమేష్, దండు అప్పలనరసింహరాజు, జడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు రౌతు కామునాయుడు, నాయకుడు కిమిడి నాగార్జున, ఆర్ఈసీఎస్ ఛైర్మన్ దన్నాన రామచంద్రుడు, ఎంపీడీవో పి.రామకృష్ణ, వ్యవసాయ శాఖ ఏడీ వేణుగోపాల్, ఏవో ఎస్.రవీంద్ర, డ్వామా ఏపీడీ కె.మురళీబాబు, ఏపీవో రామారావు, వార్డెన్లు మంగళగిరి శ్రీనివాసరావు, పద్మజ, రెస్కో అధికారులు అప్పలనాయుడు, టి.శ్రీనివాసరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉషారాణి, ఏఈలు మోహనరావు, డి.రమేష్ పాల్గొన్నారు.

మెరకముడిదాం: గ్రామాల్లోకి అధికారులు, ప్రజాప్రతినిధులు వస్తున్నారని, సమస్యలు తెలియజేస్తే వారంలో పరిష్కరిస్తామని ఎంపీపీ తాడ్డి సన్యాసినాయుడు తెలిపారు. మంగళవారం తహసీల్దార్ ఆధ్వర్యంలో బైరిపురంలో, ఎంపీడీవో త్రినాథరావు ఆధ్వర్యంలో గొల్లలవలసలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. బైరిపురం గ్రామసభలో ఎంపీపీ మాట్లాడుతూ, ప్రజా సమస్యలు, గ్రామాల అభివృద్ధికి ఏఏ పనులు చేపట్టాలో జన్మభూమి బృందానికి తెలియజేయాలని కోరారు. బైరిపురం గ్రామ పంచాయతీకి జాతీయ స్థాయిలో 14వ ర్యాంక్ వచ్చిందని, మిగిలిన గ్రామపంచాయతీలు బైరిపురాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఎంపీటీసీ పప్పల కృష్ణమూర్తి మాట్లాడుతూ, రేషన్‌కార్డులు, పింఛన్లు మంజూరులో అర్హులకు అన్యాయం చేయవద్దని కోరారు. అనంతరం విద్యార్థులకు మంజూరైన స్కాలర్‌షిప్స్, లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సింహాచలం, ఏఎంసీ ఛైర్మన్ పి.సీతారామరాజు, సర్పంచ్ కెంగువ ధనుంజయ, నాయకుడు మండల రమణమోహన్‌రావు, అధికారులు పాల్గొన్నారు.

చనిపోయాకా.. ఇస్తారా?

అయ్యా కాళ్లు రావడం లేదు.. పూర్తిగా నిలవలేను.. కర్రలేనిదే అడుగు పడదు.. పనికి వెళ్లలేను.. పైగా వృద్ధాప్యంలో ఉన్నాను.. పింఛను ఇచ్చి ఆదుకోవాలని బైరిపురానికి చెందిన కర్రోతు సీతారాం జన్మభూమి కార్యక్రమంలో గోడు వినిపించాడు. నేను చనిపోతే తప్పా, పింఛన్ ఇవ్వరా? ఇదేం పరిస్థితి అని ఆవేదన వ్యక్తం చేశాడు.

- (మెరకముడిదాం)

సంక్రాంతి చంద్రన్న కానుకల పంపిణీ

మెరకముడిదాం, జనవరి 2: గొపన్నవలసలో మంగళవారం ఎంపీపీ తాడ్డి సన్యాసినాయుడు లబ్ధిదారులకు సంక్రాంతి చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఇంటిలో సంక్రాంతి పండుగను ఆనందంగా నిర్వహించుకోవాలని ఉద్దేశంతో కానుకలు అందిస్తున్నట్టు తెలిపారు. ఈ టీడీపీ నాయకులు రమణరాజు, బంగారాజు తదితరులు పాల్గొన్నారు.



సరుకులు అందిస్తున్న వైస్ ఎంపీపీ

గుర్ల, జనవరి 2: ప్రజా సేవలో ప్రభుత్వం ఉందని వైస్ ఎంపీపీ చనుమల్ల రాధ అన్నారు. మంగళవారం నాగళ్లవలసలో సంక్రాంతి చంద్రన్న కానుకలు అందజేసిన ఆమె మాట్లాడారు. రాష్ట్రం లోటు బడ్జెటుతో ఉన్నప్పటికీ, పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జమ్ముపేట సొసైటీ అధ్యక్షుడు చనుముల్ల మహేశ్వరరావు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించాలి

చీపురుపల్లి, జనవరి 2: విద్యా వ్యవస్థ అభివృద్ధికి బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మీసాల అప్పలనాయుడు కోరారు. మంగళవారం మండల విద్యా వనరుల కేంద్రంలో విలేఖరులతో మాట్లాడారు. నూతన సంవత్సరంలో విద్యా శాఖకు అనుకూలంగా ఉండేలా తగు విధానాలు రూపొందించాలన్నారు. పీఆర్సీ, ఎరియర్ బకాయిలు చెల్లించాలని, ఎయిడెడ్ టీచర్ల జీతాలు ప్రతి నెల 1వ తేదీకి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు మామిడి శ్రీనివాసరావు, దువ్వాడ కృష్ణమూర్తి, భూపతి తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణకు చర్యలు తీసుకోండి

ఎలకలపేట (చీపురుపల్లి రూరల్), జనవరి 2: మొక్కజొన్న సాగులో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని చీపురుపల్లి వ్యవసాయ సబ్ డివిజన్ ఏడీ ఎన్‌వీ వేణుగోపాల్ సూచించారు. మంగళవారం ఆయన ఎలకలపేట, దేవరపొదిలాం గ్రామాల్లో మొక్కజొన్న పంటను పరిశీలించారు.

నాణ్యతకే ప్రాధాన్యం

దేవరపొదిలాం (చీపురుపల్లి రూరల్), జనవరి 2: చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్మాణ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఉపాధి ఏపీడీ కె.మురళీబాబు సూచించారు. దేవరపొదిలాంలో రూ.2.98 లక్షలతో నిర్మిస్తున్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం పనులను మంగళవారం ఆయన పరిశీలించారు.



పనులు పరిశీలిస్తున్న ఏపీడీ మురళీబాబు

'డీజిల్ కొలతలో తేడాలు'

చీపురుపల్లి, జనవరి 2: చీపురుపల్లి - రాజాం రోడ్డులో ఉన్న శ్రీకేవీఆర్ వరలక్ష్మి కిసాన్ సేవా ఆయిల్ బంకులో డీజల్ కొలతలో తేడాలు ఉన్నాయని గరివిడి మండలం బీఐ పాలెం గ్రామానికి చెందిన ముద్దాడ రమణ ఆరోపించారు. ఈ విషయమై మంగళవారం బంకు యజమాని జామి రమేష్‌ని నిలదీశారు. అనంతరం రమణ విలేఖరులతో మాట్లాడారు. మంగళవారం ఉదయం 10.12 గంటల సమయంలో రూ.400కు ఆరు లీటర్ల డీజల్ ట్రాక్టర్‌లో వేయించి, వరి నూర్పు చేశాం. అయితే అర గంటకే ట్రాక్టర్ ఆగిపోయింది. దీంతో ట్రాక్టర్ ట్యాంకులో చూడగా, డీజల్ లేదని తెలిపారు. దీంతో బంకు వెళ్లి, ట్రాక్టర్ కొత్తది కావడంతో మైలేజ్ ఎక్కువ ఇస్తుందని, ఇంత తక్కువ సమయంలో ఎలా అయిపోద్దని బంకు యజమానిని నిలదీశాడు. దీనిపై బంకు యజమాని రమేష్‌ను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా, గతంలో కొలత విషయంలో గొడవలు జరిగిన ఘటనలు ఉన్న మాట వాస్తవమని, ప్రస్తుతం ఎటువంటి అక్రమాలకు పాల్పడడం లేదన్నారు. అనుమానం ఉంటే ఏవరైనా పరిశీలించుకోవచ్చని బదులిచ్చారు.



బిల్లు చూపిస్తున్న రమణ

చీపురుపల్లిలో సినిమాలు

అనురాగ్	- ఎంసీఏ
అమోగ్	- ఇ ఈ
వంశీ	- ఒక్క క్షణం
విష్ణు	- 2 కంట్రీస్

బహుమతులు అందజేత

సాలూరు రూరల్/పాచిపెంట: పి.కోనవలస గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సాలూరు ఏఎంసీ చైర్మన్ పిన్నింటి ఈశ్వరరావు మంగళవారం బహుమతులు పంపిణీ చేశారు. ఎంఈవో పల్లి జోగారావు మాట్లాడుతూ విద్యాప్రగతిని వివరించారు. కార్యక్రమంలో పి.కోనవలస స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ బిరుసు ఈశ్వరరావు, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ భాస్కరరావు, విద్యాశాఖ నోడల్ అధికారి అనుపోజు జనార్దన్, సీఆర్పీలు కె. శంకరరావు,తవుడు దితరులు పాల్గొన్నారు.



బహుమతులిస్తున్న దృశ్యం

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- మున్సిపల్ చైర్ పర్సన్ విజయకుమారి
- జన్మభూమి గ్రామ సభలు విజయవంతం
- పింఛన్లు, రేషన్ కార్డులు పంపిణీ








మాట్లాడుతున్న మండల జన్మభూమి కమిటీ అధ్యక్షుడు, రుణమాఫీ పత్రాలిస్తున్న ఏఎంసీ చైర్మన్ఈశ్వరరావు, అధికారులు, మాట్లాడుతున్న చైర్‌పర్సన్ విజయకుమారి

సాలూరు: అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించడానికే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ గొర్లె విజయకుమారి అన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎంఎం నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని 1,2,3వార్డులలో జన్మభూమి గ్రామ సభలు మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, పట్టణానికి కొత్తగా 450 పింఛన్లు మంజూరయ్యాయన్నారు. పేదల ఇళ్లకు ప్రభుత్వం కేటించిన బంటి స్టేడియం స్థలం 18ఎకరాల్లో రూ.93కోట్లతో 1440 ఇళ్లు కట్టిస్తుందన్నారు. స్థలం ఉన్న పేదలకు పక్కా ఇల్లు నిర్మించుకునేందుకు రూ. 2.50లక్షలు మంజూరు చేస్తోందన్నారు. 22మంది కోర్టులో కేసులు వేయడంతో ఇళ్ల పనులు నిలిచి పోయాయన్నారు. ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి మంజూరు చేసినట్లు చెప్పారు. గుమడాం స్కూల్ అభివృద్ధికి రూ.10లక్షలు కేటాయించామన్నారు. కాన్వెంట్ చదువులకు దీటుగా ప్రభుత్వం పేదల పిల్లలకు ప్రీస్కూల్స్ ఏర్పాటు చేసిందన్నారు. చంద్రన్న కానుకలను చైర్‌పర్సన్ అందించారు. ఈకార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు నిమ్మాది చిట్టి, గొర్లె మాధవరావు, కౌన్సిలర్లు ఎస్. నాగరత్నం, పి. సత్యవతి, ఎస్. వెంకటలక్ష్మి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

పాచిపెంట, జనవరి 2: అర్హులకు సంక్షేమ పథకాలు మంజూరుచేస్తామని మండల ప్రత్యేకాధికారి టీఎన్‌వీ లక్ష్మీనారాయణ తెలిపారు. మంగళవారం పి.కోనవలస, పణుకువలస, కర్రివలస గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. రేషన్‌కార్డులు పింఛన్‌లు, రేషన్‌కార్డులు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు.గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. పౌష్టికాహార స్టాల్స్‌ను ఏర్పాటు చేసి సీడీపీవో డి.ఉమాభారతి అవగాహన కల్పించారు. కర్రివలస నుంచి సాలూరు రోడ్డు జంక్షన్ వరకు రోడ్డు నిర్మించాలని గ్రామస్థులు కోరారు. కందివీధిలో సీ సీ రోడ్లు నిర్మించాలని కోరారు. పి.కోనవలసలో నిరంతరం నీటి స రఫరా జరిగేలా త్రీ-ఫేజ్ విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు జరగాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ ఎంవీకెఎస్ రవి, సాలూరు ఏఎంసీ చైర్మన్ పిన్నింటి ఈశ్వరరావు, సీడీపీవో డి.ఉమాభారతి, ఐటీడీఏ ఏపీడీ సావిత్రి, సర్పంచ్‌లు, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

మక్కువ, జనవరి 2: సమస్యలు పరిష్కారానికి జన్మభూమి గ్రామ సభలు దోహదపడతాయని మండల జన్మభూమి కమిటీ అధ్యక్షుడు పెంట తిరుపతిరావు అ న్నారు. మంగళవారం కవిరిపల్లిలో జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. ఎంపీడీవో జి.రామారావు మాట్లాడుతూ జన్మభూమిలో వచ్చిన దరఖాస్తులు ఆన్‌లైన్‌లో పొందుపరుస్తామన్నారు. కార్యక్రమంలో వైసీపీ నేత మావుడి ప్రసాదనాయుడు, సర్పంచ్ జన్ని లక్ష్మి, ఈవోపీఆర్‌డీ సూర్యనారాయణ, మండల అధికారులు పాల్గొన్నారు. కాశీపట్టణంలో తహసీల్దార్ కెవీ రామారావు ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామ సభ నిర్వహించి, దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో అధికారులు , గ్రామస్థులు పాల్గొన్నారు.

సొమ్మసిల్లిన గర్భిణీ



గర్భిణీని తనిఖీ చేస్తున్న వైద్యాధికారి

పాచిపెంట, జనవరి 2: పనసలపాడు జన్మభూమి గ్రామ సభలో నిర్వహించిన సామూహిక సీమంతానికి వచ్చిన గర్భిణీ మాదల గౌరి సొమ్మసిల్లిపోయింది. పక్కనే ఉన్న స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి పీవీ లక్ష్మి వైద్యసాయం అందించారు. ఉదయం అల్పాహారం తీసుకోకపోవడంతో కళ్లు తిరిగినట్లు ఆమె తెలిపారు.

జనం కోసమే జన్మభూమి



పారన్నవలస పాఠశాలను పరిశీలిస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో

సాలూరు రూరల్: జనం సంక్షేమ కోసమే సీఎం చంద్రబాబు జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఎంపీపీ బోను ఈశ్వరమ్మ అన్నారు. మంగళవారం పారన్నవలసలో సర్పంచ్ చొక్కాపు పద్మావతి అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో ఆమె మాట్లాడారు. ఆర్థిక లోటు ఉన్నా చంద్రన్న కానుకలిస్తున్నారన్నారు. రైతు, డ్వాక్రా, చేనేత రుణమాఫీలను చే శారన్నారు. ఎంపీడీవో శివరామప్ప మాట్లాడు తూ ప్రభుత్వ పథకాలను వివరించారు. జన్మభూమి బృందం ఎంపీపీ పాఠశాలను పరిశీలించింది. విద్యార్థుల స్థాయి తెలుసుకున్నారు. పుస్తక ప్రదర్శన, పౌష్టికాహార ప్రదర్శనను తిలకించారు. చోడవరపు గోవిందరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ చొక్కాపు త్రినాథరావు,ఆర్ఐ గణేష్‌రెడ్డి,ఎంసీవో సువ్వాడ భరత్ శ్రీనివాస్‌కుమార్, కొట్యాడ తవిటినాయుడు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పార్వతి తదితరులు పాల్గొన్నారు. పురోహితునివలసలో సర్పంచ్ బోడియ్య ఆధ్వర్యంలో జరిగింది. మరుగుదొడ్లకు చిన్నగోతులు తీయడంతో సమస్య వచ్చిందని మహిళలు అధికారులు దృష్టికి తెచ్చారు. మండల ప్రత్యేకాధికారి ఎం. లక్ష్మునాయుడు, తహసీల్దార్ జనార్దనరావు, డీటీ కృష్ణంరాజు, వ్యవసాయ ఏడీ వెంకటయ్య,ఈవోపీఆర్డీ సాల్మన్‌రాజు, మాధవ పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు

సాలూరు: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మంగళవారం అర్బన్ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గుమడాం, మెంటాడవీధిలో అంగన్‌వాడీ కార్యకర్తలు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన చైర్‌పర్సన్ గర్భిణీలకు సంప్రదాయ బద్ధంగా పసుపు, కుంకుమ అందించి సీమంతం చేసి, ఆశీర్వదించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

పాడి రైతులకు బోనస్ పంపిణీ

మక్కువ, జనవరి 2: విశాఖ డెయిరీ ఆధ్వర్యంలో తోటవలసలో మంగళవారం ఈ ఏడాది పాలు సరఫరాచేసిన పాడిరైతులు 43 మందికి రూ. 1.64. 900 లక్షల బోనస్‌గా సూపర్‌వైజర్‌లు వాసు, సత్తిబాబు అందజేశారు. సుఖీభవ కార్డు కలిగి 58 ఏళ్లు నిండిన రైతులకు గ్రూపు ఇన్సూరెన్సు సౌకర్యం, వడ్డీ లేని రుణాలు కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో తోటవలస గ్రూపు లీడర్ బెల్లాన కృష్ణమూర్తి, వేతన కార్యదర్శి జక్కు గణపతిరావు, పాల్గొన్నారు.



బోనస్ అందజేస్తున్న సూపర్‌వైజర్ వాసు

స్వచ్ఛ భారత్ అందరి బాధ్యత



ఆర్టీసీ డిపో ఆవరణను శుభ్రపరుస్తున్న చీఫ్ సెక్యూరిటీ అధికారి రమణ

సాలూరు: స్వచ్ఛ భారత్ మనందరి బాధ్యతని ఆర్టీసీ చీఫ్ సెక్యూరిటీ జిల్లా ఇన్‌చార్జి ఎం. రమణ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో సెక్యూరిటీ సిబ్బంది, ఎన్ఎంయూ, ఈయూ సంఘాల నాయకులు, కార్మికులు స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఆరుబయట చెత్తవేయరాదన్నారు. వారంలో ఒకరోజు కార్మికులు డిపో ఆవరణను శుభ్రం చేసుకోవాలన్నారు. ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

'ఐదేళ్లుగా రేషన్ లేదు'

పాచిపెంట, జనవరి 2: రేషన్ కార్డు మంజూరై ఐదేళ్లవుతున్నా ఒక్కసారి కూడా బియ్యం గాని, నిత్యావసర సరుకులు ఇవ్వలేదని పి.కోనవలసకు చెందిన గూనాపు త్రినాథ ఆవేదన వ్యక్తం చేశారు. కార్యాలయాల చుట్టూ తిరిగానని, జన్మభూమి సభల్లో ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని వాపోయారు. ఉపయోగ పడని రేషన్‌కార్డు ఎందుకంటూ ఎంపీడీవో శ్రీనివాసరావును ప్రశ్నించారు. తప్పులు సవరించి సరుకులు అందజేశామని ఎంపీడీవో తెలిపారు.



రేషన్ కార్డు చూపుతున్న లబ్ధిదారుడు త్రినాథ

రేషన్ కార్డు చూపుతున్న దృశ్యం

సంక్షిప్తం

సేవల్లో ముందుండాలి



విద్యార్థులకు ప్లేట్స్ పంపిణీ దృశ్యం

సాలూరుజనవరి 2: విద్యార్థులు పేదల సేవా కార్యక్రమాల్లో విరివిగా పాల్గొనాలని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎన్‌వీఎస్ సుబ్రహ్మణ్యం అ న్నారు. గత వారం రోజులుగా పట్టణంలో ని బంగారమ్మపేట, బొడ్డవలసలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు ముగిశాయి. చివరి రోజు మంగళవారంతో బొడ్డవలస స్కూల్ ఆవరణలో విద్యార్థులతో సమావేశం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం బొడ్డవలస విద్యార్థులకు స్టీల్ ప్లేట్స్ పంపిణీ చేశారు. ఎన్ఎస్ఎస్ పీవోలు కె. తిరుపతిరావు, ఎం. మోహనరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నీ విజేత దత్తివలస



బహుమతి ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే రాజన్నదొర

సాలూరు రూరల్, జనవరి 2: దత్తివలసలో వివేకానంద యూత్ నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ విజేతగా తాడిలోవ నిలిచింది. ఫైనల్స్‌లో తాడిలోవ, తాడంగివలస తలపడ్డాయి. తాడిలోవ విజయం సాధించింది. రన్నర్‌గా తాడంగివలస నిలిచింది. విజేతలకు ఎమ్మెల్యే పీడిక రాజన్నదొర మంగళవారం బహుమతులందజేశారు. కార్యక్రమంలో రూరల్ ఎస్.ఐ బి. గణేష్, వివేకానంద యూత్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు

సాలూరు రూరల్: మరుగుదొడ్ల ప్రచారంలో పాల్గొన్న విద్యార్థులకు తీసిన లాటరీలో ప్రథమ బహుమతిని శివరాంపురం జడ్పీ ఉన్నత పాఠశాలను వరించినట్టు ఎంఈవో బవిరెడ్డి గణపతి తెలిపారు. మంగళవారంపురోహితునివలసలో మండల ప్రత్యేకాధికారి ఎం. లక్ష్మునాయుడు, సాలూరు తహసీల్దార్ పేడాడ జనార్దనరావులు డ్రా తీశారన్నారు. ప్రథమ బహుమతి వచ్చిన విద్యార్థిని కిలపర్తి హేమలతకు దక్కిందన్నారు. ద్వితీయ, తృతీయ బహుమతులు పెదబోరబంద విద్యార్థులు బోనెల రామలక్ష్మి,దీసరి హేమంత్‌లకు లభించాయన్నారు. హెచ్ఎంలు కర్రి ప్రసాదరావు, నాయుడు వెంకటరావులకు బహుమతులు అందజేశామన్నారు. సీఆర్పీ రవి, ఎమ్మార్సీ సిబ్బంది రమేష్,గణేష్,సుధ తదితరులు పాల్గొన్నారు.

'జన్మభూమి'తో సమస్యల పరిష్కారం

జామి, జనవరి 2:ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఎంపీడీవో జి.శ్రీను అన్నారు. మంగళవారం భీమసింగి, అన్నంరాజుపేటలో గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమంలో భీమసింగి సర్పంచ్ హైమావతి, అన్నమరాజుపేటలో సర్పంచ్ పిన్నింటి మంగ, తహసీల్దార్ కె.ఆనంద రావు, ఎంపీపీ ప్పయ్యమ్మ, ఎస్ఐ లక్ష్మణరావులు పాల్గొన్నారు.



సంక్షిప్తం



పూలేకు నివాళి

బాబామెట్ట:పట్టణంలోని గాజులరేగ నారాయణ స్కూల్‌లో మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. తొలుత పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మెయిద నారాయణరావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళలకు మార్గదర్శకురాలని చెప్పారు. స్వాతంత్రోద్యమ సమయంలో బాలికల కోసం పాఠశాలను స్థాపించారన్నారు. ఈమె చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో తెలుగు భాషా సేవా సంఘం అధ్యక్షుడు ఆర్.బి.రామానాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు బ్రెయిలీ జయంతి వేడుకలు

విజయనగరంస్పోర్ట్సు, జనవరి 2: లూయీ బ్రెయిలీ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించనున్నట్టు విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంచాలకుడు కె.జీవనబాబు తెలిపారు. అంధుల కోసం ఆరు చుక్కలతో బ్రెయిలీ లిపిని లూయి కనిపెట్టారన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో, పూల్‌బాగ్ కాలనీలోని అంధ బాలబాలికలచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



ఫిబ్రవరి 26 నుంచి కనకదుర్గమ్మ జాతర

భోగాపురం, జనవరి 2: భోగాపురంలో వచ్చెనెల 26నుంచి కనకదుర్గమ్మ జాతర నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ తెలిపింది. పండగ మూడు రోజులు సాంస్కృతిక కార్యక్రమాలు, సంగిడీరాళ్లపోటీలు ఏర్పాటు చేస్తున్నామని, భక్తులకు ఏర్పాటు చేస్తున్నామని మాజీ ఉపసర్పంచ్ కొమ్మూరు సుభోషనరావు, ఆళ్ల విశ్వేశ్వరరావు, ఆళ్ల శ్రీనివాసరావు, తదితరులు తెలిపారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

- ఎస్పీ పాలరాజు
- పదోన్నతి పొందిన ఆర్ఎస్ఐలకు సన్మానం

విజయనగరం క్రైం, జనవరి2:జిల్లా ఆర్మడ్ రిజర్వు విభాగంలో ఆర్ఎస్ఐలుగా పని చేసి ఆర్ఐలుగా పదోన్నతులు పొందిన ఎన్.నాగరాజు, కె.శ్రీరాములను జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఎస్పీ జి.పాలరాజు సన్మానించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అంకితభావంతో విధులు నిర్వహిస్తే మంచి గుర్తింపు వస్తుందన్నారు. పోలీసు శాఖలో ఆర్మడ్ రిజర్వు విభాగం చాలా కీలకమైందని తెలిపారు. ఏఎస్పీ ఎ.వి.రమణ మాట్లాడుతూ పోలీసుశాఖకు సంబంధించి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి దండుమారమ్మ కల్యాణమండపం స్టోర్సును అభివృద్ధిపథంలో నడిపించిన ఘనత వీరిరువురికి దక్కుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ హనుమంతు, ఆర్ఐలు శ్రీహరిరావు, రామకృష్ణ, గురునాధరావు, శంకరరావు, రమేష్‌తో పాటు ఆర్ఎస్ఐలు, ఏఆర్‌సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో...

పోలీసు ట్రైనింగ్ కళాశాలలో విధులు నిర్వహిస్తూ పదోన్నతి పొంది ఆక్టోపస్‌కు బదిలీపై వెళ్తున్న కె.మురళీమోహన్, ఇంటెలిజెన్స్‌కు వెళ్తున్న ఆర్ఎస్ఐ ఎన్.గోపాలనాయుడులను ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ రాజశిఖామణి మాట్లాడుతూ ఆర్ఎస్ఐలు మురళీమోహన్, గోపాలనాయుడులు పీటీసీలోని అభివృద్ధి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారన్నారు. వారు పదోన్నతి పొందడం ఆనందంగా ఉందని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.మెహెర్‌బాబు, డీఎస్పీ నరసింహారావుతో పాటు ఆర్ఐలు, సీఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



సన్మానగ్రహీతలతో ఎస్పీ పాలరాజు, పోలీసు అధికారులు

టీడీపీ హయాంలోనే విద్యకు పెద్దపీట

విజయనగరం (ఆంధ్రజ్యోతి), జనవరి 2:పేద విద్యార్థులు ఉన్నత విద్య చదివేలా ముఖ్యమంత్రి చంద్రబాబు కోట్లాది రూపాయలు వెచ్చిస్తూ విద్యకు పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే మీసాల గీత అన్నారు. ఐదో విడత జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా కోట జంక్షన్‌లో మున్సిపల్ కమిషనర్ రవీంద్ర అధ్యక్షతన సంక్షేమం, సంతృప్తి అంశంపై అధికారులు, ప్రజాప్రతినిధులతో చర్చావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు విద్యను గాలికొదిలేశారన్నారు. వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇంటికి వెళ్లిపోయేవారని తెలిపారు. ప్రస్తుతం అన్ని వసతి గృహాల్లో అన్ని రకాల సదుపాయాలు కల్పించడం జరిగిందని చెప్పారు. కాస్మోటిక్ చార్జీలను టీడీపీ ప్రభుత్వం పెంచిందన్నారు. అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి బోని రామానందం మాట్లాడుతూ దళిత విద్యార్థులు ఉన్నత విద్య చదివేందుకు అంబేద్కర్ ఓవర్‌సీస్ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. గ్రూప్-1,2, ఐఏఎస్ చదివే వారికి ఎన్టీఆర్ విద్యోన్నతి ద్వారా ట్యూషన్ ఫీజుకు రూ.2.5లక్షలు ఉచితంగా అందిస్తుందన్నారు. అనంతరం నర్తనశాల డ్యాన్స్ అకాడమీ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి పైడిరాజు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



చర్చావేదికలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మీసాల గీత, తదితరులు

క్రీడలతో మానసికోల్లాసం

తంగుడుబిల్లి, (నెల్లిమర్ల) జనవరి 2: పట్నాయకుని నరసింహమూర్తి,లక్ష్మీ దంపతుల స్మారకార్థం మండలంలోని తంగుడుబిల్లి యూత్ ఆధ్వర్యంలో మంగళవారం నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈపోటీలను టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు పోతల రాజప్పన్న ప్రారంభించారు. పోటీల్లో నాలుగు మండలాలకు చెందిన 16 జట్లు పాల్గొన్నాయి. కార్యక్రమంలో యువజన సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

మతపెద్దను హత్య చేసిన వారిని శిక్షించండి

- ముస్లిం ఆల్‌జమాద్ కమిటీ నాయకుడు అస్లాం
- పట్టణంలో నిరసన ర్యాలీ

దాసన్నపేట, జనవరి 2:రాజమండ్రిలో మసీదుపై దాడిచేసి మౌజన్ (మతపెద్ద)ను హత్యచేసిన వారిని ప్రభుత్వం తక్షణం శిక్షించాలని డిమాండ్ చేస్తూ ముస్లింలు మంగళవారం విజయనగరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. తంబటి సత్రం జంక్షన్ వద్ద ప్రారంభమైన ర్యాలీ మూడులాంతర్లు, కన్యకాపరమేశ్వరి కోవేల, వెంకటలక్ష్మి ఫంక్షన్‌హాల్, గూడ్స్‌షెడ్ జంక్షన్‌ల మీదుగా కలెక్టరేట్‌కు చేరుకుంది. అక్కడ మానవహారం చేసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం ఆల్‌జమాద్ కమిటీ నాయకుడు అస్లాం మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణం స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ముస్లిం ఆల్‌జమాదీ నాయకులు హబీబ్, ఖాదర్‌భాషా, సబూర్ తదితరులు పాల్గొన్నారు.



మానవహారం చేస్తున్న ముస్లింలు

సమాచారం

గ్యాస్ ఏజెన్సీ ఫోన్ నంబర్లు

సాయి ఏజెన్సీ	: 08922-234523
ఎన్‌సీఎస్‌ఏజెన్సీ	: 08922- 224177, 233578
ఎన్‌వీఆర్ ఏజెన్సీ	: 08922-225810
శ్రీనివాసా ఏజెన్సీ	: 08922-224301, 285288

ఆర్టీసీ

విచారణ కేంద్రం	08922 225333
ఫిర్యాదుల విభాగం	7382923726
అడ్వాన్స్ బుకింగ్	08922 234911

ఎమర్జన్సీ సర్వీసెస్

పోలీస్	100
ఫైర్	101
ఆపద సమయాల్లో	108
బాలల సంరక్షణ కోసం	1098
కేంద్రాసుపత్రి అంబులెన్స్	08922 272124
ఘోషాసుపత్రి అంబులెన్స్	8008553401

అగ్నిమాపక కేంద్రాలు

విజయనగరం	- 08922 276101
ఎస్.కోట	- 08966 265319
కొత్తవలస	- 08966 263101
గజపతినగరం	- 08945 285277
చీపురుపల్లి	- 08952 283017
సాలూరు	- 08964 242489

సినిమా గైడ్

విజయనగరం

ఆదిత్య	: ఎంసీఏ
శ్రీకృష్ణ	: జుమాంజో
న్యూపూర్ణ	: హలో
హిమగిరి	: ఒక్క క్షణం
సప్తగిరి	: 2 కంట్రీస్
లీలామహల్	: ఎంసీఏ
ఎన్‌సీఎస్	: ప్రాజెక్టు జడ్

ఎన్‌సీఎస్ ఐనాక్స్

స్క్రీన్-1, స్క్రీన్-2, స్క్రీన్-3
2 కంట్రీస్, ఒక్క క్షణం, హలో, ఎంసీఏ, టైగర్ జిందాహై (హిందీ)

విజయనగరం

క్రీడాంధ్రగా మార్చేందుకు సహకరించండి



శృంగవరపుకోట రూరల్, జనవరి 2: ఏపీని క్రీడాంధ్రగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ధర్మవ రం సర్పంచ్ గొర్లె దేముడు అన్నారు. ధర్మవరం పాఠశాలలో క్రీడాధికారులు శ్రీనివాసరావు, పొట్నూరు శ్రీరాములు ఆధ్వ ర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. వీటిని సర్పంచ్ ప్రారంభించారు. బుధవారం కబడ్డీ పోటీలు నిర్వహిస్తామని క్రీడాధికారి తెలిపారు.

సంక్షిప్తం



క్యాలెండర్ ఆవిష్కరణ

దాసన్నపేట, జనవరి1: సమాజహిత కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్పంచుకోవాలని వైసీపీ ఉత్తరాంధ్ర కన్వీనర్, ఎమ్మెల్సీ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. మంగళవారం పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు బోగి రమణ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను కోలగట్ల తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాల్లో వైసీపీ నాయకులు పాల్గొనాలని కోరారు. సంపాదనే ధ్యేయం కాకూడదని, సేవాభావం అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు ఆశపువేణు, నడిపేన శ్రీను, బొట్ట భాస్కరరావు, బొద్దాన అప్పారావు, బంగారునాయుడు, జి.వి.రంగారావు, మజ్జి త్రినాథ్, సత్తిరాజు, నాగరాజు, రెడ్డి గురుమూర్తి, మారోజు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నిరాహార దీక్ష వాయిదా

దాసన్నపేట, జనవరి1: ఆటో కార్మికులపై ఆర్టీసీ స్క్వాడ్ వేధింపులను నిరసిస్తూ చేయాల్సిన నిరాహార దీక్షను ఈనెల 20వ తేదీకి వాయిదా వేశామని విజయదుర్గా ఆటోవర్కర్సు యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అప్పలరాజురెడ్డి, రెడ్డి నారాయణరావులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శులపై అక్రమంగా పెట్టిన పోలీసు కేసులు ఎత్తివేయాలని, ఆన్‌లైన్ చలానా పేరుతో ఆటో డ్రైవర్లపై వేలాది రూపాయలు అపరాధ రుసుం వేయడాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు.



అసాంఘిక కార్యక్రమాలపై కఠిన చర్యలు

విజయనగరం క్రైం, జనవరి2: టూటౌన్ పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని సీఐ బీవీజే రాజు అన్నారు. మంగళవారం టూటౌన్ సీఐగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టూటౌన్ పరిధిలో గస్తీని ముమ్మరం చేస్తామన్నారు. అపరిచితుల వివరాలను పోలీసుస్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. పట్టణంలో విస్తృతంగా డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలు చేస్తామని తెలిపారు. పండగ సమయాల్లో ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి'

- జడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతీరాణి
- కొండకరకాంలో జన్మభూమి-మాఊరు
- పింఛన్లు, రేషన్ కార్డుల మంజూరు పత్రాల పంపిణీ



కొండకరకాంలోని జన్మభూమి సభలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ స్వాతీరాణి

విజయనగరం రూరల్/టౌన్, జనవరి 2: గ్రామాల్లో సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని జడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతీరాణి అన్నారు. మంగళవారం మండలంలోని కొండకరకాం గ్రామంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. పార్టీలకతీతంగా పథకాలను అర్హులకు అందజేస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యే మీసాల గీత మాట్లాడుతూ సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని వాటిని ప్రాధాన్యక్రమంలో పరిష్కరిస్తారన్నారు. రాష్ట్రంలో లోటుబడ్జెట్‌లో ఉన్నా సంక్షేమ పథకాలు సక్రమంగా అమలయ్యేలా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషిచేస్తున్నారని చెప్పారు. ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబుకు సహకరించాలన్నారు. అర్హులందరికీ పథకాలు అందజేస్తామన్నారు. అనంతరం విద్యార్థులు వేసిన జన్మభూమి మాఊరు చిత్రాన్ని పరిశీలించారు. వైద్యం, ఉపాధి, పశుసంవర్ధక శాఖాధికారులు స్టాల్స్ ఏర్పాటు చేశారు. అనంతరం ప్రజల నుంచి పలు సమస్యలపై అధికారులు వినతిపత్రాలు స్వీకరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రమణ, ఎంపీపీ ధనలక్ష్మీ, ఎంపీడీవో ఎం.శ్రీరామ్మూర్తి, మండల వ్యవసాయ శాఖాధికారి శ్రీనివాస్, ఎంఈవో రామచంద్రరాజు, టీడీపీ మండల యువత అధ్యక్షుడు కెంగువ శ్రీను, గ్రామస్థులు పాల్గొన్నారు.

వార్డుల్లో జన్మభూమి సభలు



విజయనగరం మున్సిపాలిటీలో మంగళవారం ఉదయం, మధ్యాహ్నం జన్మభూమి వార్డు సభలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ రవీంద్ర ఆధ్వర్యంలో ఉదయం 1,15,21,31 వార్డులు, మధ్యాహ్నం 2,11, 22,32 వార్డుల్లో సభలు జరిగాయి. ఆయా వార్డు కౌన్సిలర్ల అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. రేషన్‌కార్డులు, సామాజిక పింఛన్లకు సంబంధించి మంజూరు ఉత్తర్వులను అందజేశారు. బీసీ, ఎస్సీ కార్పొరేషన్‌ల ద్వారా రుణాలు పొందిన లబ్ధిదారులకు ఆయా యూనిట్లు పంపిణీ చేశారు. 21వ వార్డులో రాష్ట్ర మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు జన్మభూమి సభను ప్రారంభించగా, జడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి, ఎమ్మెల్యే మీసాల గీత, ఎమ్మెల్సీ గాదే శ్రీనివాసుల నాయుడు, మున్సిపల్ చైర్మన్ రామకృష్ణతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఐసీడీఎస్‌తో పాటు, రెవెన్యూ, హౌసింగు, మెప్మా, వైద్య ఆరోగ్యశాఖ తదితర శాఖల అధికారులు పాల్గొని, తమ, తమ శాఖల పరిధిలో అభివృద్ధి, వివిధ పథకాలను ప్రజలకు వివరించారు.

పరంకుశనాయుడు సేవలు మరువలేనివి

దాసన్నపేట, జనవరి1: తూర్పు కాపుల సంక్షేమానికి ఎం.పరంకుశనాయుడు చేసిన కృషి, సేవలు మరువలేనివని తూర్పుకాపు సామాజిక వేదిక జిల్లా అధ్యక్షుడు గొర్లె వెంకట రమణ అన్నారు. మంగళవారం పరంకుశనాయుడు ఐదో వర్ధంతి ఆర్ఎంబీ సమీపంలోని వేదిక కార్యక్రమంలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ పరంకుశంనాయుడు, సర్పంచ్‌గా, రైతు నాయకునిగా, తుర్పు కాపు నేతగా ప్రజలకు సేవలు అందించారన్నారు. తూర్పుకాపుల సమస్యలపై స్పందించేవారని చెప్పారు. 1967, 1978లో ఎమ్మెల్యేగా కూడా ఎన్నికయ్యారన్నారు. ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో వేదిక ప్రతినిధులు మజ్జి అప్పారావు, రొంగలి రామారావు, అంబళ్ల అప్పలనాయుడు పాల్గొన్నారు.



పరంకుశంనాయుడు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న వేదిక ప్రతినిధులు



దివ్యాంగుడికి వీల్‌చైర్ పంపిణీ చేస్తున్న సుబ్బారావు, తదితరులు

పేదలను ఆదుకునేందుకు ముందుకురావాలి

దాసన్నపేట, జనవరి2: పేదలు, దివ్యాంగులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకురావాలని సామాజిక కార్యకర్త కుసుమంచి సుబ్బారావు అన్నారు. మంగళవారం మయూరి జంక్షన్‌లోని సంతోషిమాత గుడి సమీపంలోని కుసుమంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అనాథ పిల్లలకు దుస్తులు, దివ్యాంగులకు వీల్ చైర్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సాయమందించడంలోనే ఆనందం కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సేవాతత్పరత, దయాగుణం కలిగివుండాలని చెప్పారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ కార్యక్రమాలను వివరించారు. అనంతరం పబ్లిక్ ప్రాసిక్యూటర్ జానకిరామ్, కుసుమంచి సుబ్బారావులను తోష్నివాలా వాకర్సు క్లబ్ సభ్యులు పప్పు విశ్వనాథం, మొనంగి త్రినాథ్, జి.ప్రకాశ్‌లు సన్మానించారు. కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎస్. మధుకర్, రమేష్ జోషి, పి.సంతోష్, బూసర్ల రమణారావు, సభ్యులు పాల్గొన్నారు.

చెరువు కబ్జాపై అధికారులకు ఫిర్యాదు

శృంగవరపుకోట, జనవరి 1: ఎస్.కోట గాయత్రి దేవాలయం వెనక భాగంలోని చెరువును రియల్ ఎస్టేట్ వ్యాపారుల చెర నుంచి కాపాడలని సీపీఎం నాయకుడు మద్దిల రమణ మంగళవారం తహసీల్దార్ ఎం.అరుణ కుమారికి వినతిపత్రం అందించారు. ఈ చెరువులో కలసి ఉన్న 40 సెంట్ల ప్రభుత్వ భూమిలో ఎస్టీలకు పట్టాలు అందించాలని కోరారు. గతంలో ఈ చెరువును కప్పేందుకు ప్రయత్నించగా రెవెన్యూ శాఖ యంత్రాలను అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించారన్నారు.

పింఛన్ల మంజూరుపై నీలిమేఘాలు

కొత్తవలస, జనవరి 2: కొత్తవలస మండలంలో మంజూరైన వితంతు, వృద్ధాప్య పింఛన్‌ల విషయంలో స్వల్ప తప్పిదాలు చోటు చేసుకున్నాయి. దీంతో కొంతమందికి అందే అవకాశాలు కనిపించడం లేదు. వితంతువులను వృద్ధుల జాబితాలో, వృద్ధులను వితంతువుల జాబితాలో నమోదు చేశారు. దీంతో వీరికి పింఛన్ల మంజూరు విషయంలో అను మానాలు తలెత్తుతున్నాయి. ఒక్కసారి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తే సవరణకు సాఫ్ట్‌వేర్ అంగీకరించడం లేదు. దీంతో జన్మభూమి కమిటీ తిరస్కరించాల్సి వస్తోంది. ఇలా తప్పిదాలకు సవరణలు చేస్తే జన్మభూమిలో పింఛన్లు ఇవ్వడం లేద ని అధికారులు చెబుతున్నారు.

విద్యార్థులకు మూడు నెలల ఉచిత శిక్షణ

కొత్తవలస, జనవరి 2: ఇంజినీరింగ్ విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులకు మూడు నెలల పాటు శిక్షణను తమ కళాశాలలో అందిస్తున్నట్టు నరపాం కోస్టల్ కళాశాల ప్రిన్సిపాల్ వీఆర్‌కే నరసింహరాజు తెలిపారు. ఈ కళాశాలలో బీటెక్ నాలుగో సంవత్సరం ఈసీఈ, ఈఈఈ విద్యార్థులకు 15రోజుల పాటు ఇండస్ట్రియల్ ఆటోమెషీన్‌పై శిక్షణను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ కోసం విద్యార్థులు వేలాది రూపాయలు వెచ్చించాల్సి ఉంటుందన్నారు. తమ కళాశాలలో ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా మారాల్సివుంటుందన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్‌పై పట్టు సాధించాలని కోరారు. ఇటువంటి శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎ.వేణుగోపాల్, పి.లోకరంజన్ పాల్గొన్నారు.

హెరిటేజ్ రైతులకు సంక్షేమ పథకాలు

దత్తిరాజేరు, జనవరి 2: హెరిటేజ్ డైయిరీ అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని డైయిరీ జనరల్ మేనేజర్ నాగప్పారావు అన్నారు. మంగళవారం వంగర లో 56 మంది పాడి రైతులకు ఒక లక్ష 35వేల నగదు బోనస్‌తో పాటు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా పాడి పశువులకు బీమా, ఉపకార వేతనాలు అందిస్తున్నామన్నారు. ఏరియా మేనేజర్ ఇమామ్‌భాషా, మేనేజర్ మారినాయుడు, ఏజెంటు నారాయణరావు పాల్గొన్నారు.



రైతులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న జనరల్ మేనేజర్







మాట్లాడుతున్న గంట్యాడ మండల ప్రత్యేకాధికారి రాజగోపాల్, మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జగదీష్, ఎమ్మెల్యే కేప నాయుడు

సమస్యల పరిష్కారానికి జన్మభూమి

● ఎమ్మెల్యే కేప నాయుడు

ఎం.కొత్తవలస (గజపతినగరంరూరల్) జనవరి 02: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కేప నాయుడు అన్నారు. మంగళవారం మండలంలోని ఎం. కొత్తవలస, కెంగువ, వేమలి, ముచ్చర్ల గ్రామాల్లో జరిగిన జరిగిన జన్మభూమి గ్రామ సభ ల్లో ఆయన ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాలు అందించేందుకు ఏటా జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చె ప్పారు. కాంగ్రెస్ పాలనలో ప్రజల సొమ్ము దుర్వినియోగం చేసి ఖజానాను ఖాళీ చేశారన్నారు. ఈ జన్మభూమి గ్రామ సభల్లో మండలంలోని 110 మందికి రేషన్ కార్డులు అందిస్తామని చెప్పారు. అధికారులు ప్రతీవారం పల్లెకు పోదాంలో పర్యటించి సమస్యలు పరిష్కరించాలన్నారు. జన్మభూమిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులకు పథకాలు మంజూరుచేయాలన్నారు. ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి, జడ్పీటీసీ మక్కువశ్రీదర్, టీడీపీ జిల్లా నేత రావిశ్రీధర్, మండల నేత జి.అప్పలనాయుడు, సీహెచ్‌సీ ఛైర్మన్ ఎం. వెంకట రమణ, ఆత్మకమిటీ ఛైర్మన్ ఎ. లక్ష్మునాయుడు, ఎంపీడీవో బి.ఈశ్వరరావు, తహసీల్దార్ బి. శేషిగిరిరావు మండల అధికారులు న్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతి ప్రదర్శనలు

ఎం. కొత్తవలస, రంగుపురం గ్రామాలకు చెందిన విద్యార్థులు జాతీయ పతాకం పట్టుకొని దేశ భక్తి ఆలపిస్తూ ఆకట్టుకున్నారు. వ్యాసరచన పోటీలు, ముగ్గులు పో టీ లు నిర్వహించారు. ఈకార్యక్రమంలో రంగుపురం, ఎం.కొత్తవలస హెచ్‌ఎంలు శ్రీహరి, పైడితల్లి, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

రామవరం (గంట్యాడ) జనవరి 2: ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి కార్యక్రమమని మండల ప్రత్యేకాధికారి బొడ్డెపల్లి రాజగోపాల్ అన్నారు. మంగళవారం రామవరం, రావివలస, జగ్గాపురం,నీలావతి గ్రా మాల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామవరం గ్రామ సభలో ఆయన మాట్లాడారు. అర్హుల ందరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. సమస్యలపై వినతులు స్వీకరించారు. కస్తూర్బా పాఠశాల బాలికలతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్డులు, ఉపాధి జాబ్ కార్డులు చంద్రన్న బీమా బాండ్లు లబ్ధిదారులకు అందజేశారు. వైద్య శిబిరాలు నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యులు కోరుపోలు రమేష్‌కుమార్, ఎంపీపీ దేవుడమ్మ, వైస్ ఎంపీపీ రామునాయుడు, తహసీల్దార్ నీలకంఠరావు, ఎంపీడీవో రమణమూర్తి, ఎంఈవో విజయలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ సునీల్ రాజకుమార్, ఇరిగేషన్ జేఈ కృష్ణమూర్తి, వెలుగు ఏపీఎం శైలేష్, ఉపాధిఏపీవో ఆదిలక్ష్మి,జగ్గాపురం సర్పంచ్ కొండపల్లి భాస్కర్ నాయుడు, రామవరం ఎంపీటీసీ సభ్యులు అల్లు శైలజ, సిరిపురం ఎంపీటీసీ సభ్యులు పీరుబండి జైహింద్ కుమార్, టీడీపీ నేత అల్లు విజయకుమార్ పాల్గొన్నారు.

దత్తిరాజేరు , జనవరి 2: పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ బెజవాడ రాజేశ్వరి అన్నారు. మండలంలో మంగళవారం విజయరాంపురం, ఎస్‌చింతలవలస, శికారుగంజి, పి.లింగాలవలస జన్మభూమి నిర్వహించారు. ఈ సందర్భంగా విజయరాంపురంలో ఆమె మాట్లాడారు. అనంతరం చంద్రన్న కానుకలు పంపిణీ చేపట్టారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లబ్ధిదారునికి యూనిట్‌టెంట్‌హౌస్ పంపిణీ చేశారు. చంద్రన్న భీమాపై కళాప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, మండల ప్రత్యేకాధికారి వెంకటరావు, ఎంపీడీవో కృష్ణవేణమ్మ, తహసీల్దార్ కల్పవల్లి, వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

పథకాలు అందజేత చంద్రబాబుకే సాధ్యం: ఎమ్మెల్సీ జగదీష్

మెంటాడ, జనవరి 2: బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే సాధ్యమని ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ అన్నారు. మంగళవారం ఆంద్ర, లోతుగెడ్డ, కుంటినవలస, పెదచామలాపల్లిల్లో జన్మభూమి గ్రామ సభలు జరిగాయి. లోతుగెడ్డ గ్రామంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేదలకు రేషన్‌కార్డులు , పింఛన్లు, రైతులకు , డ్వాక్రా మహిళలకు రుణమాఫీ సాధికారిత పత్రాలు లబ్ధిదారులకు అందజేశారు. సాలూరు మాజీ ఎమ్మెల్యే భంజ్‌దేవ్ మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పలాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇంకా మిగిలిన వారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. సంక్రాంతికి ఆరు రకాల సరుకులు ఉచితంగా అందిస్తునట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో గంట వెంకటరావు, వైస్ ఎంపీపీ చలుమూరి, వెంకటరావు, తహసీల్దార్ ఆర్.ఎర్నాయుడు, సర్పంచ్‌లు సూరెడ్డి కృష్ణమూర్తి, కుంచు చంద్రావతి పలుశాఖల అధికారులు , ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





దేశభక్తి గీతాలు ఆలపిస్తున్న విద్యార్థినులు,చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

సంక్షిప్తం

ఎన్‌ఎంసీ బిల్లు అన్యాయం



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఐఎంఏ సభ్యులు

గజపతినగరం రూరల్, జనవరి 2: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ఎన్‌ఎంసీ బిల్లు అప్రజాస్వామికమని ఐ.ఎం.ఎ. గజపతినగరం సభ్యులు డాక్టర్ బి.ఎస్.ఆర్. మూర్తి, డాక్టర్ పెద్దినాయుడు, కృష్ణారావుతోపాటుతదితరులు అన్నారు. మంగళవారం ఎన్‌ఎంసీ బిల్లులకు వ్యతిరేకంగా ఉదయం 6 నుంచి సాయంత్రం 6గంటలవరకు అన్ని ఆసుపత్రులు మూసి వేసి నిరసన వ్యక్తం చేశారు. ఆయుష్, హోమియో వైద్యులకు బ్రిడ్జి కోర్సుతో అలోపతి సేవలు అందించడానికి అవకాశం కల్పించడం దారుణమన్నారు. ప్రైవేట్ వైద్య కళాశాలు ఇష్టానుసారం వ్యవహరించడానికి అవకాశం కల్పించడం తగదన్నారు. ఎ ఈకార్యక్రమంలో వైద్యులు డాక్టర్ నాగనరేంద్ర, వి. సూర్యనారాయణమూర్తి తదితరులుపాల్గొన్నారు.

పౌష్టికాహారం అందించాలి



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మరుపల్లి (గజపతినగరం రూరల్) జనవరి 02: ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలని రాష్ట్రీయ కిషోర్ స్వస్త సంస్థ హెల్త్ కౌన్సిలర్ పి. రాధ తెలిపారు. మంగళవారం మరుపల్లిలో కేజీబీవీ పాఠశాలతోపాటు జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు పౌష్టికాహరం, పిల్లల ఎదుగుదలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. విద్యార్థులకు వ్యసనాలకు బానిసు గురి కావద్దని హెచ్చరించారు. ఏఎన్‌ఎంలు భాగ్యలత, కృష్ణవేణి , పాల్గొన్నారు.

డ్రమ్‌సీడర్‌తో లాభాలు



వరినాట్లువేస్తున్న వ్యవసాయ అధికారులు

మెంటాడ,జనవరి2: రబీసీజన్‌లో డ్రమ్ సీడర్ విధానం ద్వారా వరిసాగు చేస్తే అధిక లాభాలు సాధ్యమని ఏవో ఎల్ .రాజశేఖర్ అన్నారు.మంగళవారం మెంటాడలో పి.శ్రీనివాసరావు, లగుడు కృష్ణ రైతుల పొలాల్లో డ్రమ్‌సీడర్‌తో వరి నాట్లు వేశారు.ఎంపిఈవో అప్పలనాయుడు , ఎన్‌ఎఫ్‌ఎఫ్ శివ, సిఆర్‌పి అప్పారావు , చిన్నంనాయుడులు పాల్గొన్నారు.

నేటి జన్మభూమి గ్రామసభల వివరాలు

గజపతినగరంరూరల్ జనవరి02: మండలంలోని బుధవారం నాలుగు గ్రామాల్లో జన్మభూమి -మాఊరుకార్యక్రమం జరగనున్నట్లు ఎంపీడీవో బి. ఈశ్వరరావు మంగళవారం తెలిపారు .జిన్నాం రామన్నపేట గ్రామాల్లో ఎంపీడీవో ఆధ్వర్యంలో లోగిస, తుమ్మికాపల్లి గ్రామాల్లో తహసీల్దార్ బి. శేషగిరిరావు ఆధ్వర్యంలో జరగనున్నట్లు తెలిపారు. మండలశాఖ అదికారులు పూర్తి సమాచారంతో గ్రామ సభలకు హజరుకావాలని ఆయన కోరారు.



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ 9440111559 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

నెట్‌వర్క్ అందక పింఛన్‌దారుల పాట్లు

గజపతినగరం రూరల్ జనవరి 02: సామాజిక పింఛన్ల పంపిణీకి సంబంధించి బయోమెట్రిక్ మిషన్లకు సిగ్నల్స్ లబ్ధిదారులు ఇ బ్బంది ఎదుర్కొన్నారు. మంగళవారం 20 గ్రామ పంచాయతీల్లో పింఛన్ల పంపిణీకి బ్రేక్ పడింది. ఆన్‌లైన్ సర్వర్లు పని చేయలేదు. బమోమెట్రిక్‌లో పింఛనుదారుల వేలి ముద్రలు పడలేదు. గజపతినగరంలో 636మంది పింఛన్లు నిలిచిపోయింది. సంక్రాంతి సమీపిస్తుండంతో పింఛన్ల కోసం పంచాయతీ కార్యాలయాల ఎదుట వృద్ధులు పడిగాపులు కాస్తున్నారు.

నెట్‌వర్కు లేక సమీప తోటల్లో పంపిణీ



గజపతినగరంలోమొరాయిస్తున్న బయోమెట్రిక్

దత్తిరాజేరు, జనవరి 2: మండలంలో టి.భూర్జివలసలో పింఛన్ల కోసం వృద్ధులు, వికలాంగులు అవస్థలు పడుతున్నారు. రెండు నెలలుగా ఎయిర్‌టెల్ నెట్‌వర్కు సిగ్నల్స్ అందడం లేదు. దీంతో గ్రామానికి కిలోమీటరు దూరంలో ఉన్న మామిడి తోటలో మంగళవారం పింఛనులు పంపిణీ చేశారు. గ్రామంలో 290 మంది పింఛనుదారులు ఉన్నారు. వీరంతా కిలోమీరు దూరం నడిచి తోటలోకి వెళ్లాలి వస్తోంది. మధ్యాహ్నం భోజనం కూడాలేదని వృద్ధులు వాపోయారు. పంచాయతీ కార్యదరి వివరణ కోరగా రెండు నెలలు నుంచి ఇదే తోటలో పింఛన్లు అందజేస్తున్నామని నెట్ వర్కు అందక ఇలా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.



కిలోమీటరు దూరం నడిచివెళ్తున్న దివ్యాంగులు, వృద్ధులు

నడవలేకపోతున్నాం

పింఛను కోసం కిలోమీటరు దూరం నడవలేకపోతున్నాం. రెండు నెలలుగా ఇలా తిప్పుతున్నారు. సిగ్నల్ అందే వరకు ఉంచుతున్నారు. తిరగలేకపోతున్నాం.

- లావేటి అప్పలరాజు, దివ్యాంగుడు

ఎస్.కోట

చైతన్య పాఠశాల మరింత వృద్ధి చెందాలి

కొత్తవలస, జనవరి 2: చైతన్య ఆశ్రమ పాఠశాల మరింత అభివృద్ధి చెందాలని సీఐ బి.లలిత అన్నారు. మంగళవారం ఆమె ఈ ఆశ్రమ పాఠశాలను ఎస్ఐ నీలకంఠంతో కలిసి సందర్శించారు. విద్యార్థులకు కేక్‌లను అందచేశారు.



విద్యార్థులకు కేక్‌లు ఇస్తున్న సీఐ







ఖాసాపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లలితకుమారి, ముకుందపురంలో గ్రామ సభ, అప్పన్నదొరపాలెంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి డీఈవో నాగమణి

అర్హులందరికీ పథకాలు

» ఎమ్మెల్యే లలితకుమారి

శృంగవరపుకోట రూరల్, జనవరి 3: జన్మభూమిని పండుగలా చేసుకుందామని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. మంగళవారం ఆమె పోతనాపల్లిలో సర్పంచ్ ఉమా మహేశ్వరి ఆధ్వర్యంలో జరిగిన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు అందిస్తామన్నారు. అనంతరం గ్రామ మహిళల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి వెంకన్న, తహసీల్దార్ అరుణకుమారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

లక్కవరపుకోట: గ్రామాల్లో సమస్యల పరిష్కారానికే జన్మభూమి - మా ఊరు సభలు నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. మంగళవారం ఆమె ఎల్.కోట, ఖాసాపేటలో నిర్వహించిన గ్రామ సభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికి కొత్త రేషన్‌కార్డులు, అందజేస్తామన్నారు. సమావేశంలో టీడీపీ సమన్వయకర్త కేబీఏ రాంప్రసాద్, ఎంపీపీ కొల్లి వెంకటరమణమూర్తి, జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, సర్పంచ్ నాగమణి, మండల ప్రత్యేకాధికారి బి. సత్యనారాయణ, ఎంపీడీవో రమణమ్మ, తహసీల్దార్ జె.రాములమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ వై.గోవిందరావు పాల్గొన్నారు.

వేపాడ : జన్మభూమిని సద్వినియోగపర్చుకుని సమస్యలు పరిష్కరించుకోవాలని ఎంపీపీ దాసరి లక్ష్మి అన్నారు. మంగళవారం ముకుందపురం, ఓబలయ్యపాలెంల్లో ఎంపీడీవో పట్నాయక్, పాటూరు, బొద్దాంలో తహసీల్దార్ డి.పెంటయ్య సారథ్యంలో జన్మభూమి నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికే ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మభూమిని నిర్వహిస్తున్నారన్నారు. ముకుందపురంలో గ్రామ పెద్దలు నాగిరెడ్డి కనకరాజు, ఏడువాకనాయుడు రెవెన్యూ, విద్యుత్, అభయహస్తం, రేషన్‌కార్డుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన అధికారులు వీటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ముకుందపురంలో ఎంపీపీ దాసరి లక్ష్మి ఆనందలహరి పాఠశాలను ప్రారంభించారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు దమయంతి, సత్యవతి, ఉమాశంకరి, ముత్యాలమ్మ, వైస్ ఎంపీపీ గళ్ల శ్రీరాములనాయుడు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కొత్తవలస రూరల్ : ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి చక్కటి వేదికని కొత్తవలస మండల ప్రత్యేకాధికారి జి.నాగమణి అన్నారు. మంగళవారం ఆమె అప్పన్నదొరపాలెం, రెల్లి, చినరావుపల్లిలో నిర్వహించిన గ్రామసబల్లో పాల్గొని మాటాడారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పలువురికి చంద్రన్న బీమా బాండ్లు, రైతు రుణ ఉపశమన పత్రాలు, రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అంతకుముందు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను డీఈవో నాగమణి సందర్శించారు.

వినతుల వెల్లువ

జన్మభూమి కార్యక్రమానికి వినతులు వెల్లువెత్తాయి. ఇళ్ల స్థలాలు, ఇళ్లు, పింఛన్లు, గ్యాస్ కనెక్షన్లు కావాలంటూ అధికారులకు వినతిపత్రాలను అందజేశారు. అప్పన్నదొరపాలెంలో గిరిజనుల జిరాయితీ భూములను కొందరు తప్పుడు రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని గిరిజనసమాఖ్య సంఘం అధ్యక్షుడు ఉగ్గిన నరిసింగరావు, గిరిబాలు అధికారులకు విన్నవించారు. కార్యక్రమాల్లో ఎంఈవో శ్రీదేవి, ఈవోపీఆర్‌డీ నీలం అప్పలనాయుడు, ఏఈ రవి, ఇన్‌చార్జి ఎంపీపీ పి.రాజన్న, జడ్పీటీసీ సభ్యురాలు కోళ్ల రణమ్మ, సర్పంచ్ ఉగ్గిన అమ్మతల్లి తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలకు విశేషస్పందన

జన్మభూమి-మాఊరులో బాగంగా మంగళవారం అప్పన్నదొరపాలెం, రెల్లి, చిన్నిపాలెం, చినరావుపల్లి గ్రామాల్లో పీహెచ్‌సీ వైద్యాధికారులు ఎ.గార్గిదేవి, వెంకటేశ్వరరావు ఆద్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాలకు విశేషస్పందన లభించింది. గ్రామస్థులు అధిక సంఖ్యలో వైద్య సేవలను వినియోగించుకున్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పశు వైద్య శిబిరాల్లో దెందేరు పశు వైద్యాధికారిణి కోరాడ గాయత్రి సుమారు 380 పశువులకు వైద్యసేవలందించారు. జన్మభూమి వెలుగు సిబ్బంది జనరిక్ మందులు విక్రయిస్తున్నారు. వివిధ రకాల మందులు అందుబాటులో ఉంచినట్లు ఏపీఎం ఉమామహేశ్వరరావు తెలిపారు.

సంక్షిప్తం



పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

స్వచ్ఛ ఊరుపై వ్యాసరచన పోటీలు

వేపాడ : వేపాడ జడ్పీ పాఠశాలలో మంగళవారం స్వచ్ఛఊరుపై మండల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలకు మంచి స్పందన లభించింది. ఈ పోటీల్లో జడ్పీ ఉన్నత, కస్తూర్బా, గురుకుల ఆదర్శ పాఠశాలల నుంచి వందలాది మంది విద్యార్దులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చినవారికి జన్మభూమిలో ఎంఈవో ద్వారా బహుమతులను అందజేస్తామని హెచ్‌ఎం ఎంజే వర్మ తెలిపారు.

సినిమాలు

శృంగవరపుకోట

శ్రీశ్రీనివాస------------------2 కంట్రీస్
శ్రీవెంకటేశ్వర-----------------ఎంసీఏ

కొత్తవలస

శ్రీజయ--------------------ఒక్కక్షణం
శ్రీరాజా---------------------ఎంసీఏ
శ్రీలక్ష్మీనరసింహ----------------హలో

జామి

లక్ష్మీనరసింహ-----------------జవాన్

నేడు ఆతవలో సావిత్రిబాయి పూలే జయంతి

వేపాడ : ఆతవ గ్రామంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్టు నవ్యాంధ్ర బహుజన నాయకుడు ఆతవ ఉదయభాస్కర్ ఒకప్రకటనలో తెలిపారు. ఈ వేడుకల్లో రాష్ట్రం నలుమూలల నుంచి మేధావులు, కవులు, ఉద్యమకారులు, న్యాయవాదులు పాల్గొంటారన్నారు. బహుజన కళాకారుల సారథ్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు, రాత్రికి బైటో భజన పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమాలను విజయ వంతం చేయాలని కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

లక్కవరపుకోట, జనవరి 2: భీమాళి గ్రామానికి చెందిన నెక్కల పరదేశినాయుడు హెరిటేజ్ కంపెనీలో విధులు నిర్వహిస్తూ అలమండ వద్ద రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందాడు. దీంతో ఆయన తల్లిదండ్రులకు హెరిటేజ్ ప్లాంట్ మేనేజర్ గంగాధర్ మంగళవారం రూ.12 లక్షల చెక్కునందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, ఉద్యోగులకు డెయిరీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఆర్ పీవీ బాలకృష్ణ, ప్లాంట్ మేనేజర్ శ్రీనివాసరావు, సర్పంచ్ జి. రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.



చెక్కునందజేస్తున్న హెరిటేజ్ అధికారులు



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ 83280 26470 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

ఘనంగా రవితేజ హైస్కూల్ వార్షికోత్సవం




విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేస్తున్న ఎంఈవో

శృంగవరపుకోట, జనవరి 2: ఎస్.కోట శ్రీరవితేజ హైస్కూల్‌లో సోమవారం రాత్రి 15వ వార్షికోత్సవం ఘనంగా ని ర్వహించారు. ఎంఈవో బి.అప్పారావు, వివేకానంద విద్యాసంస్థల అధినేత సీహెచ్‌ఆర్‌కే ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజర య్యారు. విద్యార్థులు నృత్యాలతో అలరించారు. గతేడాది పదో తరగతిలో పదికి పది పాయింట్లు సాధించిన బి.మనోజ్‌కు రూ.5000 ప్రోత్సాహక బహుమతి అం దించారు. 9.8 నుంచి 9.5 పాయింట్లు సాధించిన విద్యార్థులకు రూ.500 చొప్పున అందిం చారు. మొక్కల నాటేందుకు విద్యార్థులకు రూ.500 పంపిణీ చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ పీబీవీ కృష్ణ పాల్గొన్నారు.

నెల్లిమర్ల

ఫిబ్రవరి 26 నుంచి కనకదుర్గమ్మ జాతర

భోగాపురం, జనవరి 2: భోగాపురంలో వచ్చేనెల 26నుంచి కనకదుర్గమ్మ జాతర నిర్వహిస్తున్నట్టు ఉత్సవ కమిటీ తెలిపింది. పండగ మూడు రోజులు సాంస్కృతిక కార్యక్రమాలు, సంగిడీరాళ్ల పోటీలు ఏర్పాటు చేస్తున్నామని, భక్తులకు ఏర్పాటు చేస్తున్నామని మాజీ ఉపసర్పంచ్ కొమ్మూరు సుభోషనరావు, ఆళ్ల విశ్వేశ్వరరావు, ఆళ్ల శ్రీనివాసరావు, తదితరులు తెలిపారు.



సంక్షిప్తం



సీమంతం నిర్వహిస్తున్న దృశ్యం

మంచి ఆహారంతోనే బంగారు బిడ్డలు

మల్యాడ (నెల్లిమర్ల), జనవరి 2: గర్భిణులు మంచి పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్య వంతమైన బిడ్డలు జన్మిస్తారని, ఈ విషయాన్ని గమనించాలని ఎంపీపీ సువ్వాడ వనజాక్షి అన్నారు. మల్యాడలో మంగళవారం జరిగిన సీమంతంలో ఎంపీపీ పాల్గొని మహిళలకు మాతృత్వం వరమన్నారు. పసుపు, కుంకుమతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామినాయుడు మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తోందన్నారు. ఎంపీడీవో కె.రాజ్‌కుమార్, సువ్వాడ రవిశేఖర్, గేదెల రాజారావు,తమ్మినాయుడు తదితరులున్నారు.



మంత్రి కళాతో ఎమ్మెల్యే, తదితరులు

మంత్రి కళాను కలిసిన పతివాడ

నెల్లిమర్ల, జనవరి 2: టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు,విద్యుత్ శాఖ మంత్రి కిమిడి కళా వెంకటరావునుఎమ్మెల్యేపతివాడ నారాయణస్వామినాయుడు మంగళవారం శ్రీకాకుళంలో కలిశారు. పార్టీకి సంబంధించి, నియోజక వర్గంలోని సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీని మరింత బలోపేతం చేయాలని మంత్రి పతివాడకు సూచించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు, గేదెల రాజారావు, మహంతి శంకరరావు తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

నేడు జన్మభూమి-మాఊరు

భోగాపురం, జనవరి 2: మండలంలో బుధవారం రాజాపులోవ, లింగాలవలస, గూడెపువలస, ఎరాయవలస పంచాయతీల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో పద్మజ, తహసీల్దార్ శ్రీకాంత్ తెలిపారు.

సామాజిక సేవ చేయాలి

కొత్తపేట (నెల్లిమర్ల), జనవరి 2: సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు ముందుండాలని సీకేఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరావు అన్నారు. ఎన్ఎస్ఎస్ సేవావిభాగం ఆధ్వర్యంలో మంగళవారం కొత్తపేటలో సేవా శిబిరం ప్రారంభించారు. విద్యార్థులు చదువుతో పాటు ప్రజలను పలు అంశాలపై చైతన్యపరిచేలా పనిచేయాలన్నారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి: ఎమ్మెల్యే

పూసపాటిరేగ, జనవరి 2: ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి కార్యక్రమమని ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామి నాయుడు తెలిపారు. మంగళవారం కనిమెళ్ల, కనిమెట్ట, అల్లాడపాలెం, కందివలసలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదోవిడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా గత సమస్యల పరిష్కారంతోపాటు, ప్రజాసమస్యలను తెలుసుకునేందుకు ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. అర్హులైనవారికి పథకాలను అందజేయటంలో ప్రభుత్వం పారదర్శకతను కలిగిఉందన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. జడ్పీటీసీ సభ్యుడు ఆకిరి ప్రసాదరావు, పతివాడ తమ్మినాయుడు, పతివాడ అప్పలనాయుడు, ఇన్‌చార్జి తహసీల్దారు గిరిధర్, ఎంపీడీవో నారాయణరావు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

వల్లూరు (నెల్లిమర్ల), జనవరి 2: బలహీన వర్గాల సంక్షేమమే తెలుగుదేశం ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామినాయుడు అన్నారు. 'జన్మభూమి-మావూరు' కార్యక్రమం వల్లూరులో మంగళవారం ప్రారంభమయింది. ఎంపీపీ సువ్వాడ వనజాక్షి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేసి ప్రతిపక్ష నాయకుల నోరు మూయించారన్నారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సువ్వాడ రవిశేఖర్, గేదెల రాజారావు, ఎంపీడీఓ కె.రాజ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

భోగాపురం: ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కర్రోతు బంగార్రాజు అన్నారు. తూడెంలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి మాఊరులో మాట్లాడారు. ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని, ఆయాపథకాలపై పూర్తిగా తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధికారులు గ్రామాల్లోకి వచ్చినప్పుడు సమస్యలు తెలియజేసి పరిష్కరించుకొనేలా ఉండాలన్నారు. చెరుకుపల్లి, చేపలకంచేరు గ్రామాల్లో తహసీల్దార్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యురాలు పడాలా జేశ్వరి, మండల ప్రత్యేక అధికారి కనకరాజు, ఎంపీడీవో పద్మజ, హెచ్‌డీటీ సత్యనారాయణ, ఏవో నిర్మల, ఎంఈవో రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



వల్లూరులో రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పతివాడ నారాయణ స్వామినాయుడు





భోగాపురం: విద్యార్థుల ఉపకార వేతనాల ప్రొసీడింగ్స్ అందిస్తున్న ఎంపీపీ, నెల్లిమర్ల: జన్మభూమి సభలో మాట్లాడుతున్న కమిషనర్ జయరాం

సమస్యల పరిష్కారానికి దోహదం

జరజాపుపేట (నెల్లిమర్ల), జనవరి 2: సామాజిక సమస్యల పరిష్కారానికి జన్మభూమి వరమని నగర పంచాయతీ కమిషనర్ టి.జయరాం అన్నారు. జరజాపుపేట ఒకటో వార్డు ఎస్సీ కాలనీలో మంగళవారం జన్మభూమి ప్రారంభించారు. ఈ సందర్భంగా వినతులు స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను లిఖిత పూర్వకంగా అందజేస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అవనాపు సత్యనారాయణ, లెంక అప్పలనాయుడు, నల్లి బంగారు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

తంగుడుబిల్లి, (నెల్లిమర్ల) జనవరి 2: పట్నాయకుని నరసింహమూర్తి,లక్ష్మీ దంపతుల స్మారకార్థం మండలంలోని తంగుడుబిల్లి యూత్ ఆధ్వర్యంలో మంగళవారం నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈపోటీలను టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు పోతల రాజప్పన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని అన్నారు. క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్నవారి ఆరోగ్యం మిగిలిన వారి కంటే మెరుగ్గా ఉంటుందన్నారు. ప్రతి వ్యక్తికీ వ్యాయామం, క్రీడలు ఎంతో అవసరమన్నారు. పోటీల్లో నాలుగు మండలాలకు చెందిన 16 జట్లు పాల్గొన్నాయి.13న ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం ప్రతినిధులు సీహెచ్ మన్మధరావు, నారాయణరావు, రామమూర్తి, సీహెచ్ నరేష్, ఆర్.శివ తదితరులు పాల్గొన్నారు.

రామతీర్థంలో...

రామతీర్థం (నెల్లిమర్ల), జనవరి 2: మండలంలోని రామతీర్థంలో యువతీ, యువకులకు గ్రామంలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.తవిటినాయుడు ఆధ్వర్యంలో మంగళవారం వాలీబాల్, స్కిప్పింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను యువకులకు వివరించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిచామన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయిని సీహెచ్ సోమేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రన్న కానుకలు పంపిణీ

డెంకాడ, జనవరి 2: మండలంలోని చొల్లంగి పేట, డికొల్లాం పంచాయతీలో ఎంపీపీ కంది చంద్రశేఖర రావు, జడ్పీటీసీ సభ్యుడు పతివాడ అప్పలనారాయణ అధ్యక్షతన జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా కృషి చేస్తున్నామని, పారదర్శకంగా అమలు చేయడం తమ బాధ్యతని తెలిపారు. ఈ సందర్భంగా చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. ఎంపీడీవో నిర్మలాదేవి, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ కంది చంద్రశేఖరావు

సమస్యలు పరిష్కరించని

గ్రామ సభలెందుకు ?

జరజాపుపేట (నెల్లిమర్ల), జనవరి 2: సమస్యలు పరిష్కరించని జన్మభూమి సభలతో ప్రయోజనమేమిటని సీపీఎం మండల నాయకుడు కిల్లంపల్లి రామారావు ప్రశ్నించారు. జరజాపుపేటలో మంగళవారం విలేఖర్లతో మాట్లాడుతూ ఈ సభల్లో ఒక్క సమస్యా పరిష్కారమైన దాఖలాలు లేవన్నారు. గత నాలుగేళ్ల కాలంగా ఈ గ్రామం అటు గ్రామ పంచాయతీకి చెందకుండా, ఇటు నగర పంచాయతీలో అభివృద్ధి జరగకుండా మధ్యస్థంగా మిగిలిపోయిందని విచారం వ్యక్తం చేశారు. నగర పంచాయతీని రద్దు చేయాలని ప్రజలు సామూహికంగా డిమాండ్ చేసినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం విచారకరమన్నారు.

సినిమాలు

నెల్లిమర్ల	
సాయిసుభద్ర :	ఎంసీఏ
శ్రీనివాస :	2 కంట్రీస్
పూసపాటిరేగ	
శ్రీసాయికృష్ణ :	2 కంట్రీస్
భోగాపురం	
గోపాలకృష్ణ :	2 కంట్రీస్



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ 97016 48345 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

బొబ్బిలి

దివ్యాంగ విద్యార్థులకు దుప్పట్ల వితరణ

రామభద్రపురం, జనవరి 2: రామభద్రపురం భవిత కేంద్రంలో చదు వుతున్న దివ్యాంగ విద్యార్థులకు కొట్టక్కి మండల ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం రత్నాకర్ దుప్పట్లు మంగళవారం వితరణగా అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారులకు చదువుతో పాటు ఫిజియోథెరపీ, స్పీచ్‌థెరపీ, వివిధ ఆటలపై ఆసక్తి కనబరిచేలా చేయడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ కొల్లి ఈశ్వరరావు పాల్గొన్నారు.

సంక్షిప్తం



మందు పిచికారీ చేస్తున్న రైతు

మామిడికి మంచుదెబ్బ!

(తెర్లాం)

రోజురోజుకు మంచు అధికమవ్వడంతో మామిడి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. మండలంలో సుమారు వెయ్యి హెక్టా ర్లలో మామిడి తోటలు ఉన్నాయి. సాధార ణంగా మామిడి తోటలు నవంబరు, డిసెం బరు నెల నుంచి పూత దశకు వస్తాయి. దీంతో వాటికి ఎలాంటి చీడ, పీడలు రాకుం డా నివారణకు, సస్యరక్షణకు రైతులు చర్య లు తీసుకోవడం నిత్యకృత్యం. అయితే ఈ ఏ డాది డిసెంబరు నెల ముగుస్తున్నా.. పూత రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు.

శిథిలావస్థలో పశువైద్య శాల

(తెర్లాం)

పెరుమాళి పశువైద్య శాల శిథిలావస్థకు చేరుకుంది. ఈ విషయం పాలకులకు తెలి యజేసినా.. పట్టించుకోవడం లేదని పాడి రైతులు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా రు. రెండేళ్ల నుంచి భవనం లోపల భాగం స్లాబ్ పెచ్చులూడుతున్నాయని, సిబ్బంది ఎలా విధులు నిర్వహిస్తున్నారో అర్థం కావ డం లేదని పెరుమాళికి చెందిన కొలగంటి సూర్యనారాయణ, సత్యనారాయణ, సన్యాసి రాజు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారు లు స్పందించి, పశువైద్య శాలకు మరమ్మతు లు చేయాలని వారు కోరుతున్నారు.



పెచ్చులూడుతున్న భవనం స్లాబ్

తాగునీటి కల్పనకు రూ.2.53 కోట్లు

» రాష్ట్ర గనుల శాఖ మంత్రి రంగారావు » ప్రారంభమైన జన్మభూమి కార్యక్రమం » చంద్రన్న కానుకల పంపిణీ



సీహెచ్ బొడ్డవలసలో మాట్లాడుతున్న మంత్రి రంగారావు

సీహెచ్ బొడ్డవలస (బొబ్బిలి రూరల్, జనవరి 2): మండలంలో రూ.2.53 కోట్లతో 13 గ్రామాలకు తాగునీరు సౌకర్యం కల్పిస్తున్నట్టు రాష్ట్ర గనుల శాఖ మంత్రి ఆర్వీ సుజయకృష్ణ రంగారావు తెలిపారు. సీహెచ్ బొడ్డవలసలో ప్రత్యేకాధికారి ఉదయకుమార్ ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి మాట్లాడారు. 11వ తేదీ వరకు నిర్వహించనున్న కార్యక్రమంలో రోజుకొక అంశంపై చర్చించి, పరిష్కరిస్తారని తెలిపారు. గత జన్మభూమిలో వచ్చిన వినతులు 90 శాతం పరిష్కారం అయ్యాయని, పింఛన్లు, రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాలను ఇప్పటికే ఆన్‌లైన్ చేసినట్టు తెలిపారు. చిత్రకోట జలాశయాన్ని అభివృద్ధి చేయాలని రైతులు కోరుతున్నారని, సాధ్యాసాధ్యాలు పరిశీలించి, చర్యలు తీసుకుంటామన్నారు. నిమ్మలపాడు, కేశయ్యవలస గ్రామాల రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్టు మంత్రి రంగారావు తెలిపారు. అనంతరం చంద్రన్న బీమా చెక్కులను మృతుల కుటుంబాలకు అందజేశారు. అలాగే గర్భిణులకు సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో బి.సుదర్శన దొర, ఎంపీపీ చింతల నీరజ, టీడీపీ మండల అధ్యక్షుడు అల్లాడ భాస్కరరావు, సర్పంచ్ సొంగలి రామకృష్ణ, ఎంపీటీసీ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

● నారాయణప్పవలస, కాశిందొరవలసలో ఎంపీపీ చింతల నీరజ ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కంచరగెడ్డ రిజర్వాయర్‌కు వీఆర్ఎస్ కాలువ ద్వారా సాగునీరు అందించాలని రైతులు గోవింద, సూర్యారావు విన్నవించారు. బొబ్బిలి గ్రోత్ సెంటర్ నుంచి నారాయణప్పవలస వరకు రోడ్డు మరమ్మతులు చేయాలని, ఉపాధి బిల్లులు చెల్లించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్వీ పద్మజ, సూపరింటెండెంట్ అప్పారావు, సర్పంచ్‌లు బీమవరపు లక్ష్మి, కరణం దాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

● ఎ.వెలగవలసలో తహసీల్దార్ సాయి కుమార్ ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 2015-16కు సంబంధించి రైతులు రుణమాఫీ చెక్కులు చెల్లడం లేదని అధికారుల దృష్టికి తెచ్చారు. గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పత్రాలను అందజేయాలని జన్మభూమి కమిటీ కన్వీనర్ త్రినాథ్ కోరారు. అనంతరం లబ్ధిదారులకు సంక్రాంతి కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నడిమింటి రమణమ్మ, నడిమింటి రామకృష్ణ, ఈవోపీఆర్డీ రాజు తదితరులు పాల్గొన్నారు.

రామభద్రపురం, జనవరి 2: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జన్మభూమి కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. తొలి రోజు ఇట్లామామిడిపల్లి, సోంపురం, భూసాయవలస, ముచ్చెర్లవలసలో సభలు నిర్వహించారు. ఇట్లామామిడిపల్లి, సోంపురం సభలకు ఎంపీపీ అప్పికొండ ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. అలాగే అధికారులు ప్రభుత్వ పథకాలను వివరించారు. పింఛన్లు, రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేసి, గర్భిణులకు సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణంరాజు, తహసీల్దార్ రత్నకుమార్, సర్పంచ్‌లు విజయభాస్కరరావు, అప్పలనాయుడు, గంట రమణమ్మ, కనిమెరకల శంకరరావు, నాయకుడు తిరుపతిరావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

తెర్లాం, జనవరి 2: ఉద్దవోలు, సుందరాడ, ఎం.బూర్జవలస, విజయరాంపురం గ్రామాల్లో మంగళవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామాల్లో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వసతి గృహాధికారులు, పాఠశాలలు పర్యవేక్షించి, సంక్షేమంపై ఆరా తీశారు. అనంతరం గ్రామసభ ఏర్పాటు చేసి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందేశాన్ని వినిపించారు. సమస్యలు పరిష్కరించాలని ప్రజలు జడ్పీటీసీ ఎన్వీ రామలక్ష్మికి వినతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి కె.పెద్దిరాజు, ఎంపీడీవో భానుమూర్తి, తహసీల్దార్ వి.రామస్వామి, ఏపీవో తిరుపతిరావు, ఏపీఎం చిన్నారావు, విద్యుత్ ఏఈ శ్రీనివాస్, ఎంపీపీ ప్రతినిధి వెంకటేశ్వర్రావు, టీడీపీ మండల అధ్యక్షుడు ఎన్.వెంకటనాయుడు పాల్గొన్నారు.



ఉద్దవోలులో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పథకాలు ప్రజలకు తెలియజేయండి



సమావేశంలో మాట్లాడుతున్న అచ్యుతవల్లి

బొబ్బిలి, జనవరి 2: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు అందేలా చూడాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తూముల అచ్యుతవల్లి కోరారు. మంగళవారం పట్టణంలోని 13, 14, 15 వార్డుల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. 5వ తరగతి నుంచి 8వ తరగతి వరకు విద్యార్థులకు డేస్ స్కాలర్ కింద రూ.1000 నుంచి రూ.1500 అందడం లేదని హెచ్ఎం రమణ తెలియజేశారు. దీనికి స్పందించి, అచ్యుతవల్లి పథకాల అమలుతో నిర్లక్ష్యం వహించడం వల్ల పేద విద్యార్థులు నష్టపోతున్నారని, ఇది సరికాదన్నారు. జన్మభూమికి హాజరుకాని అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని ఆమె ప్రత్యేకాధికారి గణపతిరావుకు ఆదేశించారు. అనంతరం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూవో రత్నం, నేతాజీ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం బొంగు వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ శంకరరావు, డీఈ మహేష్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు రాంబార్కి శరత్, సీడీపీవో సుశీల, కౌన్సిలర్లు గొర్లి అంకుల్, బీసపు పార్వతి, ఏగిరెడ్డి శ్రీధర్, బీసపు చిన్నారావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

5 నుంచి ఎన్ఎస్ఎస్ శిబిరం

బాడంగి, జనవరి 2: కోడూరులో ఈనెల 5 నుంచి ఎన్ఎస్ఎస్ శిబిరం నిర్వహించనున్నట్టు ఎన్ఎస్ఎస్ పీవో నరసింహమూర్తి సోమవారం తెలిపారు. ఆరు రోజులు ఆరు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని అన్నారు.

156 రేషన్‌కార్డుల మంజూరు

బాడంగి, జనవరి 2: మండలానికి 149 మంజూరైనట్టు ఆర్ఐ చంద్రశేఖర్ సోమవారం తెలిపారు. గతంలో ప్రభుత్వం చేపట్టిన ప్రజాసాధికార సర్వే సమయంలో అర్హులను గుర్తించి, కార్డులు మంజూరు చేసిందన్నారు.

బెల్టుషాపులు నిర్వహిస్తే చర్యలు

బాడంగి, జనవరి 2: గ్రామాల్లో రహస్యంగా బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రవికుమార్ హెచ్చరించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో ఎవరైన మద్యాన్ని అమ్మితే సమాచారం అందించాలని కోరారు. మద్యం సేవించి, వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని, ఆటోడ్రైవర్లు విధిగా యూనిఫాం ధరించి, ముందు సీటులో ప్రయాణికులను ఎక్కించరాదని సూచించారు.

ఎన్ఎంసీ బిల్లులు వెనక్కి తీసుకోవాలి

బొబ్బిలి, జనవరి 2: కేంద్ర ప్రభుత్వం కొంతమంది ప్రయోజనాల కోసం రూపొందించిన నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) బిల్లును వెనక్కి తీసుకోవాలని ఇండియన్ మెడికల్ కౌన్సిల్(ఐఎంసీ) బొబ్బిలి ప్రాంత అధ్యక్షుడు డాక్టర్ గోపీనాథ్ డిమాండ్ చేశారు. మంగళవారం రాత్రి ఆయన తన కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. జాతీయ స్థాయిలో కొత్తగా ఎన్ఎంసీని ప్రతిపాదిస్తుందని, దీనివల్ల ప్రజలకు, మెడికల్ విద్యార్థులకు నష్టం కలుగుతుందన్నారు. ఎన్ఎంసీని నామినేట్ చేయడం వల్ల కమిటీలో వైద్యులు ఉండరని, రాజకీయ నాయకులు, ఇతర వ్యక్తులు ఉంటారని దీనివల్ల వైద్యవృత్తికి అన్యాయం జరుగుతుందని వాపోయారు. ఈ కార్యక్రమంలో ఐఎంసీ బొబ్బిలి ప్రాంత కార్యదర్శి జి.బలరామనాయుడు, సభ్యులు డాక్టర్ జనార్ధనరావు, శంకరరావు, శివశంకర్, శ్రీనివాసబాబు, శ్రీకాంత్, హరిప్రసాద్, గొట్టాపు వెంకటనాయుడు, రామనరేష్ తదితరులు పాల్గొన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న డాక్టర్ గోపీనాథ్

గ్యాస్ సమాచారం

గత నెల 30న బుక్ చేసుకున్న బొబ్బిలి శ్రీవెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ పరిధిలో బొబ్బిలి రూరల్, బాడంగి, మక్కువ, తెర్లాం, సీతానగరం, రామభద్రపురం, బలిజిపేట మండలాల వినియోగదారులకు, గత నెల 31న బుక్ చేసుకున్న బొబ్బిలి పట్టణ వినియోగదారులకు బుధవారం గ్యాస్ సరఫరా చేస్తారు.

బొబ్బిలిలో సినిమాలు

సాయిగణపతి	- 2 కంట్రీస్
శ్రీవాసవి	- ప్రాజెక్ట్-2
వెంకటకృష్ణ	- ఎంసీఏ
వెంకటేష్	- మరో దృశ్యం
శ్రీలక్ష్మి	- ఒక్క క్షణం
టీవీఆర్	- హలో